తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com
WWW.VAARTHA.COM
: fb.com/vaartha

తాడేపల్లిగూడెం

22-9-2023 శుక్రవారం సంపుటి : 29
సంచిక : 233, పేజీలు : 10+4 వెల : 6.50

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

## మొదటి రోజునే

# దద్దరిల్లిన అసెంబ్లీ

● సభ సంప్రదాయాలు విస్మరిస్తే తీవ్ర చర్యలంటూ స్పీకర్ హెచ్చరిక ● తొడగొట్టి, మీసం తిప్పిన బాలకృష్ణకు ఫస్ట్ వార్నింగ్ ఇచ్చిన స్పీకర్ ● సమావేశాలు ముగిసేదాకా కోటంరెడ్డి, పయ్యావుల, అనగాని సస్పెన్షన్ ● మరో 13 మంది టిడిపి సభ్యులు, వైఎస్సార్సీ రెబల్ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి రోజంతా సస్పెన్షన్ ● నేటికి సమావేశాలు వాయిదా



టిడిపి, వైఎస్సార్సీ రెబల్ ఎంఎల్ఎను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటిస్తున్న స్పీకరు తమ్మినేని

**విజయవాడ,సెప్టెంబరు21, ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి అసెంబ్లీ సమావేశాలు గురువారం ఆరంభం నుంచే తీవ్ర ఉద్రిక్తత నడుమ ఆరంభమయ్యాయి. సభలో మీసాలు తిప్పడాలు,తొడలు కొట్టడాలు,రా చూసుకుందామంటూ సవాళ్లు చోటు చేసుకున్నాయి. గత కొన్ని సమావేశాల్లో అనురిస్తున్న రోటిన్ విధానం,శాసనసభా స్పీకరును అవమానించడం అనే వ్యూహన్ని అమలు పరిచి,ఒక రోజు సస్పెన్షన్‌కు గురయ్యారు.వారిఆందోళనలో పాల్గొన్న అధికార పార్టీ రెబల్ అభ్యర్థులు జతకలిసారు.సభ ప్రారంభంలోనే చంద్రబాబుపై స్కిల్‌స్కామ్ వ్యవహారంలో అక్రమ అరెస్ట్‌పై వాయిదా తీర్మానాన్ని కోరారు టిడిపి శాసనసభ్యులు.అందుకు స్పీకరు తమ్మినేని సీతారామ్ అంగీకరించలేదు.దీంతో టిడిపి సభ్యులు లేచి నినాదాలు చేస్తుండటంతో శాసన సభా వ్యవహారాల మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ఈ విషయంలో టిడిపి సభ్యులు ఆందోళన పడాల్సిన అవసరంలేదని. కచ్చితంగా చంద్రబాబు వ్యవహారాలపై సభలో చర్చ ఉంటుందన్నారు. అయినప్పటికి అధికార పార్టీ రెబల్ ఎంఎల్ఏ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి స్పీకరు పోడియం వద్దకు దూసుకుని వెళ్లారు.వాయిదా తీర్మానంపై చర్చ జరగాలంటూ స్పీకరుపై కాగితాలు చింపివేసారు.స్పీకర్ టేబుల్‌పై ఉన్న మైక్, ఇతర వస్తువులన్నింటిని ధ్వంసం చేసారు.స్పీకరు మౌనంగానే ఆయన చేష్టలు గమనించారు. టిడిపి సభ్యులు పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్‌లు సభాస్థానంపైకి చేరి స్పీకరుపై తీవ్ర వ్యాఖ్యలు చేసారు.ఇది సరైన చర్చ కాదని,చంద్రబాబు బాగోతంపై చర్చపెడాతామంటే



స్పీకరు పోడియం వద్ద గందరగోళం సృష్టిస్తున్న టిడిపి ఎంఎల్ఎలు

గొడవ ఏంటని మరోసారి మంత్రి బుగ్గన వ్యాఖ్యానించారు.మంత్రి జోగిరమేష్ లేచి కోటంరెడ్డిపై తీవ్ర పదజాలంతో విరుచుకుని పడ్డారు.
తల్లిపాలు తాగి రోమ్ములు గుద్దే నీచుడు కొటంరెడ్డి అని వ్యాఖ్యానించారు.సభలో స్పీకరు పట్ల గౌరవ భావం లేకుండా టిడిపి వ్యవహరిస్తోందన్నారు. ఆయన బిసి కావడం వలనే ఇలా వ్యవహరి స్తోందన్నారు. టిడిపి నాయకుడు నేరం చేసాడు,చర్చ జరిగితే ఆయన అవినీతి ఒక్కొక్కటిగా బయటపడుతుందన్నారు.నిజాలు ప్రజలకు తెలుస్తాయి,అందుకే సభను టిడిపి అడ్డుకుంటుందన్నారు.
జరుగుతున్న తంతుపట్ల స్పీకరు తీవ్ర

≫2



# మహిళకు పట్టం

# 'పెద్దలు' ఓకే

## చరిత్రాత్మక 33% మహిళా రిజర్వేషన్ బిల్లుకు కొత్త పార్లమెంటు ఉభయ సభలు ఆమోదం



రాజ్యసభలో బిల్లుకు అనుకూలం-215; వ్యతిరేకం - 0

మూడు దశాబ్దాలుగా సాగిన నిరీక్షణకు తెర

'నారీశక్తి వందన్ అధినియమ్' పేరుతో చట్టరూపం దాల్చనున్న బిల్లు

బిల్లుకు మద్దతు ఇచ్చిన సభ్యులందరికి ధన్యవాదాలు తెలిపిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:** మహిళా రిజర్వేషన్ బిల్లుకు రాజ్యసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. చరిత్రాత్మకంగా నిలిచిన ఈ బిల్లు ఇపుడు చట్టరూపంలోకి వస్తోంది. 'నారీశక్తి వందన్ అధినియమ్' పేరుతో కేంద్రన్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్‌మేఘవాల్ ఈ బిల్లును గురువారం రాజ్యసభలో ప్రవేశపెట్టగా సుదీర్ఘంగాచర్చించారు. అనంతరం ఎలక్ట్రానిక్ పద్దతిలో ఓటింగ్‌ప్రక్రియ నిర్వహించగా సభ్యులంతా ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ బిల్లుకు అనుకూలంగా 215 మంది ఓటువేసారు.

≫2

## రాజమండ్రి సెంట్రల్ జైలులో

# రిమాండ్ ఖైదీ మృతి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:** రాజమండ్రి రూరల్ మండలంలోని ధవళేశ్వరానికి చెందిన గంజేటి వీరవెంకట సత్యనారాయణ (19) దోపిడీ కేసులో రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నాడు. ఇటీవల టైఫాయిడ్, రక్తపు వాంతులు కావడంతో చికిత్స పొందుతూ డెంగ్యూ రావడంతో తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. దీంతో అతడిని ఈనెల 19వతేదీ అర్ధరాత్రి కాకినాడ జిజిహెచ్‌కు చేర్చారు. ఈ మేరకు చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. ఈ విషయం జైళ్ల శాఖ డిఐజి రవి కిరణ్ మాట్లాడుతూ ప్లేట్లెట్స్ పడిపోవడంతో 7వతేదీన రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని అక్కడ పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం కాకినాడకు తరలించగా మృతి చెందాడని చెప్పారు. జైలులో దోమల నివారణకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.



అసెంబ్లీకి ప్రదర్శనగా వస్తున్న టిడిపి ఎంఎల్ఎలు

## అసెంబ్లీలో చలనచిత్ర పరిశ్రమను

# కించపరిచారు..

### మీసం తిప్పలేదు, తొడకొట్టలేదు: బాలకృష్ణ

**విజయవాడ,సెప్టెంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** శాసనసభలో తెలుగు సినిమా కళాకారులను వైఎస్సార్సీ శాసనసభ్యులు ఘోరంగా అవమానించారని హిందుపురం ఎమ్మెల్యే చలనచిత్ర కథానాయకుడు నందమూరి బాలకృష్ణ ఆరోపించారు. చలనచిత్ర రంగంనుంచే తన తండ్రి తారక రామారావు అసెంబ్లీకి వెళ్లి ఎందరికో రాజకీయ భిక్ష పెట్టారని ఆయన గుర్తు చేసారన్నారు.అటువంటి మహానటుని,రాజకీయవేత్త కుమారుడినైన తనకు జరిగిన ఈఅవమానం తనకే కాదని,మొత్తం తెలుగు పరిశ్రమని అధికార పార్టీ నేతలు కించపరిచారని ఆరోపించారు. శాసన

≫2

## ● చంద్రబాబుపై ఇన్నర్ రింగ్‌రోడ్డు కేసు


# హైకోర్టు విచారణ 26కు వాయిదా



**విజయవాడ,సెప్టెంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో అసెంబ్లీ విపక్షనేత చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై గురువారం హైకోర్టులో విచారణ ఈ నెల 26కు వాయిదా పడింది. రాజధాని నగరానికి సంబంధించిన మాస్టర్ ప్లాన్ డిజైనింగ్, ఇన్నర్ రింగ్ రోడ్డు,ఆ దారిని అనుసంధానించే రహదారులు అలైన్‌మెంట్ వ్యవహారంలో అక్రమాలు చోటు చేసుకున్నాయని మంగళగిరి శాసనసభ్యుడు ఆళ్ల రామకృష్ణారెడ్డి 2022 ఎప్రిల్ 27న ఫిర్యాదు చేసారు. ఆ ఫిర్యాదు ఆధారంగా అదే ఏడాది మే 9న సిఐడి పలువురిపై కేసు నమోదు చేసింది.
చంద్రబాబును ఈ కేసులో మొదటి నిందితుడిగా సిఐడి పేర్కొంది.ఈ కేసులో తనకు బెయిల్ మంజూరు చేయాలని హైకోర్టులో చంద్రబాబు హైకోర్టుల పిటిషన్ వేసారు. ఈ కేసులోని ఇతర నిందితులకు బెయిల్ వచ్చిందని చంద్రబాబు తరపు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకుని వెళ్లారు.ఈ కేసులో చంద్రబాబు కీలక నిందితుడైనందున ఆయనకు బెయిల్ మంజూరు చేయడం వలన కేసు విచారణకు ఇబ్బందులు కలిగిస్తారని ప్రభుత్వ తరపు న్యాయవాదులు తమ వాదనలు విన్పించారు.ఇరువురి వాదనలు విన్న న్యాయస్దానం తదుపరి విచారణను వచ్చే మంగళవారానికి వాయిదా వేసింది.

**సిఐడి కస్టడీపై తీర్పు నేటికి వాయిదా**

స్కిల్ స్కామ్‌లో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును తమ కస్టడీకి అయిదు రోజుల పాటు అప్పగించాలంటూ సిఐడి దాఖలు చేసిన పిటిషన్‌పై ఎసిబి కోర్టులో గురువారం తీర్పు వెలువడలేదు. ఈ తీర్పును శుక్రవారం ఉదయం 10:30గంటలకు వెలవరించాలని నిర్ణయించుకున్నట్లు విజయవాడ ఎసిబి కోర్టు న్యాయమూర్తి ప్రకటించారు.
ఈ కేసులో వాదనలు బుధవారం ముగిసాయి.చంద్రబాబు తరపు న్యాయవాదులు సిద్దార్ధ లూథ్రా,సిద్దార్ధ అగర్వాల్‌లు వాదనలు విన్పించారు.ఆయనను ఏ కారణాలతో కస్టడీకి అనుమతించకూడదో న్యాయస్థానంలో వివరించారు.కేసు పరిధిలో ఇంకా పలు అంశాలు తెలియాలని అందు వలన ఆయనను తమ కస్టడీకి అప్పగించాలని సిఐడి తరపున ఎఎజి పొన్నవోలు సుధాకర్‌రెడ్డి న్యాయస్థానం దృష్టికి తీసుకుని వచ్చారు.
చంద్రబాబు క్వాష్ పిటిషన్ హైకోర్టులో ఉన్న దృష్ట్యా తీర్పును ఈ రోజు కాకుండా రేపు వెలువరిస్తామని తెలిపారు.శుక్రవారం హైకోర్టులో క్వాష్ పిటిషన్ లిస్ట్ అయితే తీర్పు వాయిదా వేస్తానని న్యాయమూర్తి స్పష్టం చేసారు.లిస్ట్ కాని పక్షంలో శుక్రవారం తీర్పు వెలువరిస్తామని వెల్లడించారు. ఇన్నర్‌రింగ్ అవినీతి వ్యవహారంలో కస్టడీని కోరుతూ ఎసిబి కోర్టులో సిఐడి పిటిషన్ వేసినట్లు సమాచారం.



## ల్యాండర్, రోవర్‌లపై ఉత్కంఠ

# అందరిదృష్టి చంద్రయాన్-3పైనే

**శ్రీహరికోట (తడ), సెప్టెంబరు 21 ప్రభాతవార్త:** అంతరిక్షంలో ప్రపంచ రికార్డు సాధించిన ఇస్రో శాస్త్రవేత్తలు జాబిల్లి దక్షిణ ధ్రువంపై నిద్రాణ స్థితిలో ఉన్న విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌లను మేల్కొలపడానికి కౌంట్‌డౌన్ మొదలుపెట్టారు. శుక్రవారం ఈ రెండు పరికరాలు మరోసారి రీఛార్జ్ అయి చంద్రునిపై పరిశోధనలు ప్రారంభిస్తే ప్రపంచ అంతరిక్ష శాస్త్రవేత్తల నూతన పరిశోధనలకు సరికొత్త ఆయుధం దక్కనుంది.
గత నెల 23న చంద్రుని దక్షిణ ధ్రువంపై క్షేమంగా దిగిన భారత మూడవ చంద్రయాన్ అనుకున్న విధంగా లక్ష్యాన్ని సాధించింది. సాఫ్ట్ ల్యాండింగ్ కావడంతో పాటు 14 రోజుల పరిశోధనలో చంద్రునిపై ఉన్న కీలక రహస్యాలను ఇస్రో శాస్త్రవేత్తలకు చేరవేసింది. అక్కడ ఆక్సిజన్, హీలియం వంటి వాటిని గుర్తించింది. పరిశోధనలలో చంద్రయాన్-3 ఎంతో ప్రజ్ఞ ప్రదర్శించింది. అయితే శాస్త్రవేత్తలు మరింత పరిశోధన కోసం చంద్రునిపై మళ్లీ సూర్యోదయం వస్తే విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌లు పనిచేసే విధంగా కొంత సాంకేతిక పరికరాలను అమ

≫2

## ఓటర్ నమోదుకు

# ఆధార్ ఐచ్ఛికమే

### స్పష్టం చేసిన ఇసి, సుప్రీంకోర్టుకు అండర్ టేకింగ్ సమర్పించిన కేంద్ర ఎన్నికల సంఘం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు 21:** ఓటరు నమోదు కార్యక్రమానికి ఆధార్ కార్డు తప్పనిసరికాదని, ఇది ఐచ్ఛికమని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఈ మేరకు ఫారమ్ 6బీలో అవసరమైన మార్పులు చేస్తామని సర్వోన్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టుకు తెలిపింది. ఓ రిట్ పిటీషన్ విచారణ సందర్భంగా సుప్రీంకోర్టుకు అండర్ టేకింగ్‌ను సమర్పించింది. ఇప్పటికే 66 కోట్లకు పైగా ఆధార్‌కార్డులను ఓటర్ కార్డులతో జత చేసినట్లు తెలిపింది. రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎలక్ట్రోరల్స్ సవరణ రూల్స్ 2022 కింద ఆధార్ తప్పనిసరి కాదని పేర్కొంది. ఎన్నికల గుర్తింపుకార్డుతో ఆధార్ నెంబర్‌ను అనుసంధానం చేసేందుకు వీలుగా



కేంద్రం గత ఏడాది జూన్‌లో ఓటర్ల నమోదు (సవరణ) రూల్స్ 2022ని నోటిఫై చేసింది. తెలంగాణ కాంగ్రెస్ నేత నిరంజన్ అభ్యంతరం వ్యక్తం చేస్తూ రిట్ పిటీషన్ దాఖలు చేశారు. ఈ పిటీషన్‌పై చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్డీవాలా,జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ క్రమంలో కేంద్ర ఎన్నికల సంఘం అండర్ టేకింగ్‌ను సమ ర్పించింది. అండర్ టేకింగ్‌లో ఫారం 6,ఫారం 6బీలో అవసరమైన మార్పులు చేస్తామని తెలి పింది. ఓటర్ల నమోదు(సవరణ) రూల్స్ 2022 లోని రూల్ 26బీప్రకారం ఆధార్ నెంబర్ సమర్పణ తప్పనిసరి కాదని తెలిపింది.

**ఫారం 6లో మార్పులు చేపట్టాలి, కేంద్ర ఈసీకి కాంగ్రెస్ నేత నిరంజన్ లేఖ**

ఓటరు నమోదు ఫారంలో స్పష్టమైన మార్పులు చేపట్టాలని సుప్రీమ్ కోర్టు ఆదేశించడంపై తెలంగాణకాంగ్రెస్ హర్షం వ్యక్తం చేసింది.

≫2



గురువారం నిరసన ర్యాలీలో పాల్గొన్న మహిళలు

# నిరసనల హోరు

## చంద్రబాబు అరెస్టును వ్యతిరేకిస్తూ ఉద్యమిస్తున్న టిడిపి శ్రేణులు

### రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఆందోళనలు

**అమరావతి, సెప్టెంబరు 21, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి అధినేత చంద్రబాబును అక్రమ అరెస్టు చేశామని జగన్‌రెడ్డి చంకలు గుద్దుకోవటం తప్ప సాధించేది ఏమీ లేదని, నాలుగు దశాబ్దాలుగా చంద్రబాబు మచ్చలేని చంద్రుడిలా బతికారని టిడిపి శ్రేణులు నినదించారు. బాబు అరెస్టును వ్యతిరేకిస్తూ అందుకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా 9వ రోజు 'బాబుతో నేను' దీక్షలను చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సీ,ఎస్టీ మైనారిటీ అనుబంధ విభాగాల ఆధ్వర్యలో రిలేనిరాహారదీక్షలు జరిపారు.. చంద్రబాబును అరెస్టు చేస్తే జగన్‌రెడ్డికి జ్వరం పట్టుకుందని ఎద్దేవా చేశారు.. చంద్రబాబు చేసిన అభివృద్ధి ఏంటో దేశంలోని నలు మూలలా నుంచి ప్రజలు రోడెక్కి చెబుతున్నారని అన్నారు.. ప్రపంచ స్థాయిలో చంద్రబాబుకారణంగా ప్రయోజనం పొందిన విద్యార్థులు మద్దతుగా ర్యాలీలు చేపడుతున్నారని చెప్పారు.. కొండనుతవ్వి ఎలుక తోకను కూడ పట్టుకోలేని చందంగా, నాలుగున్నరేళ్లుగా చంద్రబాబును ఇరికించాలని నానా ప్రయత్నాలు చేసి చివరికి ఏమీలేని కేసులో ఏదో జరిగిపోయిందంటూ నానాయాగీ చేస్తున్నారని తెలిపారు.
చంద్రబాబుకు జైలులో కనీస సదుపాయాలు కూడ కల్పించకుండా చిత్రహింసలు పెట్టి జగన్ రెడ్డి పైశాచిక ఆనందం పొందుతున్నారని అన్నారు. చంద్రబాబు అరెస్టుసమయంలో సిఐడి అధికారులు కాల్ రికార్డులు బయటపెట్టాలని

≫2

## అసెంబ్లీ సమావేశాలు

# జరిగేది 5 రోజులే

2లో



మధ్యప్రదేశ్‌లోని ఓంకారేశ్వర్‌లో గురువారం ప్రారంభమైన 108 అడుగుల ఆదిశంకరాచార్య విగ్రహం

# మహిళకు పట్టం

పార్లమెంటు ఉభయసభల్లోనూ ఈ చారిత్రాత్మక బిల్లు ఆమోదం పొందడంతో దాదాపు మూడు దశాబ్దాల నిరీక్షణకు తెరపడింది. జనాభా గణన, పునర్విభజన తర్వాత ఈబిల్లు చట్టరూపంలో అమలులోకి వస్తుంది. అంటే 2029 నాటికి మొత్తం పూర్తిస్థాయిలో 33శాతం మహిళలకు రిజర్వేషన్ అమలవుతుందని రూఢి అయింది. ఈబిల్లుపై పార్లమెంటులో చేపట్టిన చర్చల్లో ఉభయసభలనుంచి వివిధ పార్టీలకు చెందిన 132 మంది సభ్యులు భాగస్వాములయ్యారని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఈ చర్చలలో ప్రతిపదం రాబోయేప్రయాణంలో అందరికీ ఉపయోగకరమని ప్రతి విషయానికి దాని సొంతప్రాముఖ్యత విలువ ఉంటాయన్నారు. బిల్లుకు మద్దతు ఇచ్చినందుకు ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలుతెలిపారు. ఐదురోజులపాటు నిర్వహించేప్రత్యేక సమావేశాల్లో ఇండియా పేరును భారత్‌గా మార్చేందుకు బిల్లు వస్తుందని, ఉమ్మడిపౌరస్మృతి సవరణ బిల్లు ప్రవేశపెట్టవచ్చని, ఒకే దేశం ఒకే ఎన్నిక బిల్లు కూడా రావచ్చని అందరూ ఊహించారు. అజెండాలో కూడాఈ అంశాన్ని చేర్చలేదు. పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ 75 ఏళ్లప్రస్థానంపై చర్చించేందుకే ఈ ప్రత్యేక సమావేశాలు అంటూ ఉభయసభల సెక్రటరీజనరల్ల ఆధ్వర్యంలో అజెండా బులెటెన్లు విడుదలచేసారు. అంతేకాకుండా సభ్యులందరికీ గడచిన సమావేశాల్లోని పెండింగ్ బిల్లులు కూడాప్రవేశపెట్టవచ్చని భావించారు. బహుశా మణిపూర్‌పరిణామాలు ఉన్నందువల్లనే ఈ బిల్లులు ఆమోదింప చేసుకునేందుకు ఈ ప్రత్యేక సమావేశాలని భావించారు. అన్నింటికంటేముఖ్యంగా వన్ ఇండియా వన్ ఎలక్షన్ బిల్లుపైనే ఇండియా బ్లాక్ కూటమితోపాటు అన్ని పార్టీలు అంచనాలు వేసాయి. అయితే అందరి అంచనాలను తల్లకిందులుచేస్తూ మహిళా రిజర్వేషన్ బిల్లును ఒక్కసారిగా ప్రవేశపెట్టారు. ఎగువసభ కంటే దిగువసభలోనే ఈ బిల్లుపై అత్యంత తారస్థాయిలో చర్చజరిగాయి. ప్రత్యేకించి విపక్షాలకు చెందిన ఎంపిలు కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీతోపాటుఎన్సీపీ ఎంపి సుప్రియా సూలే, డిఎంకె మహిళా ఎంపి కనిమొళితోపాటు బెంగాల్‌కు చెందిన టిఎంసీ ఎంపి కాకోలీఘోష్ దస్తీదార్‌లు బిల్లు ప్రయోజనాలు అధికారపార్టీకి ఎన్నికల్లో లబ్ధిచేకూర్చేమేనని ఆపాదిప్రయోజనాలనేమే బిల్లునుప్రవేశపెట్టారని, 2014నుంచి ఉన్న ఎన్డీయే కూటమి ఇపుడు హడావిడిగా ఈ బిల్లునుప్రవేశపెట్టడంలో అంతర్యం ఏమిటంటూ నిలదీసాయి. వీరందరికి కూడా లోక్‌సభలు కేంద్ర జౌళి స్త్రీశిశుసంక్షేమశాఖ మంత్రి స్మృతి ఇరాని ఘాటుగా సమాధానం ఇచ్చారు.ఎవరు బిల్లు ప్రవేశపెట్టినా మాదే ఈ బిల్లు అని చెప్పుకోవడం అతిపెద్ద పార్టీకి అలవాటని పరోక్షంగా సోనియాపై ఛెళుకులు కూడా విసిరారు. మొత్తంగా ఐదురోజుల పార్లమెంటు సమావేశాల గడువుకు ఒకరోజు ముందే మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదింపచేసుకోవడంలో అధికార బిజెపి సఫలీకృతం అయిందనే చెప్పాలి.

# దద్దరిల్లిన అసెంబ్లీ

అవమానం ప్రకటించారు.స్కిల్ స్కామ్‌లో చంద్రబాబు దుర్మార్గం బయటపడుతుందనే శాసనసభ సమావేశాలు జరుగనివ్వడం లేదని మండిపడ్డారు. సిఎం జగన్ ఆదేశాలపై స్పందించిన సభా వ్యవహారాల మంత్రి బుగ్గన స్పీకరుపై అనుచితంగా వ్యవహరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని స్పీకరును కోరారు.ఈ పరిణామాల నడుమ వారి ముగ్గురిని శాసనసభ సమావేశాలు పూర్తయ్యే వరకు సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకరు తమ్మినేని సీతారామ్ ప్రకటించారు.ఆ క్రమంలో టిడిపి శాసనసభ్యులు,వైఎస్ఆర్ కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి ఉండవల్లి శ్రీదేవి స్పీకరు పోడియం చేరి నానా గందరగోళం సృష్టించారు.చంద్రబాబుపై కేసు ఎత్తివేయాలని, ఆయనకు సభాముఖం క్షమాపణలు చెప్పాలని కోరారు.ఈ దశలో అధికార పార్టీ శాసనసభ్యులు సుధాకర్‌బాబు,బియ్యపు మధుసూదన్‌రెడ్డి టిడిపి సభ్యులవైపు దూసుకుని వచ్చారు.స్పీకరు పోడియం దగ్గర పరిస్థితులు అదుపు తప్పే దశలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులను స్పీకరు తమ్మినేని సీతారామ్ వారించారు.సమన్వయం పాటించాలని ఉభయ పార్టీ సభ్యులకు విజ్ఞప్తి చేసారు.ఈ క్రమంలో పోడియం దగ్గర ఉన్న బల్లలపై టిడిపి సభ్యులు బిగ్గర చరుస్తూ శబ్దం చేస్తుండగా మంత్రి అంబటి రాంబాబు లేచి నిలబడి అవినీతి పరుడు చంద్రబాబు విడుదలపై కోర్టులో బల్లలు బాదుకోవాలని ఇక్కడ కాదన్నారు.చంద్రబాబు అవినీతిపై దమ్ముంటే చర్చకు దిగాలని, గందరగోళం చేస్తే సరిపోతుందా? గొడవ చేయదలుచుకుంటే కోర్టులో చేసుకోండని వ్యాఖ్యానించారు.టిడిపి సభ్యులు సభలో రౌడీయిజం చేస్తున్నారని,వారి ప్రవర్తన వలన అవాంఛనీయ పరిస్థితులు చోటుచేసుకునే అవకాశం ఉందని అంబటి వ్యాఖ్యానించారు టిడిపి సభ్యుల ప్రవర్తన ఇలా ఉంటే తమ సభ్యులను నియంత్రించలేమని వ్యాఖ్యానించారు.ఈ దశలో టిడిపి ఎంఎల్ఏ బాలకృష్ణ ఆవేశంతో రెచ్చిపోతూ సవాల్ అంటూ తొడగొట్టి మీసం తిప్పారు.దాంతో ఆగ్రహించిన అంబటి మీసాలు సినిమాలో తిప్పుకో, ఇక్కడ ఎవ్వరు చేతులు ముడుచుకోలేదు. అంత మొగవిడైతే రా అంటూ ప్రతిసవాల్ చేసారు.ఆయనతో పాటు మంత్రి మేరుగు నాగార్జున ముందుకు దూసుకుని వచ్చారు. వైఎస్సార్సీపీ మహిళా ఎంఎల్ఏలు సైతం టిడిపి సభ్యులపై తీవ్ర విమర్శలు దిగారు.ఉభయ పక్షాల శాసనసభ్యులు వాగ్వాదానికి దిగడంతో సభలో గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి.దీంతో సభను స్పీకరు కొద్ది సేపు వాయిదా వేసారు.తిరిగి సభ ప్రారంభమైన తరువాత సభలో పరిస్థితుల్లో మార్పు కన్పించలేదు. టిడిపి సభ్యులు పోడియం వద్ద తిరిగి ఆందోళన కొనసాగించారు. వారికి చేతులు ఎత్తిదండంపెట్టి వారి,వారి సీట్లలోకి వెళ్లిపోవాలని స్పీకరు వారిని కోరారు.అయినా వారెవ్వరూ వినలేదు.ఈ దశలో స్పీకరు తమ్మినేని సీతారామ్ మాట్లాడుతూ సభలో సంప్రదాయాలకు విరుద్ధంగా మర్యాద లేకుండా టిడిపి సభ్యులు వ్యవహరిస్తున్నారు.ఇది సరికాదన్నారు. సభా సంప్రదాయాలను పాటించకుంటే తీవ్ర చర్యలుంటాయని హెచ్చరించారు.బాలకృష్ణ సభలో వ్యవహరించిన తీరు ఆక్షేపణీయంగా ఉందన్నారు.సభలో మీసాలు తిప్పడం,తొడ గొట్టడం సరికాదని విధానం మార్చుకోవాలని సూచించారు.శాసనసభ నియమాలను అనుసరించి చర్యలు తీసుకోవాలని, అయితే మొదటి తప్పుకింద వదిలేస్తున్నామన్నారు.తరువాత సభ వ్యవహారాల మంత్రి బుగ్గన సిఫార్సుల అనుసరించి కింజరపు అచ్చెన్నాయుడు,నందమూరి బాలకృష్ణ, బెందాళం అశోక్, ఆదిరెడ్డి భవాని, గోరంట్ల బుచ్చయ్యచౌదరి, నిమ్మకాయల చినరాజప్ప, గణబాబు, గద్దె రామ్మోహన్,నిమ్మలరామానాయుడు, మంతెన రామరాజు, గొట్టిపాటి రవికుమార్, ఏలూరి సాంబశివరావు, డోలా వీరాంజనేయస్వామి, వైఎస్ఆర్ కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి ఉండవల్లి శ్రీదేవిని ఒక రోజుపాటు సభనుంచి సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకరు తమ్మినేని సీతారామ్ ప్రకటించారు.సభలో టిడిపి సభ్యుల ప్రవర్తనపై అధికార పార్టీ శాసనసభ్యులు వెల్లంపల్లి శ్రీనివాసరావు,శ్రీనివాసరెడ్డి తదితరులు మాట్లాడారు.బీసీ వర్గానికి చెందిన స్పీకరును అవమానపరుస్తారా ? అని ప్రశ్నించారు.ఈ రోజు ఉదయం శాసనసభా సమావేశాల సందర్భంగా అసెంబ్లీ ప్రాంగణంలో భారీగా పోలీసు బందోబస్తును నిర్వహించారు.సిఎం జగన్ సభాసమావేశాల్లో పాల్గొన్నారు.బీఏసీ సమావేశం తరువాత సభ తిరిగి ప్రారంభమైంది.తదుపరి టిడిపి సభ్యుల సస్పెన్షన్ అనంతరం కొద్ది సేపటికి సభను రేపటికి వాయిదా వేస్తున్నట్లు స్పీకరు తమ్మినేని సీతారామ్ ప్రకటించారు.

**శాసనమండలి సమావేశాలు నేటి వాయిదా**

ఏపి శాసనమండలి సమావేశాలు రేపటికి వాయిదా పడ్డాయి.నేటి ఉదయం శాసనమండలి సమావేశాలు ప్రారంభంకాగానే చంద్రబాబు అరెస్టుపై వాయిదా తీర్మానాన్ని కోరుతూ టిడిపి ఎంఎల్సీలు పంచుమర్తి అనురాధ తదితర ఎంఎల్సీలు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని తిరస్కరిస్తున్నట్లు మండలి చైర్మన్ మోషేన్‌రాజు ప్రకటించారు.సీఓసీ రద్దు తీర్మానాన్ని ఆయన తిరస్కరించారు.ఈ నేపధ్యంలో టిడిపి పక్ష సభ్యులు నినాదాలు చేసారు.ఆమెకు మద్దతుగా అనురాధ సభలో వాయిదా తీర్మానాన్ని తిరస్కరించడాన్ని నిరసిస్తూ టిడిపి ఇతర సభ్యులు నినాదాలు చేసారు.మండలి చైర్మన్ ఈ పరిస్థితుల్లో సమావేశాన్ని కొద్ది సేపు వాయిదా వేసారు.మండలి సమావేశం తిరిగి ప్రారంభంకాగానే విద్యామంత్రి బొత్స సత్యనారాయణ స్కిల్‌డెవలప్‌మెంట్ స్కామ్‌పై చర్చను నిర్వహిస్తామని ప్రకటించారు.అయితే మండలిలో గందరగోళం పరిస్థితులు కొనసాగుతున్న నేపథ్యంలో మండలి సమావేశాన్ని రేపటికి వాయిదా వేస్తున్నట్లు చైర్మన్ ప్రకటించారు.మండలి సమావేశం ఆరంభంలో ఈ సమావేశానికి నలుగురు ప్యానెల్ కమిటీ డిప్యూటీ చైర్మన్లను చైర్మన్ మోషేన్‌రాజు ప్రకటించారు.



ఢిల్లీలోని ఆనంద్ విహార్ స్టేషన్‌లో గురువారం కొద్దిసేపు కూలీగా కనిపించిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్

## అసెంబ్లీ సమావేశాలు జరిగేది 5 రోజులే

విజయవాడ,సెప్టెంబరు21, ప్రభాతవార్తప్రతినిధి: అసెంబ్లీ సమావేశాలు ఐదు రోజుల పాటు నిర్వహించాలని బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బిఏసి) సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నారు.స్పీకరు తమ్మినేని సీతారామ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిఎం జగన్, ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, ప్రభుత్వవిప్ ప్రసాదరాజు ఈ సమావేశానికి హాజరయ్యారు.సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్లు టిడిపి శాసనసభా ఉపపక్షనాయకుడు అచ్చెన్నాయుడు ప్రకటించారు. ఈ సమావేశంలో సిఎం జగన్ కీలకంగా మాట్లాడుతూ విపక్షనేత చంద్రబాబు నిజస్వరూపాన్ని బహిర్గతం చేసే స్కిల్‌స్కామ్‌పై సభలో కూలంకషంగా చర్చ జరగాలన్నారు. ప్రజలకు వాస్తవాలు తెలియ కూడదనే ఒక వ్యూహంగా టిడిపి సమావేశాలకు వస్తుందన్నారు.ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకోవాలన్నారు.ఐదు రోజుల పాటు జరిగే బిఎసి సమావేశాలు ఈ నెల 27తో ముగుస్తాయి. అయితే శని,ఆదివారాలు శాసనసభకు సెలవు ఉంటుందని బిఎసిలో ప్రకటించారు.ఈ నెల 22న శాసనసభలో ఏపి స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసుపై చర్చించాలని నిర్ణయం తీసుకున్నారు.రోజుకు రెండు చొప్పున 8 అంశాలపై అసెంబ్లీ సమావేశాల్లో చర్చించాలని నిర్ణయించారు.

## ఆధార్ ఐచ్ఛికమే

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ ధర్మాసనంలో జస్టిస్ మనోజ్ మిశ్రాతో కూడిన ధర్మాసనం ఈతీర్పు ఇవ్వడం అభినందనీయమని ఆ దిశగా చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జి. నిరంజన్ భారత ఎన్నికల ముఖ్య ఎన్నికల కమీషనర్‌కు రాజీవ్ కుమార్‌కు లేఖ రాశారు. ఓటరు నమోదులో ఆధార్ తప్పనిసరికాదని ఎన్నికలకమీషన్ సుప్రీమ్ కోర్టుకు తెలిపినప్పుడు ఫారం 6 లోనుండుకు మార్పులు చేయడంలేదని ప్రశ్నించారు. ఐదు రాష్ట్రాల్లో జరిగే ఎన్నికలకు ముందుగానే సవరించిన ఫారం 6 విడుదల చేయాలని ఆయనకోరారు. దేశంలో ఇప్పటి వరకు 66,23,00,000 మంది ఆధార్‌తో అనుసంధానం చేసుకున్నారని తెలిపారు. 2022 రూల్ 26బి ప్రకారం ఆధార్ తప్పనిసరికాదని కోర్టు చెప్పిన మాటలు నిరంజన్ వివరించారు.

## కించపరిచారు..

సభలో సస్పెండ్ అయిన అనంతరం మల్కాపురం గ్రామంలో తెలుగుదేశం శాసనసభ్యులు మీడియా సమావేశం నిర్వహించారు.బాలకృష్ణ మాట్లాడుతూ ఇందుకు తగిన మూల్యం సిఎం జగన్ ప్రభుత్వం చెల్లించుకోవాల్సివస్తుందన్నారు. అసెంబ్లీలో మీసం మెలేసి,తొడ కొట్టిందే వైఎస్సార్సీ ఎమ్మెల్యేలన్నారు.తాను చేయని పనిని చేసినట్టు అసత్యాలు సృష్టించారన్నారు.స్పీకరు చేత అబద్ధాలు చెప్పించారన్నారు. టిడిపి నేతలు అచ్చెన్నాయుడు, పయ్యావుల, నిమ్మల రామానాయుడు ఈ సమావేశంలో మాట్లాడారు.అసెంబ్లీ సమావేశాలకు టిడిపి ఎంఎల్ఏలు ప్రదర్శనగా తరలివచ్చారు. వెంకటపాలెంలో ఎన్టీఆర్ విగ్రహానికి వారంతా నివాళులర్పించారు.చంద్రబాబు అక్రమ అరెస్టుపై తాము ఇచ్చిన వాయిదా తీర్మానంపై చర్చ చేపట్టాకే వేరే అంశాలపై చర్చించాలని వారు వ్యాఖ్యానించారు. అన్నట్లుగా అసెంబ్లీలో వాయిదా తీర్మానాన్ని వారు ప్రవేశపెట్టారు.

**SINGAM KUIL VIOLET THURSDAY**
DrawDate on:21/09/23

| DAY - SINGAM SERIES Dr No:205 | DAY - KUIL SERIES Dr No:205 |
|---|---|
| 1st Prize Rs.100000/- 429924 | 1st Prize Rs.100000/- 613400 |
| 2nd Prize Rs.7000/- 02918 | 2nd Prize Rs.7000/- 77250 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15042 20745 31523 43726 67232 | 02456 10637 12897 15607 26013 |
| 68352 70142 75463 81413 99613 | 45048 64183 79999 89788 94106 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0031 0201 0687 1251 2182 2785 3209 | 1231 1442 1972 2207 2639 4449 5779 |
| 3509 8019 9850 | 6212 7140 9041 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1830 1923 1996 3046 5700 7474 8061 | 0565 1437 1745 3901 3906 4405 4884 |
| 8920 9628 9773 | 5028 5519 8512 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0257 1937 2734 4333 5555 7704 8868 | 0039 1416 3419 4701 6692 8135 9143 |
| 0407 2082 2806 4416 5563 7727 9140 | 0309 1427 3423 5099 6731 8194 9420 |
| 0421 2131 2988 4447 5767 7798 9387 | 0379 1514 3525 5274 6744 8316 9544 |
| 0518 2308 3279 4475 6265 7816 9409 | 0435 1557 3570 5407 6799 8345 9623 |
| 0787 2433 3428 4789 6463 8091 9426 | 0437 1749 3635 5490 6992 8387 9659 |
| 0940 2442 3521 4804 6576 8201 9678 | 0494 1810 3719 5798 7189 8400 9721 |
| 1415 2449 3557 4809 6667 8205 9798 | 0712 1819 3778 5930 7251 8404 9762 |
| 1455 2453 3563 4969 6749 8227 9819 | 0769 2042 3800 6206 7494 8463 9811 |
| 1557 2462 3647 5039 6800 8250 9889 | 0770 2139 3822 6431 7530 8585 9837 |
| 1603 2490 3898 5094 6912 8277 9921 | 1077 2195 4202 6552 7745 8758 9868 |
| 1676 2511 4066 5282 7024 8453 | 1101 2241 4299 6600 7751 8803 |
| 1706 2554 4146 5288 7187 8466 | 1117 2341 4312 6613 7899 8865 |
| 1852 2572 4151 5380 7314 8489 | 1118 2713 4330 6630 7923 8941 |
| 1864 2669 4232 5449 7357 8531 | 1193 2871 4546 6632 8012 8957 |
| 1904 2711 4298 5497 7508 8719 | 1317 2952 4641 6664 8030 9131 |

**ROSA DEAR PLATINUM THURSDAY**
DrawDate on:21/09/23

| DAY - ROSA SERIES Dr No:205 | DAY - DEAR SERIES Dr No:205 |
|---|---|
| 1st Prize Rs.100000/- 831512 | 1st Prize Rs.100000/- 248308 |
| 2nd Prize Rs.7000/- 67438 | 2nd Prize Rs.7000/- 03394 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 09314 22639 53041 64143 73275 | 19978 21944 48642 60371 61865 |
| 84713 87936 93420 93980 99680 | 83241 86060 89490 92698 95727 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1380 1508 3699 3828 4655 5440 6297 | 0210 0214 0370 1665 1818 3257 4182 |
| 6342 7096 8062 | 8156 8648 9320 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0750 1361 2864 3052 3861 5409 6686 | 0495 1106 1419 1557 4508 4613 6372 |
| 7222 7952 8954 | 7446 9392 9916 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0072 1674 2568 3657 4949 6940 8831 | 0037 1383 2745 4669 5754 7238 8834 |
| 0105 1695 2586 3685 5284 6985 8894 | 0055 1458 2821 4703 5898 7241 8919 |
| 0110 1858 2610 3965 5614 7020 9001 | 0116 1714 3102 4780 5931 7292 8932 |
| 0163 1887 2641 4035 5646 7267 9018 | 0181 1716 3365 4788 5934 7413 8974 |
| 0417 1897 2809 4056 5749 7273 9264 | 0269 1761 3428 4844 5997 7452 9261 |
| 0419 1914 2832 4068 5902 7354 9538 | 0349 1836 3475 4847 6341 7592 9278 |
| 0760 1939 2843 4150 5912 7502 9643 | 0774 1875 3490 5091 6349 7667 9448 |
| 0857 2047 2904 4210 5921 7534 9719 | 0785 1996 3498 5105 6364 7811 9514 |
| 0973 2078 2990 4252 5989 7631 9725 | 0885 2023 3556 5175 6616 7838 9523 |
| 1072 2079 3162 4284 6104 7795 9758 | 0890 2036 3889 5343 6689 8043 9951 |
| 1119 2118 3219 4447 6124 7865 | 0904 2256 4092 5365 6762 8249 |
| 1137 2271 3273 4646 6346 8165 | 0937 2342 4102 5390 6979 8283 |
| 1418 2355 3607 4708 6551 8199 | 0940 2454 4310 5466 7036 8565 |
| 1611 2363 3621 4757 6655 8426 | 0976 2629 4378 5483 7121 8735 |
| 1643 2389 3632 4830 6672 8772 | 0992 2687 4485 5519 7193 8820 |

**THANGAM VAIRAM GAME THURSDAY**
DrawDate on:21/09/23

| DAY - THANGAM SERIES Dr No:205 | DAY - VAIRAM SERIES Dr No:64 |
|---|---|
| 1st Prize Rs.100000/- 513103 | 1st Prize Rs.50000/- 728967 |
| 2nd Prize Rs.7000/- 97749 | 2nd Prize Rs.7000/- 06544 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00606 18124 25444 27033 31684 | 00905 02883 16298 17224 34020 |
| 47587 49591 91269 95557 99672 | 54249 75365 90452 91447 91921 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0784 2468 3213 3458 3826 3860 4350 | 0748 1422 5159 5553 6051 6366 6693 |
| 5359 8242 8735 | 7888 9665 9714 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2089 2145 2692 3282 3714 4072 4458 | 0856 1066 1515 3341 3507 4095 4252 |
| 6300 9329 9355 | 6533 9118 9996 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0052 1956 3378 4213 5664 6981 9136 | 0087 1463 2521 4685 5784 6838 8576 |
| 0343 2151 3410 4232 5740 7027 9224 | 0203 1465 2756 4813 5824 7140 8955 |
| 0356 2161 3462 4302 5920 7036 9427 | 0274 1511 2789 4834 6002 7169 9222 |
| 0538 2223 3578 4358 6180 7211 9431 | 0318 1810 2813 4835 6038 7191 9263 |
| 0744 2265 3672 4425 6364 7219 9487 | 0384 1848 3259 4883 6043 7219 9409 |
| 0760 2349 3836 4543 6422 7282 9524 | 0401 1985 3647 5014 6150 7274 9459 |
| 0893 2512 3857 4598 6485 7316 9613 | 0464 1991 3655 5198 6152 7315 9593 |
| 1103 2566 3879 4678 6503 7608 9692 | 0545 2040 3791 5236 6236 7385 9596 |
| 1187 2596 3881 4716 6568 7887 9771 | 0648 2052 3905 5329 6305 7427 9863 |
| 1258 2606 3911 4926 6696 7915 9915 | 0812 2079 4196 5403 6373 7468 9994 |
| 1291 2936 3988 5096 6717 8100 | 0857 2134 4313 5506 6423 7474 |
| 1330 3169 4071 5187 6731 8329 | 0925 2135 4317 5720 6549 7633 |
| 1575 3252 4146 5454 6760 8679 | 0946 2315 4358 5727 6556 7640 |
| 1759 3328 4184 5534 6765 8790 | 1132 2442 4599 5731 6593 7777 |
| 1813 3366 4188 5609 6951 9135 | 1209 2462 4628 5733 6819 8007 |

**NALLANERAM MANI GAME THURSDAY**
DrawDate on:21/09/23

| DAY - NALLANERAM SERIES Dr No:205 | DAY - MANI SERIES Dr No:64 |
|---|---|
| 1st Prize Rs.50000/- 716344 | 1st Prize Rs.50000/- 139906 |
| 2nd Prize Rs.7000/- 11631 | 2nd Prize Rs.7000/- 04825 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 19696 27082 27268 29860 42993 | 14730 26763 28394 31277 44424 |
| 80114 80152 84035 85409 97238 | 70373 74909 80501 81606 84578 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1143 2521 2796 3191 5604 6791 8664 | 0300 2410 2942 3053 3738 4117 6617 |
| 8974 9144 9703 | 8801 9373 9996 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0098 3872 4721 5104 5608 5619 6855 | 2993 3248 3250 3309 3847 4022 4120 |
| 8164 8441 9419 | 4685 7130 7407 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0544 1997 4019 4903 6623 8182 9590 | 0073 1153 2757 4767 6037 7781 8954 |
| 0966 2024 4095 5170 6640 8264 9633 | 0096 1448 2802 4829 6116 7803 9031 |
| 0973 2372 4225 5211 6748 8312 9723 | 0100 1470 2833 4832 6327 7858 9045 |
| 1070 2401 4228 5243 6786 8343 9725 | 0241 1739 2885 4920 6460 8175 9054 |
| 1114 2511 4296 5331 6823 8443 9783 | 0290 1764 2986 5072 6477 8238 9125 |
| 1258 2833 4339 5518 6879 8501 9829 | 0371 1812 3047 5165 6524 8266 9170 |
| 1286 2888 4447 5601 6931 8723 9863 | 0381 1849 3201 5185 6663 8268 9206 |
| 1355 2896 4572 5715 7203 8739 9868 | 0386 1852 3237 5257 6680 8364 9360 |
| 1364 2927 4601 5867 7451 8934 9919 | 0414 2119 3553 5389 6878 8411 9367 |
| 1502 2937 4624 5935 7543 8998 9996 | 0494 2148 3586 5537 7210 8522 9831 |
| 1549 3001 4674 6008 7571 9031 | 0596 2168 4402 5550 7256 8564 |
| 1637 3040 4696 6012 7728 9087 | 0756 2234 4406 5715 7374 8693 |
| 1727 3306 4823 6214 7853 9107 | 0757 2277 4518 5756 7471 8744 |
| 1804 3729 4859 6463 7890 9448 | 0824 2679 4543 5837 7560 8781 |
| 1992 3748 4884 6551 8034 9458 | 0937 2739 4750 5920 7609 8930 |

**KUMARAN VISHNU FIRE THURSDAY**
DrawDate on:21/09/23

| DAY - KUMARAN SERIES Dr No:205 | DAY - VISHNU SERIES Dr No:205 |
|---|---|
| 1st Prize Rs.50000/- 685125 | 1st Prize Rs.50000/- 172716 |
| 2nd Prize Rs.7000/- 83447 | 2nd Prize Rs.7000/- 65231 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 11143 41332 50419 55178 71680 | 04821 47656 49702 50384 54488 |
| 72741 85124 90149 97133 97759 | 81178 85898 88575 90734 94499 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2408 2678 2936 3660 5210 5382 5705 | 0693 0836 1272 1308 1668 3975 8153 |
| 6173 6409 9905 | 8206 8271 9800 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 3375 4206 4750 4751 4834 7091 7736 | 0732 1333 2341 3308 3414 3665 7745 |
| 8138 8992 9497 | 8262 9058 9089 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0119 2162 3739 4804 6221 7427 8792 | 0057 1799 3126 4765 6117 7422 8737 |
| 0324 2259 3874 4844 6261 7732 8828 | 0073 1816 3213 4768 6280 7434 9050 |
| 0399 2324 4078 4919 6388 7737 8885 | 0112 1817 3395 4869 6447 7517 9114 |
| 0748 2489 4093 4942 6441 7847 9018 | 0390 1938 3431 4902 6485 7526 9159 |
| 0880 2535 4113 4993 6583 8013 9096 | 0535 2070 3548 4907 6506 7628 9172 |
| 1051 2581 4185 5144 6601 8018 9180 | 0593 2186 3600 4990 6535 7649 9174 |
| 1112 2602 4238 5622 6635 8020 9241 | 0768 2258 3671 5030 6636 7665 9333 |
| 1252 2654 4316 5660 6722 8038 9450 | 0858 2304 3759 5144 6677 7696 9461 |
| 1298 2677 4471 5674 6794 8243 9555 | 0860 2350 3888 5163 6969 7743 9530 |
| 1595 2877 4510 5737 6862 8274 9765 | 0907 2492 4278 5219 7066 7851 9669 |
| 1641 2972 4514 5808 6904 8360 | 1031 2559 4326 5368 7133 7884 |
| 1704 3063 4520 5857 7039 8399 | 1037 2630 4554 5517 7143 8090 |
| 1732 3268 4554 5959 7067 8560 | 1375 2705 4598 5592 7185 8331 |
| 1853 3269 4691 6025 7335 8597 | 1526 2826 4612 5594 7205 8541 |
| 1899 3428 4753 6068 7411 8778 | 1588 3010 4666 6017 7353 8648 |

**SWARNALAXMI LION SILVER THURSDAY**
DrawDate on:21/09/23

| SWARNALAXMI SERIES Dr No:205 | DAY - LION SERIES Dr No:64 |
|---|---|
| 1st Prize Rs.50000/- 218733 | 1st Prize Rs.50000/- 241123 |
| 2nd Prize Rs.7000/- 53743 | 2nd Prize Rs.7000/- 74657 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 18423 29219 31327 42729 53117 | 17369 17552 28544 39642 41919 |
| 64201 64619 75300 86465 97508 | 52926 63220 63883 85671 96371 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0054 0232 1891 2286 5179 5264 7268 | 0124 0166 1853 2620 3311 6090 6333 |
| 8355 8876 9565 | 8280 9465 9960 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1346 2446 4006 4210 5403 5514 5565 | 0577 0700 3616 5779 6759 7273 8556 |
| 7595 8489 9582 | 8658 8758 8978 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0045 1005 2259 3928 5231 7286 8823 | 0020 1115 2840 4073 5712 7406 8876 |
| 0048 1088 2308 3957 5295 7399 8891 | 0082 1212 3001 4171 5774 7694 8882 |
| 0069 1101 2592 3964 5373 7431 8905 | 0085 1248 3078 4198 5869 7745 9001 |
| 0079 1102 2806 4249 5405 7667 8920 | 0123 1352 3147 4221 5987 7773 9006 |
| 0167 1273 3019 4308 5624 7696 9022 | 0352 1393 3342 4280 6062 7823 9230 |
| 0382 1491 3164 4435 5640 7715 9136 | 0408 1573 3349 4292 6064 7824 9258 |
| 0454 1534 3185 4452 5674 7813 9231 | 0739 1794 3381 4361 6092 7963 9419 |
| 0476 1554 3319 4457 5744 7987 9573 | 0775 1902 3395 4616 6106 8017 9732 |
| 0505 1569 3362 4555 5866 8021 9580 | 0893 1918 3408 4633 6245 8032 9942 |
| 0536 1613 3371 4947 6101 8136 9927 | 0900 2092 3514 4755 6584 8121 9985 |
| 0558 1911 3411 4999 6500 8361 | 0943 2116 3660 4813 6616 8418 |
| 0583 1945 3434 5032 6961 8472 | 0966 2350 3813 4852 6654 8688 |
| 0813 1977 3437 5034 6978 8700 | 0984 2357 3835 4904 6798 8763 |
| 0817 2010 3721 5153 7249 8702 | 1020 2528 3910 4919 7190 8798 |
| 0976 2186 3827 5228 7264 8814 | 1097 2733 3975 5592 7257 8821 |

# నిరసనల హోరు

అడిగితే ఎందుకు సమాధానం చెప్పటం లేదని నిరదీశారు.. ఎందుకు బయటపెట్టడంలేదో సమాధానం చెప్పాలని టిడిపి నేతలు ప్రశ్నించారు. రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం పేరూరులో తెలుగు మహిళల ఆధ్వర్యంలో నిర్వహించిన రిలేదీక్షలో మాజీ మంత్రి పరిటాల సునీత పాల్గొన్నారు. మహిళలతో కలిసి పేరూరులో భారీ ర్యాలీ నిర్వహించారు.. చంద్రగిరి నియోజకవర్గంలో పులివర్తి నాని, సుధారెడ్డి ఆధ్వర్యంలో మహిళలు తొండవాడ నుంచి చంద్రగిరి బైపాస్ వరకు వేలాది మందితో ర్యాలీ చేపట్టారు.. కెనడాలోని సెంట్రల్ బొరంటో నగరంలో 500 మంది యువకులు నిరసన తెలిపారు.. బనగానపల్లెలో మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు టిడిపి ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో (బంజారా, సుగాలి) రిలే నిరాహార దీక్షలు చేపట్టారు.. కొత్తపేట నియోజకవర్గం రావులపాలెంలో బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో తెలుగు యువత నాయకులు రిలేనిరాహార దీక్షల్లో కూర్చున్నారు. చంద్రబాబును అక్రమంగా కేసులో అరెస్టు చేయటాన్ని తప్పబడుతూ ఉరితాళ్లకు వేలాడుతూ నిరసన తెలిపారు.. అనంతరం ఆంజనేయస్వామి ఆలయం వద్ద 108 కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనకాపల్లి నియోజకవర్గం కశింకోటలో పీలా గోవింద సత్యనారాయణ ఆధ్వర్యంలో చంద్రబాబుకు మద్దతుగా అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ జెండాతో మాజీ సైనికులు నిరసన తెలిపారు. బాబుతోనే మేం అంటూ సంఘీభావం వ్యక్తం చేశారు.. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగానికి జగన్‌రెడ్డి తూట్లు పొడుస్తున్నారని జగన్ సైకో మనస్థత్వంతో పరిశ్రమలు తరలిపోయాయని దుయ్యబట్టారు.. పెట్టుబడులు పారిపోతున్నాయని అన్నారు.. ఉద్యోగాలు లేకుండా పోయాయని విమర్శించారు. నెల్లిమర్ల దీక్షా శిబిరంలో గురజాడ అప్పారావు జయంతి సందర్భంగా నివాళి అర్పించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ తెలుగు యువత నేతలు అర్ధనగ్న ప్రదర్శన చేశారు. అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం తొస్సిపూడి సెంటర్‌లో మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో తొస్సిపూడి, పందలపాక తెలుగు దేశం పార్టీ నాయకులు అర్ధనగ్న ప్రదర్శన చేశారు. ఆలూరు నియోజకవర్గం సిరుగుప్ప పట్టణంలో మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు.. మాడుగుల నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే పిజివిఆర్ రాజు ఆధ్వర్యంలో 'బాబుతో నేను' కార్య క్రమంలో భాగంగా రిలే నిరాహార దీక్ష చేపట్టారు.

కార్యక్రమలో అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షుడు బుద్ద నాగజగదీశ్వరరావు పాల్గొన్నారు.. ఒంటికాలుపై నిలబడి సూర్య నమస్కారం చేస్తూ నిరసన తెలిపారు. నంద్యాలలో చంద్రబాబును అరెస్టు చేసి ఆర్కే ఫంక్షన్ హాలు వద్ద మాజీ మంత్రి భూమా అఖిలప్రియ, ఆమె సోదరుడు జగత్ విఖ్యాత్‌రెడ్డి ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. బాపట్ల నియోజకవర్గం పాండురంగాపురం సముద్రతీరంలో బాపట్ల నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి వేగేశన నరేంద్ర వర్మ, టిడిపి రాష్ట్ర కార్యదర ఇశ చింతకాలయ విజయ్ ఆధ్వర్యంలోచంద్రబాబు సైకత శిల్పానిన ఏర్పాటు చేసి బాబుకు సంఘీభావం తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా గురువారం నాటినిరసన కార్యక్రమాల్లో పొలిట్ బ్యూరోసభ్యుల చింతకాయల అయ్యన్నపాత్రుడు, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కాల్వ శ్రీనివాసులు, నక్కా ఆనంద్‌బాబు, బొండా ఉమామహేశ్వరరావు, ఎన్ఎండి ఫరూక్, కొల్లు రవీంద్ర, గుమ్మడి సంధ్యారాణి, పార్లమెంట్ అధ్యక్షుడు గుమ్మిడి సంధ్యారాణి,.కూన రవి కుమార, కిమిడి నాగార్జున, పల్లా శ్రీనివాసరావు, బి.నాగ జగదీశ్వరరావు, జ్యోతుల నవీన్, గన్ని వీరాంజనేయులు, కొనకళ్ల సత్యనారాయణ, నెట్టెం రఘురామ్, తెనాలి శ్రావణ్‌కుమార్, జివి ఆంజనేయులు, నూకసాని బాలాజీ,బికె పార్ధసారధి, మల్లెల లింగారెడ్డి, గొల్లా నరసింహాయాదవ్, నియోజకవర్గ ఇన్‌చార్జిలు, రాష్ట్ర,మండల నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# అందరిదృష్టి చంద్రయాన్-3పైనే

ర్చారు. ఆ దిశలో ఇప్పుడు 14 రోజుల చీకటి తర్వాత శుక్రవారం వెలుగు రానుంది. చంద్రునిపై సూర్యోదయం జరుగుతున్న వేళ మళ్లీ విక్రమ్, ప్రజ్ఞాన్‌లు రెక్కలు విప్పుకొని పనిచేస్తాయని నమ్ముతున్నారు. అంటే సౌర పలకాల పనితీరు మెరుగ్గా ఉంటే ల్యాండర్, రోవర్‌లలోని బ్యాటరీలు సక్రమంగా పనిచేస్తే ఇంకో 14 రోజుల పాటు చంద్రుని దక్షిణ ధ్రువంపై పరిశోధనలు కొనసాగుతాయి. ఇప్పటికే చంద్రయాన్-3 నుంచి విడిపోయిన విక్రమ్ ల్యాండర్, అందులో నుంచి దిగిన ప్రజ్ఞాన్ రోవర్‌లు ఆశించిన ప్రకారం పరిశోధన చేశాయి. సుమారు 100 మీటర్ల దూరం రోవర్ జాబిల్లిపై తిరిగి విలువైన సమాచారం అందజేసింది.

**ఛార్జింగ్ మొదలైందా**

భూకేంద్రాల నుంచి శాస్త్రవేత్తలు గురువారం చంద్ర పరిశోధనల కోసం మరోసారి ఛార్జింగ్ నింపే ప్రయత్నం చేశారు. ముఖ్యంగా ప్రజ్ఞాన్ రోవర్‌లో ఛార్జింగ్ ఎంతమాత్రం ఉన్నది తెలుసుకున్నారు. గతంలోనే చీకటి రాకముందు ఈ రెండు పరికరాలకు ఛార్జింగ్ పెట్టినప్పటికీ మైనస్ 150 డిగ్రీల ఉష్ణోగ్రత కారణంగా అది డ్రై అయిపోయిందేమో అని ఒక అనుమానం. వాస్తవానికి మన పరిశోధన 14 రోజులే. శుక్రవారం అలా కాకుండా ఇస్రో శాస్త్రవేత్తల ఆపరేషన్ విజయవంతమైతే ఛార్జింగ్ పూర్తి చేసుకొని సోలార్ ప్యానళ్లు మళ్లీ పనిచేస్తే ఈ పరిశోధన ముందుకు సాగే అవకాశం ఉంటుందని నమ్ముతున్నారు. ఇందులో సాధ్యాసాధ్యాలు 50:50 శాతం మాత్రమేనని పలువురు శాస్త్రవేత్తలు వ్యాఖ్యానిస్తున్నారు. ఇదిలావుంటే జాబిల్లి దక్షిణ ధ్రువంపై పరిశోధనల కోసం శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి చంద్రయాన్-3ని ప్రయోగించారు. 42 రోజుల సుదీర్ఘ ప్రయాణం తర్వాత జాబిల్లి దక్షిణ ధ్రువంపై ఇది సాఫ్ట్ ల్యాండింగ్ కావడం దేశంలో ఇప్పటికీ చంద్రయాన్-3 విజయం ప్రజల్లో ఆనందాన్ని తీసుకురావడం.. ఈ చారిత్రక క్షణాలు భారత జాతి ఔన్నత్యాన్ని పెంచడం తెలిసిందే.

## వారం - వర్జ్యం

22-9-2023 శుక్రవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
భాద్రపద మాసం, వర్షఋతువు, శుక్ల పక్షం
సప్తమి మ.1.35; జ్యేష్ఠ మ.3.34
వర్జ్యం లేదు
దుర్ముహూర్తం: ఉ.8.22-9.10
మరల మ.12.24-1.12
శుభ సమయం: ఉ.6.00-7.10
రాహుకాలం: ఉ.10.30-12.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** వ్యూహ రచనలు చేస్తారు. పరపతిని ఉపయోగించి పనులు సానుకూలపరచుకుంటారు.

**వృషభం:** మొండివాళ్లను ఒప్పించాల్సిన బాధ్యత మీపై పడుతుంది. నూతన ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి.

**మిథునం:** పారిశ్రామికవేత్తలకు అనుకూలం. వృద్ధుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాల్సి ఉంటుంది.

**కర్కాటకం:** వివాదాలను ఆదిలోనే పరిష్కరించుకుంటారు. ప్రైవేటు ఉద్యోగులకు అనుకూలం.

**సింహం:** శ్రమ అధికంగా ఉన్నప్పటికీ ఫలితాలు మెరుగ్గా ఉంటాయి. వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**కన్య:** బాధ్యతలు పెరుగుతాయి. చేపట్టిన కార్యక్రమాలను సకాలంలో పూర్తి చేస్తారు. బాకీలు వసూలవుతాయి.

**తుల:** మీ స్థాయి, గౌరవం పెంపొందుతాయి. కీలక వ్యవహారాల్లో సొంత నిర్ణయాలు తీసుకోవడం మంచిది.

**వృశ్చికం:** ఆశ్చర్యకరమైన సంఘటనలు చోటు చేసుకుంటాయి. ఆదాయ మార్గాలు కలిసి వస్తాయి.

**ధనుస్సు:** దూర ప్రాంత ప్రయాణాలకు అనుకూలమైన కాలం. పరిచయాలు, స్నేహాలు అభివృద్ధి చెందుతాయి.

**మకరం:** చిన్నపాటి ఒడుదుడుకులు ఎదురైనా పనులు పూర్తవుతాయి. దుర్వ్యసనాలకు దూరంగా ఉండండి.

**కుంభం:** స్పర్థలు తొలగుతాయి. విద్యార్థులకు శ్రమాధికం మీద ఫలితాలు చేతికందుతాయి.

**మీనం:** సాహస నిర్ణయాలు తీసుకుంటారు. ప్రయాణాలు లాభిస్తాయి. ప్రశాంతంగా గడుపుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఆమరణ నిరాహారదీక్షకు సిద్ధమైన అఖిల ప్రియ

## చంద్రబాబును అరెస్టు చేసిన ప్రాంతంలోనే దీక్షకు సిద్ధం, నంద్యాల్లో హైటెన్షన్



నిరాహారదీక్షకు కూర్చున్న భూమా అఖిల ప్రియ, జగత్‌విఖ్యాత్‌రెడ్డి, తాతిరెడ్డి తులసిరెడ్డి

**నంద్యాల, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అరెస్టు చేసిన ఆర్కే ఫంక్షన్‌హాల్ వద్ద మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ ఆమరణ నిరాహారదీక్షకు సిద్ధమయ్యారు. ప్రాణాలు పోయినా ఇక్కడే ఆమరణ నిరాహారదీక్షకు కూర్చొని ప్రాణత్యాగం చేసినా చంద్రబాబును కాపాడుకుంటామని మాజీ మంత్రి అఖిలప్రియ పేర్కొన్నారు. గురువారం మాజీ మంత్రి అఖిలప్రియ యువనాయకుడు జగత్ విఖ్యాత్‌రెడ్డి, టిడిపి నాయకుడు ప్రముఖ న్యాయవాది తాతిరెడ్డి తులసిరెడ్డిలు అధ్వర్యంలో వందలాది మంది కార్యకర్తలు వెంటరాగా, ఆర్కే ఫంక్షన్‌హాల్ వద్ద నిరాహారదీక్షకు కూర్చున్నారు. పోలీసులు, వైఎస్సార్సీ ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినప్పటికి దీక్షను కొనసాగిస్తానని ఆమె తెలిపారు. పోలీసులు అడ్డుకుంటే ఎస్పీ కార్యాలయం వద్ద దీక్షలు చేపడతామని మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ తెలిపారు. దీంతో నంద్యాల్లో హైటెన్షన్ వాతావరణం నెలకొంది. ఆర్కే ఫంక్షన్‌హాల్ వద్దకు భారీగా పోలీసులు చేరుకున్నారు. చంద్రబాబుతోనే రాష్ట్ర ప్రజలు ఉన్నారని పేర్కొన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయడం దారుణమన్నారు. చంద్రబాబును అరెస్టు చేసినప్పటి నుంచి దేశంలోనూ ఇతర రాష్ట్రాల్లో, ప్రపంచంలోని వివిధ దేశాల్లో కూడ చంద్రబాబునాయుడుకు వస్తున్న మద్దతును చూసి వైఎస్సార్సీ నాయకుల గుండెల్లో గుబులు పుట్టిస్తుందన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు వాస్తవాలు మాట్లాడితే వైఎస్సార్సీ నాయకులకు ఈరోజు అసెంబ్లీలో జరిగిన సన్నివేశం చూస్తే వైఎస్సార్సీ నాయకుల్లో గుబులు రేగుతుందన్నారు. నంద్యాల, ఆళ్లగడ్డ నియోజకవర్గాల్లో ఒక ప్రత్యేక వర్గాన్ని కూడగట్టుకున్న మాజీ మంత్రి అఖిల ప్రియ దీక్షకు దిగడంతో ఉద్రిక్తతవాతావరణం నెలకొంది. ఆర్కే ఫంక్షన్‌హాల్ వద్ద పోలీసులు అధిక సంఖ్యలో గుమి కూడియున్నారు. ఏ క్షణం ఏమి జరుగుతుందోనని ఉత్కంఠతో ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. రాష్ట్రంలో హిట్లర్ పాలన కొనసాగుతుందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా చంద్రబాబు వస్తున్నమద్దతును చూసి అక్రమంగా అరెస్టు చేసినపాపం వైఎస్సార్సీ కి చుట్టుకుందన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా టిడిపి పార్టీ 175కు 175 సీట్లు గెలుచుకుంటుందని ఆమె పేర్కొన్నారు. నిరాహారదీక్షకు టిడిపి నాయకుల మద్దతు కూడ లభించింది. ఎన్నికలు జరిగే సమయంలో చంద్రబాబును అన్యాయంగా అక్రమంగా ఇరికించారని ఆరోపించారు. చంద్రబాబును రాజమండ్రి సెంట్రల్ జైలులో ఏదో ముప్పు సంభవించే అవకాశం ఉందని లోకేష్‌బాబు ప్రస్తావించిన అంశంపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రశాంతంగా ఆమరణ నిరాహారదీక్ష చేసుకోవడానికి మాకు అనుమతి కావాలా అంటూ పోలీసులను ప్రశ్నించారు. భూమా అభిమానులు, టిడిపి కార్యకర్తలు వేలాదిగా తరలి రావడం పోలీసులకు కష్టతరంగా మారింది. కార్యక్రమంలో నంద్యాల భూమా అభిమానులు, నాయకులు పాల్గొన్నారు.

# తిరుమలేశుని బ్రహ్మోత్సవాలు



## చేతిలో చర్నాకోలు, యోగదండం

### కల్పవృక్షంపై రాజమన్నార్‌గా మలయప్ప

**తిరుమల,సెప్టెంబరు 21ప్రభాతవార్తప్రతినిధి:** చేతిలో ఛర్నాకోలు...మరోచేతిలో యోగదండం కలిగి రాజమన్నార్ అలంకారంలో కలియుగవైకుంఠవాసుడు ఉభయదేవేరులతో కలసి కల్పవృక్షవాహనంపై భక్తులకు దర్శనమిచ్చాడు. క్షీరసాగరమధనంలో విలువైన వస్తువులెన్నో ఉద్భవించాయి. వాటిలో కల్పవృక్షం ఒకటి. ఈ చెట్టునీడన చేరినవారికి ఆకలిదప్పులుండవు. పూర్వజన్మస్మరణ కూడా కలుగుతుంది. ఇతర వృక్షాలు తాము కాచిన ఫలాలు మాత్రమే ప్రసాదిస్తాయి. కల్పవృక్షం వాంఛిత ఫలాలన్నిటినీ ప్రసాదిస్తుంది. అటువంటి కల్పవృక్షవాహనాన్ని అదిరోహించి తిరుమాడవీధుల్లో కలియుగప్రత్యక్షదైవం విహరించి భక్తులను కటాక్షించాడు. సప్తగిరుల్లో అత్యంత వైభవంగా జరుగుతున్న శ్రీవేంకటేశ్వరుని వార్షిక బ్రహ్మోత్సవాల్లో నాలుగవ రోజు గురువారం ఉదయం శ్రీమలయప్ప స్వామి శ్రీదేవిభూదేవితో కలిసి శ్రీరాజమన్నార్ అలంకారంలో ఆలయ నాలుగు మాడవీధుల్లో విహరించారు. వాహనం ముందు గజ రాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు చెక్కభజనలు,జియ్యంగార్ల గోష్టితో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి దంపతులు, ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, ఢిల్లీ స్థానిక సలహామండలి అధ్యక్షురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, టిటిడి జెఇఒ సదాభార్గవి, వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు, సివిఎస్‌ఒ నరసింహకిశోర్ పాల్గొన్నారు.

## పుంగనూరు, అంగళ్లు కేసుల్లో టిడిపి కార్యకర్తలకు బెయిల్

**విజయవాడ,సెప్టెంబరు21, ప్రభాతవార్తప్రతినిధి:** చిత్తూరు జిల్లా పుంగనూరు,అంగుళ్ల కేసుల్లో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు,స్థానిక నాయకులకు హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. చిత్తూరు, మదనపల్లె.కడప జైళ్ళలో ఉన్న 79 మంది నేతలకు హైకోర్టు షరతులతో కూడిన జామీను మంజూరు చేసింది.బెయిల్‌పై విడుదలైనవారు ప్రతి మంగళవారం పోలీసు స్టేషన్‌లో హాజరు కావాలని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. తెలుగుదేశం పార్టీ శాసనమండలి సభ్యుడు రాంభూపాల్‌రెడ్డిని తదుపరి విచారణ వకు అరెస్ట్ చేయవద్దని హైకోర్టు తన ఉత్తర్వుల్లో ఆదేశించింది.ఇవే కేసుల్లో ముందస్తు బెయిల్‌కోసం మరో 30 మంది టిడిపి నేతలు బెయిల్‌పిటిషన్ దాఖలు చేయగా వారం దరిని తదుపరి విచారణ వరకు అరెస్ట్ చేయొద్దని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది.

# కల్తీమద్యంపై పురందేశ్వరి సీరియస్



నరసాపురంలో గురువారం జరిగిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న పురందేశ్వరి

**నరసాపురం సెప్టెంబరు 21 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంటే ఇవాళ ఓ మాఫియా రాష్ట్రంగా మారిందని మద్యం మాఫియా మట్టి మాఫియా, మైనింగ్ మాఫియా, గంజాయి మాఫియాగా మారిందని ఎలాంటి అభివృద్ధి లేకపోయినా ఇవిమాత్రం బాగా అభివృద్ధి జరిగాయని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విధానాల వల్ల రాష్ట్రం అధోగతి పాలయిందని రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి అన్నారు. నరసాపురంలో గురువారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. మద్యం వల్ల పేద ప్రజల ఇంటిదీపం ఆరిపోతోందని ఆందోళన వ్యక్తంచేసారు. దశలవారీగా మద్య నిషేదాన్నిఅమలు చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి మద్యం బాండ్‌లపై రూ.10 వేలకోట్లు తీసుకుని ఏ షరతులతో బాండ్‌లు ఇచ్చారో వెల్లడించాలని డిమాండ్‌చేసారు. రాష్ట్రంలో రోడ్లు లేవని కేంద్ర ప్రభుత్వం రూ.6 లక్షల కోట్లతో జాతీయ రహదారులను నిర్మిస్తే గ్రామీణ ప్రాంత రహదారులు ఎంత అధ్వాన్నంగావున్నాయో తెలియనిదికాదన్నారు. రోడ్లను గాలికి వదిలేసారన్నారు.

రాష్ట్రంలో అరాచకత్వం పేట్రేగిపోతుందన్నారు. 14,15 ఆర్థిక సంస్థల నిధులు గ్రామాలకు అందలేదని సర్పంచ్‌లు పెట్టుబడి పెట్టి గ్రామాల్లో పనులు చేయించి బిల్లులు రాక అనేకమంది ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తంచేసారు. చివరకు టిటిడి బోర్డులో కూడా అన్యమతస్థులను డైరెక్టర్లుగా వేసారన్నారు. రాష్ట్రంపై రూ.10.77 లక్షల కోట్లు రుణాన్ని మిగిల్చారన్నారు. చివరకు ప్రభుత్వ ఆస్థులను తాకట్టుపెట్టారని ఎద్దేవాచేసారు. జగన్‌పాలన ఓట్లు దండుకోవడం నోట్లు నింపుకోవడంగా మారిందని ప్రజలు జగన్‌ను క్షమించరన్నారు. జిల్లా అధ్యక్షులు నారిన తాతాజి అధ్యక్షత వహించారు. రాష్ట్ర నాయకులు శ్రీనివాస వర్మ, షేక్ బాజీ, మధుకర్, పోడూరి లక్ష్మీనారాయణ, వై.మాలకొండయ్య, ఉన్నమట్ల కబర్ధీ, పులపర్తి వెంకటేశ్వరరావు, శ్రీదేవి తదితరులు మాట్లాడారు. సభానంతరం పురందేశ్వరి నరసాపురం మెయిన్ మార్కెట్‌లోని మద్యం షాపును ఆకస్మికంగా తనిఖీచేసారు. ఉదయం నుంచి లక్ష రూపాయలు అమ్మి కేవలం రూ.700లకు బిల్లు కొట్టారని ఆమె విమర్శించారు. అనంతరం మార్కెట్ సెంటర్లో కల్తీమద్యం విక్రయాలను ఆపాలని సీసాలను రోడ్డుకు కొట్టి పగలగొట్టారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసవర్మ, శ్రీదేవి, మహిళా నాయకురాండ్రు తదితరులు పాల్గొన్నారు.

## సర్వభూపాలునిపై సర్వాంతర్యామి



**తిరుమల,సెప్టెంబరు 21 ప్రభాతవార్తప్రతినిధి:** సప్తశైలవాసుడు...శ్రీవేంకటేశ్వరుని సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో గురువారం రాత్రి మలయప్ప ఉభయదేవేరులతో కలసి సర్వభూపాలవాహనంపై ఊరేగాడు. దేవదేవుడైన శ్రీనివాసుడు రాజాధిరాజు కావడంలో ఆశ్చర్యంలేదు. భూపాలుడు అంటే రాజుఅని, సర్వభూపాలుడు అంటే అందరురాజులు అని అర్థం. విష్ణత్వంలేనివాడురాజుకాలేదు. రాజులందరూ భగవంధంశంకలవారే. తూర్పుదిక్కుకు ఇంద్రుడు, ఆగ్నేయానికి అగ్ని, దక్షిణాదికి యముడు, నైరుతికి నిరృతి, పశ్చిమానికి వరుణుడు, వాయువ్యానికి వాయువు, ఉత్తరానికి కుబేరుడు, ఈశాన్యానికి పరమేశ్వరుడు, అష్టదిక్పాలుకులై విరాజిల్లుతున్నారు. ఈ దిక్పాలకులందరూ స్వామిని సుప్రభాతసేవలో సేవిస్తారని అణ్ణన్‌స్వామి తెలిపారు. సర్వభూపాల వాహనాన్ని వీక్షిస్తే భక్తకోటికి తగిన రాజ్యసుఖప్రాప్తి తప్పక కలుగుతుందని ప్రాశస్త్యం. స్వామివారి వాహనసేవలో భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి శ్రీవారిని దర్శించుకున్నారు.

## చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ టొరాంటోలో నిరసనలు

**అమరావతి, సెప్టెంబరు 21, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అరెస్టును ఖండిస్తూ ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాల్లో టిడిపి శ్రేణులు, పార్టీ అభిమానులు, పలువురు ఎన్నారైలు నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. తాజాగా కెనడాలోని సెంట్రల్ టొరంటో నగరంలో 500 మందికిపైగా తెలుగువారు చంద్రబాబు అరెస్టును ఖండించారు.. అందుకు నిరసనగా ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన పలువురు అభిమానులు నాయకులు వివిధ రకాలుగా నిరసను తెలియజేశారు. చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని నినాదాలు చేశారు.

# చంద్రబాబుకు జైలులోనే హాని తలపెట్టేలా కుట్ర

## -నారా లోకేష్ ట్వీట్



**అమరావతి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గురువారం సంచలన వ్యాఖ్యలతో ట్వీట్ చేశారు.. సైకో జగన్ తమ అధినేత చంద్రబాబును అక్రమ అరెస్టు చేయించి, జైలులోనే అంతం చేసేందుకే..అనే అనుమానాలు బలపడుతున్నాయని పేర్కొన్నారు.. ఆధారాలు లేని కేసులో అరెస్టు చేసి బెయిల్ రాకుండా రాజమండ్రి సెంట్రల్ జైలులోనే చంపేందుకు ప్లాన్ చేస్తున్నారని పేర్కొన్నారు.. జడ్‌ప్లస్ భద్రతలో ఉన్న ప్రతిపక్ష నేతకు జైలులో హానితలపెట్టేలా సర్కారుకుట్ర సాగుతోందన్నారు.. చంద్రబాబుకు జైలులో భద్రత లేదని, విపరీతమైన దోమలు కుడుతున్నాయని చెప్పినా జైలు అధికారులు పట్టించుకోవటం లేదనిఅన్నారు. జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న ధవళేశ్వరానికి చెందిన గంజేటి వీరవెంకట సత్యనారాయణ డెంగ్యూ బారిన పడి మరణించాడని, తమఅధినేత బాబును ఇలాగే చేయాలని సైకో కుతంత్రాలు అమలుచేస్తున్నారని విమర్శించారు..తన తండ్రి చంద్రబాబుకు ఏంజరిగినా సైకో జగన్‌దే బాధ్యత ..అంటూ లోకేష్ ట్వీట్ చేశారు.



# గోవిందుడికి నేడే గరుడసేవ!

## రాత్రి 7గంటలకు వాహనం ప్రారంభం

### 48 గంటల ముందే నిండిన కొండ

**తిరుమల,సెప్టెంబరు 21ప్రభాతవార్తప్రతినిధి:** సప్తగిరుల్లో కొలువైన శ్రీవేంకటేశ్వరునికి జరిగే సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో అత్యంత కమనీయమైన,ప్రాధాన్యతవున్న ఐదవరోజు రాత్రి గరుడవాహనసేవ నేడు మాఢవీధుల్లో సాగనుంది. రాత్రి 7గంటలకు వాహనమండపం వద్ద నుండి ఈ గరుడవాహనసేవ మొదలవుతుంది. ఆలయమాఢవీధుల్లోని గ్యాలరీల్లో 2.10లక్షలమంది భక్తులు స్వామివారిని దర్శించుకునేలా ఏర్పాట్లుచేశారు. పెరటాసి మాసం మొదలవడం.....శుక్ర,శని,ఆదివారాలు వరుసగా సెలవులు రావడంతో గురువారం మధ్యాహ్ననికే భారీగా చేరిన తమిళ భక్తులతో తిరుమల భక్తజన సంద్రంగా మారిపోయింది. ఈ సారి బ్రహ్మోత్సవాలకు అదనంగా గ్యాలరీల్లో భక్తులను వాహనం వద్దకు అనుమతించేలా ఏర్పాట్లుచేశారు. వాహనం మొదలై దక్షిణమాఢవీధికి చేరుకుంటే తూర్పు మాఢవీధిలోని భక్తులను ఖాళీచేయించి ఆ గ్యాలరీల్లోకి భర్తీచేసేలా చర్యలు తీసుకున్నారు. అశేషభక్తు లను దృష్టిలో ఉంచుకుని నాలుగుమాఢవీధుల్లో అధునాతన మరుగుదొడ్లు అందుబాటులో వుంచారు. నేటి ఉదయం 11గంటల నుండే భక్తులు గ్యాలరీల్లోకి చేరుకుని దాదాపు 10గంటల సమయం వేచివుండనున్నారు. నిరంతరాయంగా భక్తులకు సాంబారన్నం, పెరుగన్నం, బిస్మిల్లాబాత్, సాయంత్రం సుండలు, తదితర అన్నప్రసాదాలు,తాగునీరు, మజ్జిగ అందించేలా శ్రీవారి సేవకులు, టిటిడి అధికారులను నియమించారు. ప్రతిగ్యాలరీలో శ్రీవారి సేవకులు,పారిశుధ్య సిబ్బంది అన్నప్రసాదం సిబ్బంది వుంటారు.తిరుమలలో 10వేలవాహనాలుమించితే అలిపిరిలో నిలిపివేసి పార్కింగ్‌ప్రదేశాలకు పంపుతారు.

## అయ్యంకిలో భార్యభర్త భర్తల దారుణ హత్య

**విజయవాడ,సెప్టెంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** ఒకే రోజు భార్యభర్తలు పగవారి చేతుల్లో హతమైన ఘటన ఉమ్మడి కృష్ణాజిల్లాలో సంచలనంగా మారింది. కృష్ణాజిల్లామొవ్వమండలం అయ్యంకిలో ఈ ఘాతుకం చోటు చేసుకుంది.వీరంకి వీరకృష్ణ, అతని భార్య వరలక్ష్మిలను వేర్వేరు ప్రదేశాల్లో గతంలో ఉన్న తగువులతో కక్ష పెంచుకుని వారి ప్రత్యర్థులు హత్యచేసి చంపారని కూచిపూడి పోలీసులు గురువారం తెలిపారు.ఈ ఇద్దరు దంపతులతో కొంత కాలం నుంచి అయినవాళ్లలోనే వైరం ఉంది.అవి ఇటీవల మరింత ముదిరాయి.అయ్యంకి పంచాయతీ కార్యాలయం వద్ద వీరంకి వీరకృష్ణ ఉండగా ఆకస్మికంగా పాత కక్షలతో ప్రత్యర్థులు మరణాయుధాలతో కిరాతకంగా నరికి చంపారు. అక్కడి సమీపంలోనే నడిరోడ్డుపైకి వరలక్ష్మినిపైకి లాక్కొనివచ్చిచంపారు. ఈ జంటహత్యలకు సంబంధించి సమగ్రసమాచారం తెలియవలసి ఉంది. ప్రాథమిక ఆధారాలను అనుసరించి వీరిపై ఎంతో కాలం నుంచి పగ పెంచుకున్నవారు హత్య లకు పాల్పడినట్లు భావిస్తున్నామని తెలిపారు. నిందితుల ఆచూకి గురించి కొన్ని క్ల్యూస్ ఉన్నాయన్నారు. అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# కర్నూలులో విశేష పూజలందుకుంటున్న 56 అడుగుల భారీ మట్టి గణనాథుడు



**కర్నూలుకలెక్టరేట్,సెప్టెంబరు 21,ప్రభాతవార్త:** వినాయక చవితి పండుగ సందర్భంగా కర్నూలు నగరంలో తుంగ భద్ర నదీతీరాన స్థానిక పెద్దమార్కెట్ సమీపంలో శ్రీ లక్ష్మినరసింహస్వామి వినాయక భక్తబృందంవారిచరే ఏర్పాటు చేసిన 56 అడుగుల భారీ మట్టి గజ రాజ వినాయకుడు భక్తుల నుండి విశేష పూజలు అందుకుంటున్నాడు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెండవ అతిపెద్ద భారీ మట్టి వినాయకుడిగాను,రాయలసీమలో మొదటి అతిపెద్దమట్టి వినాయక విగ్రహంగా నెలకొల్పడం జరిగింది.గత నాలుగు సంవత్సరాలుగా 50 అడుగులతో మొదలుపెట్టి ప్రతి సంవత్సరం కొన్ని కొన్ని అడుగులు పెంచుకుంటూ ఈ సంవత్సరం 56 అడుగుల గజరాజ గణపతిగా భక్తులను విశేషంగా ఆకర్షిస్తున్నారు.ఈ 56అడుగుల విగ్రహం నిర్మించడంలో ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. ముఖ్యంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వినియోగించకుండా కాలుష్యం ప్రబలకుండా పూర్తిగా మట్టితో నిర్మించడం ఈ విగ్రహం

### ఆంధ్రప్రదేశ్‌లో రెండవ అతిపెద్ద మట్టి వినాయకుడు

ప్రత్యేకత.ఈ విగ్రహం నిర్మాణం కోసం కలాకత్తా నుండి విగ్రహం తయారుచేసే పనివారు 90రోజులు రేయింబవళ్లు శ్రమతో పనిచేసి విగ్రహానికి రూపురేఖలు ఏర్పరిచి ఆధ్యాత్మికను పెంపొందించే విధంగా తయారు చేయడం జరిగింది.ఈ విగ్రహం తయారికి 10టన్నుల ఎర్రమట్టి మరియు నల్లమట్టిని ఉపయోగించడం జరిగింది.ఈ మట్టిని ప్రత్యేకంగా విగ్రహాల తయారికి ఉపయోగించే కలాకత్తా పరిసర ప్రాంతాల నుంచి తెప్పించి విగ్రహ నిర్మాణానికి ఉపయోగించడం జరిగింది.ఈ విగ్రహానికి 14 మంది కళాకారులు పాల్గొని నిర్మాణం చేయడం జరిగింది.ఇన్ని ప్రత్యేకతలు ఉన్న ఈ విగ్రహం భక్తుల నుండి విశేష పూజలందుకుంటూ కర్నూలు నగరానికి శోభయమానంగా వర్ధిల్లుతుంది.

**పర్యావరణానికి హాని కలుగరాదు : కళ్యాణ్‌కుమార్**

లక్ష్మినరసింహస్వామి వినాయక భక్తబృందం ఈవిగ్రహం ఏర్పాటు చేయడంలో ప్రతి సంవత్సరం పాల్గొంటూ నిర్మాణానికి కృషి చేయడం జరుగుతుందని ఈ భక్తబృందం అధ్యక్షులు జి.కళ్యాణ్ కుమార్ తెలిపారు.వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అతిపెద్ద భారీ మట్టి విగ్రహం ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందని ప్రభుత్వ శాఖల నుండి అన్నిరకాల అనుమతులు తీసుకుని విగ్రహం నిర్మాణం జరిగిందని తెలిపారు.


## గరుడాద్రివాసుడికి అందిన గొడుగులు



### నేడు గరుడవాహనానికి అలంకరణ

**తిరుమల,సెప్టెంబరు 21ప్రభాతవార్తప్రతినిధి:** ఏడు కొండలస్వామికి జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలలో నేటిరాత్రికి నిర్వహించే గరుడవాహనసేవకు వినియోగించెందుకు అవసరమైన నూతన గొడుగులు గురువారం ఉదయం తిరుమలకుచేరాయి. చెన్నైనుంచి కాలినడకన ట్రస్టు సభ్యులు తీసుకువచ్చిన ఈ 11గొడుగుల్లో 2గొడుగులను తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారికి సమర్పించగా మరో 9గొడుగులను వెంకన్నకు అందజేశారు. ఆనవాయితీ ప్రకారం గొడుగులను చెన్నైలోని హిందూధర్మార్థసమితి నిర్వాహకులు ఊరేగింపుగా తీసుకువచ్చారు. సమితి ట్రస్టీఆర్ఆర్ గోపాల్‌జీ ఆధ్వర్యంలో తిరుమలకు చేరుకున్న గొడుగులను టిటిడి అధికారులు మంగళవాయిద్యాల నడుమ,పూజలుచేసి స్వీకరించారు. అక్కడ నుండి ఈ గొడుగులను ఆలయం ముందు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డికి అందజేశారు.

## బాపట్ల సూర్యలంక బీచ్‌లో చంద్రబాబు సైకత శిల్పం




**అమరావతి, సెప్టెంబరు 21, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ ఆయనకు మద్దతుగా బాపట్ల బీచ్‌లో ఆయన సైకత చిత్రాన్ని రూపొందించారు.. అంతర్జాతీయ అవార్డు గ్రహీత బాలాజీ వరప్రసాద్ ఈచిత్రాన్ని తీర్చిదిద్దారు. బాపట్ల నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి వేగేశన నరేంద్రవర్మ, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, నియోజకవర్గ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ప్రచారం కోసమే అసెంబ్లీలో బాలకృష్ణ ఓవర్‌యాక్షన్: మంత్రి రోజా




**విజయవాడ,సెప్టెంబరు21, ప్రభాతవార్త ప్రతినిధి:** హిందుపురం ఎంఎల్ఎ నందమూరి బాలకృష్ణ అసెంబ్లీ అంటే సినిమా సెట్టింగ్ అనుకుంటున్నారని పర్యాటకశాఖా మంత్రి ఆర్కే రోజా వ్యాఖ్యానించారు.ఆమె అసెంబ్లీ మీడియా పాయింట్ దగ్గర పాత్రికేయ సమావేశంలో ఆమె మాట్లాడుతూ నందమూరి బాలకృష్ణ సభా సంప్రదాయాలు తెలియని వ్యక్తి అన్నారు.ఆయన సినిమా షూటింగ్‌లో పాల్గొనడం అక్కడ పిచ్చిచేష్టలు చేయడం, ఆడపిల్లలు పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నా రన్నారు. తన బావ కళ్లలో ఆనందం చూడటానికే అసెంబ్లీకి ఎప్పుడు రానివాడు వచ్చి బీరాలుచేయాలని చూస్తున్నాడన్నారు. బాలకృష్ణ అసెంబ్లీలో ఓవర్‌యాక్షన్ అంతా పబ్లిసిటి కోసమేనన్నారు. అసెంబ్లీలో స్పీకరు నిజాయితీ,సహనం చూసి రెచ్చిపోయి బాలకృష్ణ వెకిలి వేషాలు వేసాడన్నారు.బాలకృష్ణతో సహా తెలుగుదేశం ఎంఎల్ఏలు తమ వైఖరిని మానుకోవాలన్నారు.స్పీకరు ఏమీ అనరనే ఉద్దేశంతో వారు ఉన్మాదంతో వ్యవహరిస్తే టిడిపి సభ్యులను వదిలేది లేదన్నారు.

తమకు శాసన సభపట్ల గౌరవం ఉంది కాబట్టి తాము టిడిపి సభ్యుల చేష్టలను సహించామన్నారు.ఇక ఇదే రీతిలో కొనసాగితే వదిలిపెట్టేది లేదన్నారు.చంద్రబాబు అవినీతిపై శాసనసభలో బయట పెడతామన్నారు. చంద్రబాబును అరెస్ట్ చేస్తే పత్తా లేకుండా పోయిన టిడిపి నేతలు, ఆయనపై ఏసిబి కోర్టులో విచారణ జరిగితే ఎటు పోయారో తెలియని పరిస్థితి అన్నారు.అటువంటి నేతలు చంద్రబాబుపై అభిమానం లేకపోయిన కలరింగ్ ఇస్తున్నారన్నారు.ఈ నాయకులను లెక్క చేసేది లేదన్నారు.

## వెంకన్నకు శ్రీవిల్లిపూలమాలలు

**తిరుమల,సెప్టెంబరు 21ప్రభాతవార్తప్రతినిధి:** శేషాద్రివాసుడి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో అత్యంత ప్రాధాన్యత ఉన్న గరుడవాహనసేవలో స్వామివారికి శ్రీవిల్లిపుత్తూరులోని గోదాదేవి ధరించిన మాలలను తీసుకువచ్చి అలంకరించడం సాంప్రదాయం.ఈ సంప్రదాయాన్ని అనాదిగా పాటిస్తున్న తమిళనాడులోని శ్రీవిల్లిపుత్తూరు గోదాదేవి ఆలయ అర్చకులు, దేవాదాయశాఖ అధికారులు జాయింట్ కమిషనర్ సెల్లదొరై, ఆలయ ఇఒ ముత్తురాజ,ట్రస్టు బోర్డు సభ్యుడు మనోహరన్ బ్రహ్మోత్సవాల్లో గరుడసేవ ముందురోజు గోదాదేవి ధరించిన పూలమాలలను ,రామచిలుకను తిరుమలకు పంపడం పరిపాటి. గురువారం మధ్యాహ్నం విల్లిపుత్తూరునుంచి తీసుకువచ్చిన పూలమాలలు,రామచిలుకను తిరుమలలోని బేడి ఆంజనేయస్వామి ఆలయంవద్ద పెద్దజియ్యంగారు మఠానికి తీసుకువచ్చారు. ఇక్కడ పెద్దజియ్యర్, చిన్నజియ్యర్ స్వాములు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడినుంచి టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి,ఆలయ అధికారులు స్వయంగా తలపై పెట్టుకుని ఆలయంలోనికి తీసుకెళ్లారు.

వార్త

శత్రువులోని మంచిని, మిత్రుడిలోని చెడును సమదృష్టితో చూడగలవాడు మహాత్ముడు.

-కన్ఫ్యూషియస్

# ప్రజారోగ్యంతో ఎన్నాళ్లీ చెలగాటం?

జనారోగ్యమే జాతి మహాభాగ్యమనే ఆశయ లక్ష్యసాధన కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని, దేశ ప్రజలందరికి వైద్య సేవలు అందుబాటులోకి తెస్తామని పాలకులు ఎంతగా చెప్తున్నా స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఎన్నో లక్షల కోట్ల రూపాయలు వెచ్చించినా, వెచ్చిస్తున్నా ఆశించిన ఫలితాలు చేకూరడం లేదు. ముఖ్యంగా దేశానికి పట్టుగొమ్మలైన గ్రామసీమల్లో ఆరోగ్యవ్యవస్థ పరిస్థితి ఆందోళనకరంగా ఉందని చెప్పొచ్చు. అందరికి వైద్యం అనేది ఇప్పటికీ కనుచూపు మేరలో కన్పించడం లేదు. ఇన్నేళ్ల తర్వాత కూడా దాదాపు నలభైకోట్ల మందికిపైగా అత్యవసర మందులు భారత్‌లో అందుబాటులో లేవని అధికార గణాంకాలే వెల్లడిస్తున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా దేశంలో దిగువ, మధ్యతరగతి ప్రజలు పెట్టే ఖర్చులో దాదాపు డెబ్బైశాతంపైగా మందుల కొనుగోళ్లకే ఖర్చు చేస్తున్నారు. ఇటీవల కాలంలో అరవైఏళ్లు దాటిన వారికి వైద్య ఖర్చు అంచనాకు మించి పెరిగిపోయింది. ఈ మందుల్లో నాసిరకం, నకిలీవి కూడా ప్రజారోగ్యాన్ని పతనంఅంచుకు తీసుకుపోతున్నాయని, దేశంలోదాదాపు ఇరవైఐదువేల రకాలకు పైగా మందులు నమోదై ఉంటే అందుకు రెట్టింపు స్థాయిలో అనధికారికంగా నకిలీ, నాసిరకం మందులు చెలామణి అవుతున్నాయి. భారతదేశంలో నకిలీ మందుల వ్యాపారం విలువ దాదాపు పదిహేనువేల కోట్ల రూపాయలకు పైగా ఉండవచ్చునని అంచనా. ప్రజారోగ్యానికి తూట్లు పొడుస్తున్న ఈ నకిలీ మందులను మార్కెట్లోకి ఒక వ్యూహం ప్రకారం ప్రవేశపెడుతున్నారు. మందుల్లోప్రామాణికత దెబ్బతీయడం వల్ల చోటు చేసుకుంటున్న అనర్థాలు అన్నీఇన్నీకావు. గతంలో ఒకసారి ముంబాయిలోని ఒక ఆస్పత్రిలో మానిటాల్ అనే మెదడువాపునకు వాడే మందులో కల్తీ జరగడంతో ఏకంగా పద్నాలుగు మంది మరణించారు. అప్పట్లో దేశంలో పెద్దఎత్తున నిరసనలు, ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ప్రభుత్వం జస్టిస్ లెంటిన్ కమిషన్‌ను నియమించింది. మంత్రిత్వస్థాయి నుండిదిగువ స్థాయి వరకు ఆరోగ్య ఔషధి విభాగాల్లో లొసుగులను, వైఫల్యాలను, అవినీతిని ఎత్తిచూపుతూ లెంటిన్ తన నివేదికలో స్పష్టంగా పేర్కొన్నారు. ఆ ప్రతిపాదనలు, సిఫారసులను ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదనే చెప్పొచ్చు. నకిలీ మందుల వల్ల జరిగే దుష్ప్రభావాలు అటుంచి జబ్బు తగ్గకపోతే వైద్యుడి వైఫల్యమా? ఉపయోగించిన మందులు కారణమా? అర్థంకాక వైద్యులు మళ్లీ పరీక్షల మీద పరీక్షలు చేయించి ఇతర మందులతో రోగులపై ప్రయోగాలు చేస్తున్నారు. దీంతో ఆరోగ్యంతోపాటు ఆర్థికంగా కూడా కుప్పకూలిపోతున్నారు. అసలు వైద్యం, ఆరోగ్యం విషయంలో ఒక నిర్దిష్టమైన ప్రణాళిక ముందుచూపు లేకపోవడం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. మొన్న కరోనా విజృంభించిన తరుణంలో భారతదేశ ఆరోగ్యవ్యవస్థ ఎంత అస్తవ్యస్తంగా ఉందో బలహీనంగా ఉందో బయటపడింది. మందులు, డాక్టర్లు అటుంచికనీసం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కూడా లేదనే విషయం వెలుగుచూసింది. దాహం వేసినప్పుడు బావి తవ్వుకున్నట్లు కరోనా విజృంభించి వేలాది మందిని అస్వస్థతపాలు చేసిన తర్వాత కానీ పాలకులు కళ్లుతెరువలేదు. దేశవ్యాప్తంగా దారిద్ర్య రేఖకు దిగువనున్న కోట్లాది బడుగు వర్గాల కుటుంబాలకు వైద్యం ఇప్పటికీ అందుబాటులో లేదనే చెప్పొచ్చు. గ్రామాల్లో వచ్చీరాని వైద్యంతో డాక్టర్లుగా చెలామణి అవుతూ మందులు ఇచ్చేవారు కూడా తక్కువ సంఖ్యలో లేరు. కనీసం ఈ మందుల పేర్లు రాయలేనివారు కూడా డాక్టర్ల జాబితాలో చేరిపోతున్నారు. చిన్నచిన్న ఆపరేషన్లు చేయడానికి కూడా వెనుకాడడం లేదు. అర్హతలేని వైద్యులు చేసే ఇలాంటి చికిత్సల్లో కొన్ని సందర్భాల్లో రోగుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. పరిస్థితి అంతకంతకు పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే విషయం. ప్రపంచఆరోగ్య సంస్థ గతంలో విడుదల చేసిన నివేదిక ప్రకారం అల్లోపతి వైద్యంచేసేవారిలో యాభైశాతానికిపైగా ఎటువంటి విద్యార్హతలు లేవని బయటపడింది. అలాగే వైద్యులుగా చెలామణి అవుతున్నవారిలో 18.8శాతం మందికి మాత్రమే అర్హత ఉన్నట్లు వెలుగుచూసింది. అలాగే అల్లోపతితోపాటు హోమియోపతి, ఆయుర్వేదం, యునాని, సిద్ధ, యోగా విధానాల్లో వైద్యులతో కలిపి భారత్‌లో లక్షమంది జనాభాకు కేవలం 80మంది మాత్రమే ఉన్నారు. వారిలో సంబంధిత పట్టా కలిగినవారు లక్షకు 36మంది మాత్రమే. రోగుల నిష్పత్తి ప్రతి వెయ్యిమంది రోగులకు ఒక డాక్టర్ ఉండాలి. కానీ భారత్‌లో లక్షాపద హారు వేల డెబ్బైనాలుగు మందికి ఒక డాక్టరు ఉన్నట్లు అంచనా. యేటా దాదాపు లక్షకుపైగా ఎంబిబిఎస్ పట్టాతో బయటకు వస్తున్నా అధికశాతం ప్రైవేట్ వైద్యకళాశాలలో చదివినవారే. భారీగా పెరిగిన రుసుములు, ఇతర ఖర్చులుపెట్టి డిగ్రీలు పొందినవారు ప్రభుత్వరంగంలో కానీ ముఖ్యంగా గ్రామీణప్రాంతాల్లో పనిచేయడానికి ఇష్టపడడం లేదు. ఏదోరకంగా విదేశాలకువెళ్లి తమ ప్రావీణ్యతను, చదువులను మరింతగా పెంచుకొని అక్కడి ప్రజలకు సేవ చేయడానికి ఆరాటపడుతున్నారు. వైద్యనిపుణులకు ఆ దేశాలు అందించిన సదుపాయాలు, జీతభత్యాలు భారత్‌లో సమకూర్చకపోవడమే ప్రధానకారణం. ఆకోణంలో చర్యలు తీసుకునేందుకు కేంద్రపాలకులు ఒక నిర్దిష్టమైన విధానాన్ని రూపొందించి ఆచరించేదిశగా అడుగులువేయాలి. వాతావరణంలో చోటుచేసుకుంటున్న మార్పులు, కలుషితనీరు, ఆహారంలాంటి సమస్యలు ప్రజారోగ్యాన్ని చుట్టుముట్టి రకరకాలరోగాలతో దాడిచేస్తున్నాయి. భవిష్యత్‌లో అత్యంత క్లిష్టపరిస్థితులు ఏర్పడబోతున్నట్లు వైద్యనిపుణులు అభిప్రాయపడుతున్నారు. పాలకులు గత అనుభవాలతోనైనా పాఠాలునేర్చుకొని ప్రజారోగ్యంఎదుర్కోబోతున్నసవాళ్లకు అనుగుణంగా సమయాత్తంకావాల్సిన తరుణమిది.

ఈ ప్రపంచంలో రోత పుట్టించే దుర్మార్గాలు ఎక్కువగా మాటల మూలంగానే జనిస్తాయి.



బర్క్

నీ తప్పులను, నీ తెలివితక్కువ పనులను నీ ముందు నిదానంగా నివేదించేవాడే నిజమైన స్నేహితుడు.



జాన్ రస్కిన్

# ప్రజావాక్కు

## చేనేతకు పూర్వవైభవం కల్పించాలి

మనపూర్వీకులు ఎక్కువగా ఖాదీ ధరించడానికి మొగ్గుచూపేవారు. అందుకే చేనేత కార్మికుల జీవితాలు మూడు పువ్వులు, ఆరు కాయలుగా సాగిపోయేవి. ఒకనాటి మన జాతిపిత మహాత్ముడి పిలుపుతో అప్పటి ప్రజానీకం ఖాదీ ధరించడాన్ని ఒక హుందాగా, రాజసంగా భావించడమే కాక అది అంచెలంచెల దేశభక్తికి ఒక చిహ్నంగా భావించేవారు. కానీ కాలక్రమేణా అనేక రకాల ఫ్యాషన్ దుస్తులు రంగప్రవేశం చేయడంతో ఖాదీ బట్టలకు ఉన్న ప్రాధాన్యత క్రమక్రమంగా తగ్గుతూ వచ్చింది. దీంతో ఒక్కసారిగా చేనేత కార్మికుల జీవితాలు అస్తవ్యస్తంగా తయారై చివరకు వారిఉనికే ప్రశ్నార్థకంగామారే దౌర్భాగ్య పరిస్థితి దాపురించింది. ఏదిఏమైనాచేనేతరంగానికి తిరిగి పూర్వపు వైభవాన్ని తీసుకువచ్చేలా ప్రయత్నాలు ప్రారంభించాలి.

-బి. మధుసూదనరెడ్డి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

## దసరా కానుక

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులందరికీ ఉదయం అల్పాహారం అందించాలని నిర్ణయించింది. కేంద్ర విద్యాశాఖ ఇటీవల చేసిన సర్వేలో 30శాతానికి పైగా విద్యార్థులు పొద్దున ఏమి తినకుండానే బడులకు వెళ్తున్నారని వెల్లడించింది. చాలాగ్రామాల్లో ప్రజలందరూ ఉదయాన్నే వ్యవసాయ పనుల నిమిత్తం వేకువ జామునే వెళ్తుంటారు. అందువల్ల పాఠశాలలకు వెళ్లే తమ పిల్లలకివండిపెట్టే వీలుండదు. కావునా వారందరూ మధ్యాహ్న భోజనమే తింటున్నారు. ఈ సమస్యను గుర్తించిన ప్రభుత్వం అల్పాహారంపేరుతో వచ్చే దసరాపండగ నుంచి ఈ పథకాన్ని అమలు చేయడానికి జీవో జారీ చేసింది.

-ఎన్.శ్లోకారెడ్డి, హైదరాబాద్

## నిరుత్సాహపరచిన బిల్లు

ఎంతోకాలంగా ఔషధ పరిశ్రమవారు ప్రజారోగ్యరంగ కార్యకర్తలు, దేశ ప్రజలు ఎంతో ఆశగా ఎదురు చూసిన జనవిశ్వాస్ బిల్లు పార్లమెంటులో ఎటువంటి చర్చ లేకుండానే ఆమోదం పొందింది. కాగా ఈ బిల్లు మొత్తం మీద నిరాశనే మిగిల్చిందని చెప్పాలి. గత కొన్నేళ్లుగా 1094నాటి డ్రగ్స్ అండ్ ఫార్మసీ చట్టంలోని అనేక లొసుగుల కారణంగా దేశంలో కల్తీ మందులు, నాసిరకం ఔషధాల తయారీకి దారి తీస్తోంది. ఈ నేపథ్యంలో అటువంటి ప్రవృత్తికి అడ్డుకట్ట వేస్తుందనుకున్న సదరు బిల్లు మొత్తం మీద నిరుత్సాహపరచింది.

-కె.రామారావు, నల్గొండజిల్లా

## ప్రపంచ దృష్టికి కెనడా ఆగడాలు

భారత్‌ను లక్ష్యంగా చేసుకొని కెనడా చేస్తున్న ఆగడాలను మన దేశం ప్రపంచదేశాల దృష్టికి తీసుకువెళ్లాలి. కెనడాలో తలదాచుకుంటూ మనదేశంలో నేరాలకు దిగుతున్న ఖలిస్తానీ మాఫియా ముఠాలకు అడ్డుకట్టవేయాలి. అందుకు కెనడాను దౌత్యపరంగా ఒంటరిని చేయాలి. ఇందుకు ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ప్రత్యేక చొరవ చూపాలి. ఇటీవల కాలంలో ఖలిస్తానీ ఉద్యమకారుల పోకడలు ఆందోళనకరంగా ఉంటున్నాయి. భారతీయ పౌరులు, భారత కార్యాలయాలు, దేవాలయాలను కేంద్రంగా చేసుకొని ఆగడాలు సృష్టిస్తున్నారు. కెనడాలో ఉంటున్న దాదాపు 14 లక్షల మంది భారతీయులు రక్షణ బాధ్యత కెనడా ప్రభుత్వానిదే. కెనడా వెళ్లిన భారతీయుల్లో అధిక శాతం విద్య, ఉపాధికి వెళ్లినవారే. దౌత్యసంబంధాలు మెరుగుపడే వరకు కెనడాలో ఉంటున్న భారతీయులు అప్రమత్తంగా ఉండాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## ప్రాధాన్యత కల్పించాలి

గత దశాబ్దకాలానికిపైగా భారతదేశంలోమహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్‌లను కలి ్పంచాలని ప్రయత్నాలు చేస్తూ చేసిన పోరాటానికి ఎట్టకేలకు కేంద్రప్రభుత్వం ఈబిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి ఆమోదం తెలపడానికి నిర్ణయం తీసుకోవడం హర్షణీయం. ఇక ఈ బిల్లు పార్లమెంట్‌లో పాసయ్యి అది చట్టరూపం దాల్చనుంది. దీనివల్ల అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో మహిళలు పోటీచేయడానికి అవకాశంలభిస్తుంది. తద్వారా వీరుకూడా రాజకీయాల్లో రాణించవచ్చు. మనదేశ రాజకీయాల్లో ఆడవాళ్ల సంఖ్య కాలక్రమేణా తగ్గుతూ వస్తోంది. దీనివల్ల వీరు ఎన్నికల్లో పోటీ చేసి రాజకీయాల్లోకి రాలేకపోతున్నారు. కావునా ఈబిల్లు త్వరగా ఆమోదం పొంది వీలైనంత తొందరగా అమలు చేసే దిశగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలి.

-కె.లిఖిత, కొండాపూర్, జనగామ జిల్లా

## వృద్ధులపై దయ చూపాలి

రాష్ట్రంలో వృద్ధులకు కలిగే ఇబ్బందులు సచివాలయం సిబ్బంది తొలగించాలి. ఒక వృద్ధునికి వయసు 60 సంవత్సరాలు దాటే ఉంది. అయితే అతనికి ఆధార్ కార్డులో 59 సంవత్సరాలు అని ఉంది. అందుకే నీకు వృద్ధాప్యపింఛన్ రాదని సచివాలయం సిబ్బంది, వాలంటీర్ అంటున్నారు. సచివాలయం, వాలంటీర్ల తప్పుకాదు. ఇటువంటి పరిస్థితుల్లో మెడికల్ ఆఫీసర్, తహశీల్దార్‌ల వద్ద వయసు నిర్ధారించే పత్రాలు ఇవ్వాలని ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జి.ఓ.ను జారీ చేసి నకళ్ల పంపాలి.

-ఎస్. శ్రీనివాసరాజు, విజయనగరం జిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఆమోదించినా, మహిళాబిల్లు ఆలస్యమే!

**మహిళా రిజర్వేషన్ల బిల్లు ఆమో దం పొందడంతోనే మహిళల సమస్యలు పరిష్కారమైనట్లు కాదు. అది ఒక డిమాండ్‌ను సాధించుకోవడం మాత్రమే. నేటి భారత అర్థభూస్వామ్య వ్యవస్థలో స్త్రీ విలాస వస్తువుగా, పిల్లలను కనేం దుకు మాత్రమే చూడబడుతున్నది. భారత పవిత్ర రాజ్యాంగంలో స్త్రీ, పురుష సమానత్వం గురించి చెప్పినా అది ఎక్కడా అమలు జరగడం లేదు. అన్నిట్లోనూ వివక్షకు గురవుతున్నారు. పురుషాధి క్యత కొనసాగుతూనే ఉంది. అర్థభూస్వామ్య సంస్కృతి, సామ్రా జ్యవాద విషసంస్కృతి, దోపిడీ పీడనల నుండి బయటపడినప్పు డే స్త్రీ సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. అది నూతన ప్రజా తంత్ర వ్యవస్థ ఏర్పాటు ద్వారానే సాధ్యమవుతుంది. అందుకు మహిళలందరూ ఉద్యమించాలి.**

**బొల్లిముంత సాంబశివరావు**

త్వరలో పార్లమెంటుకు జరగనున్న సాధారణ ఎన్నికల నేపథ్యంలో పార్లమెంట్, అసెంబ్లీల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ మోడీ ప్రభుత్వం పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టింది. బిల్లుపై చర్చ జరుగుతుందని ప్రకటించింది. ఈ బిల్లు ఎన్డీయే ప్రభుత్వానికి మహిళల ఎడల, వారి హక్కుల ఎడల గౌరవానికి నిదర్శనంగా పేర్కొన్నది. ఈ బిల్లు మహిళల కోసమా లేక ఎన్నికల కోసమా అన్నది ప్రజల మనస్సుల్లో ఉన్న అనుమానం. అందుకు ఈ బిల్లు చట్టంగా మారిన వెంటనే అమలుకు నోచుకోకపోవటమే. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు అన్న నినాదం వలస పాలనలోనే ముందుకు వచ్చింది. ఉమెన్స్ ఇండియా అసోసియేషన్, ఆల్ ఇండియా ఉమెన్స్ కాన్ఫరెన్స్, నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఉమెన్ ఇండియా సంఘాలు మహిళల ఓటు హక్కు కోసం డిమాండ్ చేస్తే అదే క్రమంలో కొన్ని సంఘాలు మహిళలకు మాత్రమే కొన్ని సీట్లు ఉండాలని డిమాండ్ చేయగా దాన్ని వ్యతిరేకించాయి. అయినా వలస ప్రభుత్వం 1935లో భారత ప్రభుత్వ చట్టం ప్రొవిన్షియల్ లెజిస్లేచర్లలో 41 రిజర్వు సీట్లు, సెంటర్ లెజిస్లేచర్లలో పరిమిత రిజర్వేషన్లు మహిళలకు కల్పించడం జరిగింది. దీని ద్వారా సంపన్న కుటుంబాలను సంతోషపెట్టి వారి మద్దతు పొందటం కోసం వలస పాలకుల నిర్ణయంగా ఉంది. వీటిలో సంపన్న కుటుంబాల మహిళలే సభ్యులుగా ఉంటారు. అధికార మార్పిడికి ముందు తర్వాత కూడా మహిళలకు చట్టసభల్లో ప్రత్యేకంగా రిజర్వేషన్లు కల్పించాలని ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ డిమాండ్ చేసింది. నిరంతరం విప్లవ పార్టీలు, వామపక్ష పార్టీలు మహిళా రిజర్వేషన్ల గురించి డిమాండ్ చేస్తూనే ఉన్నాయి. 2022 ప్రపంచ ఆర్థిక ఫోరం నివేదిక ప్రకారం ప్రపంచంలోని లింగ సమానత్వ సూచిలో భారతదేశం 146 దేశాల్లో 135వ స్థానంలో ఉంది. ఇందుకు నాలుగు ప్రధానాంశాలను పేర్కొన్నది. ఆర్థిక భాగస్వామ్యంలో 143వ స్థానంలో, రాజకీయ సాధికారిత అధికారంలో 48వ స్థానం, విద్యాభ్యాసంలో 107వస్థానంలో, వైద్యరంగంలో 146వ స్థానంలో ఉంది. స్త్రీ, పురుష సమానత్వంలోని పొరుగు దేశాలైన బంగ్లాదేశ్, నేపాల్ భారతదేశం కన్నా ముందు ఉన్నాయి. భారతదేశంలో లోక్‌సభ స్థానాలు 543. ప్రస్తుతం లోక్‌సభలో 81మంది, రాజ్యసభలో 29 మంది మహిళా సభ్యులు ఉన్నారు. అన్ని రాష్ట్రాల అసెంబ్లీలో మహిళా ఎమ్మెల్యేలు ఎనిమిది శాతంలోపు ఉన్నారు. 2022 లెక్కల ప్రకారం అమెరికా, ఐరోపా, సహారా ఎడారికి దక్షిణాన ఉండే సబ్ సహారా ఆఫ్రికా ప్రాంతాల్లో జాతీయ పార్లమెంట్‌లో, ప్రపంచ సగటు 26.2 శాతం కన్నా మహిళలు ఎక్కువ ఉన్నారు. నేపాల్‌లో 34 శాతం, బంగ్లాదేశ్ 21 శాతం, పాకిస్థాన్ 20 శాతం, భూటాన్‌లో 17 శాతంతో మహిళా ప్రాతినిధ్యంలో భారతదేశం కన్నా మెరుగ్గా ఉన్నాయి. భారతదేశం జనాభాలో 48 శాతం ఉంటే పార్లమెంట్‌లో వారి శాతం 11కాగా, 52శాతం ఉన్న పురుషుల ప్రాతినిధ్యం 89శాతంగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా జాతీయ పార్లమెంట్‌లో మహిళల ప్రాతినిధ్య విషయంలో 1998లో భారతదేశం 95వ స్థానంలో ఉండగా, 2021 నాటికి 148స్థానానికి దిగజారింది. మార్గరెట్ అల్వా నేతృత్వంలోని కమిటీ 1988లో




మహిళా హక్కుల కోసం నివేదిక రూపొందించింది. అందులో అందరికీ ఒకే చట్టం, మహిళల ఆస్తులు, చట్టసభల్లో సీట్లు, లింగ నిర్ధారణ, వరకట్న వేధింపులు వంటి 353 సూచనలు ఉన్నాయి. భారత రాజ్యాంగంలోని 73,73 చట్టాల సవరణ ద్వారా గ్రామ పంచాయతీలు, పట్టణ స్థానిక సంస్థల మున్సిపల్ కార్పొరేషన్లలో మూడవ వంతు సీట్లు కేటాయింపులు జరిగాయి. మహిళా సంఘాలు, ప్రజాతంత్ర వాదులు, కమ్యూనిస్టులు మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని నిరంతరం ఆందోళన చేస్తూనే ఉన్నారు. ఈ క్రమంలో 1996లో భారత పార్లమెంట్‌లో ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టబడింది. ఈ బిల్లును ప్రతిపక్షాలు వ్యతిరేకించాయి. ఆర్థికంగా వెనుకబడిన కులాలకు వారి జనాభాను బట్టి సబ్ కోటా ఉండాలని డిమాండ్ చేశాయి. ఫలితంగా బిల్లు ఆమోదం పొందలేదు. 1998, 1999లో కూడా రాజ్యాంగ సవరణ ద్వారా లోక్‌సభలో మహిళలకు మూడింట ఒకవంతు సీట్లు కేటాయించాలనే ఉద్దేశంతో బిల్లులు ప్రవేశపెట్టబడ్డాయి. 108వ రాజ్యాంగ సవరణ బిల్లులో పార్లమెంట్, అసెంబ్లీలో మూడవంతు సీట్లు మహిళలకు కేటాయించాలని, షెడ్యూల్ కులాలు, తెగలకు కేటాయించిన రిజర్వు స్థానాల్లో కూడా ఆవర్గాలకు చెందిన మహిళలకు మూడవ వంతు సీట్లు కేటాయించాలని ఆ బిల్లులో పేర్కొన్నారు. 2010లో యూపిఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లును రాజ్యసభ ఆమోదించింది. పార్లమెంట్‌లో వ్యతిరేకత వ్యక్తం కావడంతో బిల్లు ఆమోదం పొందలేదు. 2014 సాధారణ ఎన్నికల సందర్భంగా బిజెపి నాయకత్వాన ఏర్పడిన ఎన్డీయే కూటమి తన ఎన్నికల ప్రణాళికలో పార్లమెంట్, అసెంబ్లీల్లో మహిళలకు రిజర్వేషన్లు 33 శాతం నుంచి 50 శాతంగా ప్రకటించింది. మోడీ ప్రభుత్వం గత తొమ్మిది సంవత్సరాలకుపైగా ఎందరు డిమాండ్ చేసినా మహిళా రిజర్వేషన్ బిల్లు గురించి నోరు మెదపలేదు. కొద్ది రోజుల క్రితం జరిగిన పార్లమెట్ సమావేశాల్లో బిల్లు గురించిన ఊసేలేదు. సమావేశాలు ముగిసిన తర్వాత హఠాత్తుగా ప్రత్యేక పార్లమెంట్ సమావేశం జరిపి మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టడానికి కారణమేమిటి? 1996లో ప్రారంభమైన మహిళా రిజర్వేషన్ ప్రక్రియ 27 సంవత్సరాల తర్వాత పార్లమెంట్ ఆమోదం పొందడం పాలకుల చిత్తశుద్ధిని ప్రశ్నిస్తున్నది. బిల్లులో మైనార్టీలకు, ఒబిసిలకు ప్రత్యేక రిజర్వేషన్లు లేకపోవడంతో ప్రతిపక్షాలు విమర్శించాయి. బిజెపి, కాంగ్రెస్ పార్టీలు మహిళా బిల్లును తమతమ ఖాతాల్లో వేసుకుని లబ్ధిపొందడానికి పోటీపడ్డాయి. బిల్లు ఆమోదం పొందినా వెంటనే అమలు సాధ్యం కాదని ప్రభుత్వం ప్రకటించింది. ఎన్నికలు అయిన తర్వాతే బిల్లు అమలు ఎప్పటి నుంచి ఎలా అమలు జరిగేది ప్రకటిస్తామని చెప్పింది. అవసరమైతే బిల్లులో మార్పులు చేస్తామని పేర్కొంది. ఈ నిర్ణయం ఆందోళనకరమైంది. ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఎన్డీయే కూటమి రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేస్తుందన్న నమ్మకం లేదు. వ్యవసాయ మూడు చట్టాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించినా, దొడ్డిదారిన ఆచరణలో పెడుతున్నది. మహిళా రిజర్వేషన్ల బిల్లు ఆమోదం పొందడంతోనే మహిళల సమస్యలు పరిష్కారమైనట్లు కాదు. అది ఒక డిమాండ్‌ను సాధించుకోవడం మాత్రమే. నేటి భారత అర్థభూస్వామ్య వ్యవస్థలో స్త్రీ విలాస వస్తువుగా, పిల్లలను కనేందుకు మాత్రమే చూడబడుతున్నది. భారత పవిత్ర రాజ్యాంగంలో స్త్రీ, పురుష సమానత్వం గురించి చెప్పినా అది ఎక్కడా అమలు జరగడం లేదు. అన్నిట్లోనూ వివక్షకు గురవుతున్నారు. పురుషాధిక్యత కొనసాగుతూనే ఉంది. అర్థభూస్వామ్య సంస్కృతి, సామ్రాజ్యవాద విషసంస్కృతి, దోపిడీ పీడనల నుండి బయటపడినప్పుడే స్త్రీ సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. అది నూతన ప్రజాతంత్ర వ్యవస్థ ఏర్పాటు ద్వారానే సాధ్యమవుతుంది. అందుకు మహిళలందరూ ఉద్యమించాలి. ●

# షాపింగ్ మాల్స్‌తో చిరువ్యాపారుల బతుకులు వెలవెల

**డాక్టర్ కోలాహలం రామ్‌కిశోర్**

ఇటీవలకాలంలో మహానగరాలతోపాటు జిల్లాస్థాయి పట్టణాలలో కూడా షాపింగ్ మాల్స్ అనేకం వివిధ బ్రాంచీలతో విస్తరిస్తున్నాయి. దీనికితోడు ఇంటర్నెట్ సర్వీస్‌ల విస్తరణ పెరగడంతో బహుళజాతి సంస్థలు రంగప్రవేశం చేశాయి. ఇవి ప్రపంచవ్యాప్తంగా ఆన్‌లైన్‌లో వినియోగదారుల అవసరాలు తీర్చడానికి రీటైల్ రంగంలో అడుగుపెట్టాయి. క్రమంగా నానాటికీ విస్తరిస్తూ లక్షల మిలియన్ చదరపు అడుగులతో ఈ షాపింగ్ మాల్స్ పెద్ద, పెద్ద అడుగులతో విస్తరిస్తున్నాయి. దేశవ్యాప్తంగా షాపింగ్ మాల్స్‌కు ఎనలేని డిమాండ్ పెరుగుతుంది. వీటి పెరుగుదలకు అడ్వర్‌టైజ్‌మెంట్ సంస్థల యాడ్స్, హోర్డింగ్‌లు, టివి ప్రకటనలు, వివిధ సామాజిక మాధ్యమాల్లో వచ్చే ఆన్‌లైన్ వ్యాపార ప్రకటనలు ఇతోధికంగా తోడ్పడుతున్నాయి. మనదేశంలో రోజురోజుకు పెరుగుతున్న జనాభాకు తగ్గట్టుగా ఈ షాపింగ్ మాల్స్ కల్చర్ కూడా బాగా పెరుగుతుంది. వీటిని ఏర్పాటు చేయడానికి జాతీయ, అంతర్జాతీయసంస్థలు పోటీలు పడుతున్నాయి. 2027నాటికి మనదేశంలో ఏడు మెట్రోనగరాల్లో షాపింగ్ మాల్స్‌కు డిమాండ్ 43 శాతం వరకు పెరిగే అవకాశం ఉన్నదని జోన్స్‌లాంగ్ లా సేల్ (జెఎల్‌ఎల్) ఇండియా తాజాగా వెల్లడించింది. ప్రస్తుతం ఢిల్లీ, ముంబాయి, పూణె, బెంగళూరు, కోల్‌కతా, చెన్నై, హైదరాబాద్ నగరాల్లో ప్రస్తుతం 89 మిలియన్ల చదరపు అడుగుల విస్తీర్ణంలో షాపింగ్ మాల్స్ ఉన్నాయి. వచ్చే ఐదేళ్లలో కొత్తగా మరో 38 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో షాపింగ్ మాల్స్ అందుబాటులోకి రానున్నాయి. వీటిలో దేశరాజధాని ఢిల్లీ నేషనల్ క్యాపిటల్ రీజియన్‌లోనే 28 మిలియన్ల చదరపు అడుగుల విస్తీర్ణంలో షాపింగ్ మాల్స్ ప్రస్తుతం అందుబాటులో ఉంది. కాగా 2027 నాటికి కొత్తగా మరో 11.6 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో మాల్స్ రాబోతున్నాయని పేర్కొంది. అలాగే బెంగళూరులో 4.97 మిలియన్ చదరపు అడుగులు, చెన్నైలో 6.23 చదరపు అడుగులు, హైదరాబాద్‌లో 5.48 మిలియన్ చదరపు అడుగులు, కోల్‌కతాలో 2.98 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో మాల్స్ రాబోతున్నాయని పేర్కొంది. అలాగే ఆర్థిక రాజధాని ముంబైలో 2.5 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో షాపింగ్ మాల్స్ రానున్నాయి. అలాగే పూణేలో కూడా 2.32 మిగిలిన చదరపు అడుగుల్లో ఏర్పాటు చేయబోతున్నారు. ఇలా దేశీయ రిటైల్‌రంగం దినదినాభివృద్ధిని నమోదు చేసుకుంటూ ముఖ్యంగా కస్టమర్లకు నూతన షాపింగ్ అనుభవం కల్పించడానికి యజమానులు ప్రత్యేకదృష్టిని సారిస్తున్నారని జెఎల్‌ఎల్ పేర్కొన్నారు. అయితే పాశ్చాత్యీకరణ, నగరీకరణ విస్తరణతో ఈ షాపింగ్ మాల్స్‌సంఖ్య విపరీతంగా పెరుగుతున్నాయి. మొదట్లో మహానగరాల్లో కార్పొరేట్ నగర పరిధిలో స్థాపించబడి సమాజంలో ఆర్థికంగా, ఉన్నతవర్గాల ప్రజలకు మాత్రమైన అందుబాటులో ఉండేవి. క్రమంగా ఇవి ఎగువ, దిగువ, మధ్యతరగతి ప్రజలను కూడా విపరీతంగా ఆకర్షిస్తున్నాయి. ఇక్కడ దాదాపు దొరకని వస్తువు లేదు. అన్ని రకాల వస్తువులు, గృహసామాగ్రి, పరికరాలు, పండ్లు, కూరగాయలు, పాల ఉత్పత్తులు, కిరాణం సామాగ్రి ఒకే చోట ప్యాకింగ్ చేసిలభిస్తున్నాయి. ఎసి, రంగురంగు దీపాల వెలుగులో ఆకర్షణీయంగా పరిసరాలు ఉంటాయి. క్యాష్‌క్రెడిట్, డెబిట్‌కార్డులతో వస్తువులు కొనుగోలు చేయవచ్చు. ఆన్‌లైన్ యాప్‌ల ద్వారా పేమెంట్ చేయవచ్చు. ఒకే వస్తువు అనేక రంగుల్లో, సైజుల్లో, వివిధ మోడల్స్‌లో వివిధ బ్రాండ్ కంపెనీల ఉత్పత్తులు విరివిగా దొరుకుతాయి. ప్రతి వస్తువుపై నిర్ణీతధర ఉంటుంది. కొన్నింటిపై డిస్కౌంట్‌లు కంపెనీలు ప్రకటించేవి పరిమితకాలానికి లభిస్తాయి. ధరలవిషయంలో వినియోగదారుడి బేరసారాలకు అవకాశం లేదు. ఒక వస్తువు కొనడానికి పోయిన వినియోగదారులు షాపింగ్ మాల్ మాయాజాలంలో చిక్కుకొని ఏదోఒకవస్తువును తనకు ప్రస్తుతం అవసరం లేకున్నా భవిష్యత్తులో అవసరంరాబోతుందా అన్నభ్రమలోపడి కొనేస్తాడు. ఒకప్పుడు షాపుయజమానితో వినియోగదారునికి మానవసంబంధాలు ఉండేవి. పరస్పర నమ్మకం, రుణసౌకర్యం ఉండేవి. పల్లెల నుండి పట్టణాల ఇరతరాష్ట్రాలలో పలుపేర్లతో పిలవబడే వ్యాపారులు ఉండేవారు. వారు తరతరాలుగా ఒకే కులం వారు వ్యాపారాలు చేసేవారు. కొద్దిపాటి లాభాలతో నాణ్యమైన సరుకును అమ్మేవారు. వ్యాపారికి, వినియోగదారునికి శాశ్వతమానవ సంబంధాల బంధం ఉండేది. ఈషాపింగ్ మాల్స్‌వల్ల ఆన్‌లైన్ కొనుగోళ్ల వల్ల మనదేశంలో సంప్రదాయబద్ధంగా తమ దుకాణాలకు కిరాయిలుచెల్లించి వ్యాపారంచేసుకొనే కోట్లాది మంది పేద, మధ్యతరగతి, చిన్న కిరాణం వ్యాపారులు నష్టపోతున్నారు. వారిపై ఆధారపడిన చిరుఉద్యోగులు ఎకౌంటెంట్లు గుమస్తాలు, ఇతర చిన్నపాటి ఉద్యోగులు ఇప్పుడు వ్యాపారాలు లేక వీధినపడ్డారు. ఈ జిఎస్టీ వంటి పన్నుల విధానంకూడా జిల్లా, మండల, గ్రామాలలో ఉండే చిరు వ్యాపారులను బాగా కృంగదీ సింది. కొనుగోళ్లు బాగాదెబ్బతిన్నాయి. షాపులకిరాయి పెరిగింది. గుమస్తాల కనీస వేతనాలు కూడా వ్యాపారులకు భారమైంది. దానితో నలుగురు గుమస్తాలతో నడిచేషాపులు ఒకరితో సరిపెట్టుకునే స్థితివచ్చింది. ఇలా ఎన్నోకోట్ల మందిని, వారి కుటుంబాలను పోషించిన వ్యాపారసంస్థలు ఈ విదేశీ, స్వదేశీ షాపింగ్ మాల్స్‌ల విస్తరణ పెను తుఫాన్ హోరులో కొట్టుకుపోతున్నాయి. మనదేశ ఆర్థిక వ్యవస్థకు మూలమైన ఈ సంప్రదాయ వ్యాపారులను కాపాడే బాధ్యత కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలపై ఉంది. ●



# రైతుల జీవితాలతో ఆటలాడొద్దు!

**డా.యం.సురేష్ బాబు**

ఉమ్మడి అనంతపురం జిల్లాలో గత రెండు రోజుల్లో ముగ్గురు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. గత జనవరి నెల నుండి సుమారు 76 మంది రైతులు అప్పుల ఊబిలో చిక్కి, బలవన్మరణాలకు పాల్పడ్డారు. లక్షలలో రైతులు అప్పుల ఊబిలో చిక్కుకొని సతమతమవుతున్నారు. వ్యవసాయం దండగ అని భావించి పొలాలను బీడుపెట్టి కూలీ పనులకు, బేల్దార్ పనులకు వెళ్తున్నారు. ఆలస్యమైన వర్షాలు, అలాగే తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా నిరాశకు గురయ్యారు. దీనివల్ల రైతు ఆత్మహత్యలు చోటు చేసుకుంటున్నాయి. రైతు ఆత్మహత్యలు పత్తి, వేరుశనగ, వరి వంటి కొన్ని నిర్దిష్ట పంటలకు లేదా కొన్ని ప్రాంతాలకు మాత్రమే పరిమితం కాదు. అన్ని జిల్లాల్లో వ్యాపించి, అన్ని రకాల పంటలు పండించే రైతులు ఏదో ఒక ఆర్థిక ఇబ్బంది కారణం చేత ఆత్మహత్య చేసుకుంటున్నారు. రైతులు, రైతుకూలీల ఆత్మహత్యలు ఎక్కువగా ఉన్న రాష్ట్రాల జాబితాలో మహారాష్ట్ర 4064 బలవన్మరణాలతో మొదటిస్థానంలో ఉంది. ఈ జాబితాలో 1065 ఆత్మహత్యలతో ఆంధ్రప్రదేశ్ మూడో స్థానంలో, 889 ఆత్మహత్యలతో తెలంగాణ నాలుగోస్థానంలో ఉన్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లో వందలాది మంది రైతుల ఆత్మహత్యలు నమోదయ్యాయి. రైతు చనిపోతే రూ.7 లక్షలు అన్న జగన్ సర్కారు బతికి ఉండగా ఎందుకు పట్టించుకోరు? గత కొన్నేళ్లుగా తెలుగు రాష్ట్రాల్లో రైతుల ఆత్మహత్యలు అధికంగా ఉంటున్నాయి. వాటిని నివారించేందుకే తెలంగాణలో 2018లో కెసిఆర్ ప్రభుత్వం రైతు బంధు పథకం ప్రవేశపెట్టింది. 2019లో ఆంధ్రప్రదేశ్ రైతు భరోసా పథకం ప్రవేశపెట్టింది. ప్రభుత్వ చర్యల కారణంగా గత యేడాది రైతుల ఆత్మహత్యలు తగ్గాయని తెలంగాణ మంత్రులు చెబుతున్నా వాస్తవ పరిస్థితి వేరుగా ఉంది. రైతుబంధు, బీమా పథకాలు, సాగునీటి ప్రాజెక్టులు సకాలంలో పూర్తి చేయడం, సకాలంలో విత్తనాల సరఫరా, మద్దతు ధరకే పంటలను కొనుగోలు చేయడం, వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించని కారణంగా రైతుల ఆత్మహత్యలు తగ్గాయి. ఆంధ్రప్రదేశ్‌లోరైతులకు ప్రతికూల పరిస్థితి కొనసాగుతోంది. గత నాలుగు సంవత్సరాలుగా సూక్ష్మ బిందు సేద్యానికి, డ్రిప్, స్ప్రింక్లర్, మల్చింగ్ షీట్ ఇతర ఉపకరణాలకు నయాపైసా కేటాయించలేదు. లక్ష లోపు రుణాలకు వడ్డీ మాఫీ చేశారు. దీనికితోడు కేంద్రం ప్రవేశపెట్టిన రైతు వ్యతిరేక పథకాలకు మద్దతు తెలుపుతున్నారు. వ్యవసాయ బోర్లకు మీటర్లు



బిగిస్తున్నారు. భూమి లేని కౌలు రైతులకు, ఆదివాసీ ప్రాంతాల రైతులకు రైతుబంధు, రైతుబీమా అమలు కావడం లేదు. మహిళా రైతులను రైతులుగా గుర్తించడం లేదు. కౌలురైతులు, పోడు రైతులను గుర్తించి వారికి రైతుబంధు, రైతుభరోసా ఇవ్వగలిగి, బీమా పథకం వర్తింపచేస్తే రైతు ఆత్మహత్యలు మరింత తగ్గుతాయని ప్రజాసంఘాలు అభిప్రాయపడుతున్నాయి. వ్యవసాయ కూలీలకు సమగ్ర సాంఘిక సంక్షేమ పథకం అమలు చేయాలి. ఈ కుటుంబాలకు కూడా బీమా పథకం అమలు చేయాలి. నూతన ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందాలంటే వ్యవసాయ రంగం మూలాధారం. వ్యవసాయరంగంలో పరిశోధనలు, అభివృద్ధిలో పెట్టుబడులు పెంచడం, వ్యవసాయవిస్తరణకు ఆ వ్యవస్థ బలోపేతం చేయడం, పండించిన పంటకు మద్దతు ధర కల్పించడం, నిల్వసామర్థ్యం పెంచడం వంటి చర్యలు తీసుకోవాలి. రైతుకు మెరుగైన జీవితం గడపడానికి అవసరమైన ద్రవ్యాన్ని ఇచ్చేది గిట్టుబాటు ధర కానీ మార్కెట్లో ధరలు పడిపోయి రైతుతీవ్రంగా నష్టపోయే పరిస్థితుల్లో ప్రభుత్వం రైతులకు కొంత సహాయం లేదా వెసులుబాటు కల్పించే నిమిత్తం మద్దతు ధరను ప్రకటిస్తుంది. ఇది గిట్టుబాటు ధరకాదు. ప్రజలకు ఆహారాన్ని అందించడానికి రైతులు శ్రమపడుతున్నారు. రైతు శ్రమను, కష్టాన్ని ప్రభుత్వం, సమాజం గుర్తించాలి. వ్యవసాయం రైతుకు గిట్టుబాటు కావాలి. అభివృద్ధి చెందిన దేశాలు వ్యవసాయరంగానికి పెద్దఎత్తున ప్రోత్సాహకాలు, సబ్సిడీలు ఇస్తున్నాయి. దేశంలో అన్ని రకాలుగా వనరులు పుష్కలంగా ఉన్నప్పటికీ రైతులు అష్టకష్టాలు పడుతున్న వారిని అన్ని రంగాల్లోనూ సంపూర్ణంగా ఆదుకోవడానికి ప్రభుత్వ విధానాలు, చట్టాలు సవరణలు చేయాల్సిన అవసరం ఉంది. సాగు వ్యయం భారీగా పెరిగింది. పోషకాహార ఆధారిత సబ్సిడీపథకం ప్రవేశపెట్టిన తర్వాత ఎరువుల ధరలు క్రమంగా పెరుగుతున్నాయి. గత యేడాది కాలంలో డిఎపి ఎరువుల ధర రెండింతలు పెరిగింది. అంతేకాకుండా గత ఐదేళ్లలో విత్తనాల ధరలు వందశాతం పెరిగాయి. వర్షాధార ప్రాంతాల్లో రైతులు మునిగిపోతున్న బోర్‌వెల్‌ల కోసం పెద్దమొత్తంలో ఖర్చు చేశారు. అన్ని పంటల సాగు ఖర్చు పెరగడం, నాన్-రిమ్యునరేటివ్ ధరలు, నిలకడలేని పంట విధానాలు, ఉత్పత్తి పద్ధతులు, వర్షాధార ప్రాంతాల్లో పత్తి, ఇతర వాణిజ్య పంటల మోనో-క్రాపింగ్ ఆధారపడడం, సంస్థాగత రుణం వంటి రైతులకు మద్దతు వ్యవస్థలు లేకపోవడం, కౌలు రైతులకు గుర్తింపు లేకపోవడంతో రైతులు నానా కష్టాలు పడుతున్నారు. ప్రభుత్వం తక్షణ చర్యగా కనీసం గత మూడేళ్లలో పంటనష్టపోయిన రైతులందరినీ గుర్తించి, కౌలు రైతులను కలుపుకుని ఎకరాకు కనీసం రూ.15వేలు పరిహారం అందించాలి. ప్రభుత్వం వెంటనే పంటనష్టాన్ని అంచనా వేసి ఎలాంటి జాప్యం లేకుండా అందచేయాలి. ●

# తీవ్రవాదులకు స్వర్గధామంగా కెనడా



భారత విదేశాంగ శాఖ ధ్వజం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:** ఖలిస్థానీ అంశంపై కెనడా వ్యవహరిస్తున్న తీరును భారత్ మరోసారి తీవ్రంగా తప్పుబట్టింది. ఆ దేశం తీవ్రవాదులు, అతి వాదు లకు స్వర్గధామంగా మారిందని ధ్వజ మెత్తింది. ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు నెలకొన్న వేళ కేంద్ర విదేశాంగ శాఖ అధికారి ప్రతినిధి అరిందమ్ బాగ్చి ఈ వ్యవహారంపై మీడి యాతో మాట్లాడారు. ఖలిస్థానీ సానుభూతిపరుడు హార్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్య వెనుక భారత్ హస్తం ఉండవచ్చని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో చేసిన ఆరోపణలు, రాజకీయ ప్రేరేపితమేనని దుయ్య బట్టారు. ఇక భద్రతాపరమైన పరిస్థితుల కారణంగానే కెనడియన్లకు వీసా సర్వీసులను నిలిపివేసినట్లు ధృవీకరించారు. భారత్‌పై కెనడా చేసిన ఆరోపణలు రాజకీయ ప్రేరేపితమేనని అనిపిస్తోంది. హార్‌దీప్ సింగ్ నిజ్జర్ ఘటన గురించి ఆ దేశం ఎలాంటి అధికారిక సమాచారం ఇవ్వలేదు. కానీ కెనడా గడ్డపై జరుగుతున్న నేరపూరిత కార్యకలాపాలు, వ్యతిరేక శక్తులకు సంబంధించి అన్ని ఆధారాలను ఆ దేశానికి ఇచ్చాం. గత కొన్నేళ్లుగా దాదాపు 20,25 మంది వ్యక్తులను మనదేశానికి అప్పగించాలని కెనడాను కోరాం. అయితే అటువైపు నుంచి ఎలాంటి స్పందనా లేదు. మన డిమాండ్లపై కెనడా ఎలాంటి చర్యలు చేపట్ట లేదు. ఆ దేశం వ్యవస్థీకృత నేరాలకు అడ్డాగా మారుతోంది. తీవ్రవాదులు, అతివాదులకు స్వర్గధామంగా ఉంటోంది. అంతర్జాతీయంగా పోతున్న పరువు గురించి కెనడా ఆలోచించుకోవాలి అని బాగ్చి దుయ్యబట్టారు. ఆ దేశంలో మన హైకమిషన్లు, కాన్సు లేట్లను లక్ష్యంగా చేసుకుని బెదిరింపులు పెరుగుతున్నాయి. ఈ పరిణామాలు సాధారణ కార్య కలాపాలకు ఆటంకం కలి గిస్తున్నాయి. భద్రతా పరమైన ఉద్రిక్తతల కార ణంగానే కెనడియన్ల వీసా దరఖాస్తులను ప్రక్రియలను హైకమిషన్లు, కాన్సులేట్లు పూర్తిచేయ లేకపోతున్నాయి. అందుకే అన్ని రకాల వీసాల జారీలను నిలిపివేశాం. ఇతర దేశాల నుంచి దరఖాస్తులు చేసుకునే కెనడియన్లకు కూడా వీసాలు ఇవ్వలేం. కెనడియన్లు భారత్‌కు రాకుండా అడ్డుకోవాలనేది మా విధానం కాదు. సరైన వీసాలతో వారు ఎప్పుడైనా ఇండియాకు రావచ్చు. కానీ ఆ దేశంలోని పరిస్థితులు మన హైకమిషన్ కార్యకలాపాలకు ఆటంకం కలిగిస్తున్నాయి అని బాగ్చి వివరించారు. కెనడాలో ఉన్న మన దౌత్యవేత్తల కంటే భారత్‌లో ఆ దేశ దౌత్యవేత్తల సంఖ్య చాలా ఎక్కువ. ఈ విషయంలో ఇరు దేశాల మధ్య సమానత్వం ఉండాలి. అంతేగాక భారత అంతర్గత వ్యవహారాల్లో కెనడా దౌత్య వేత్తలు జోక్యం చేసుకుం టున్నారు. కెనడా తమ దౌత్య సిబ్బందిని తగ్గించు కోవాల్సిన అవసరం ఉం ది. ఇక మనదేశంలో ఉన్న విదేశీ దౌత్యవేత్తలకు పూర్తి భద్రత కల్పి స్తున్నాం. కెనడా కూడా మన దౌత్య వేత్తల భద్రత పట్ల అంతే నిబద్ధతతో ఉండాలని మేం కోరు తున్నాం అని బాగ్చి వెల్లడించారు. ఇక ట్రూడో ఆరోపణ లను ప్రధాని దృష్టికి తీసుకెళ్లా మని, ఆయన తోసి పుచ్చారన్నా రు. కెనడాలోని భారత పౌరు లకు అడ్వైజరీ జారీ చేశామన్నారు.

# చర్చించే ధైర్యం మాకుంది! చైనా సరిహద్దు వివాదంపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:** చైనా నుంచి ఎదురవుతున్న సరిహద్దు సవాళ్లపై పార్లమెంటులో చర్చకు నరేంద్ర మోదీ ప్రభుత్వం నిరాకరిస్తోందంటూ ప్రతిపక్షాలు ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం కొనసాగుతున్న పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ఈ అంశం మరోసారి తెరపైకి వచ్చింది. అంతరిక్ష రంగంలో భారత విజయాలపై రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ లోక్‌సభలో చర్చను ప్రారంభించగా ఈ క్రమంలోనే కాంగ్రెస్ ఎంపి అధీర్ రంజన్ చౌదరి కల్పించుకుని చైనాతో సరిహద్దు ప్రతిష్టంభనను ప్రస్తావించారు. దీనిపై కేంద్రమంత్రి స్పందిస్తూ చైనాతో సరిహద్దు వివాదంపై చర్చించే ధైర్యం తమకు ఉందని వ్యాఖ్యానించారు. చంద్రయాన్ 3 సహా భారత్ సాధించిన ఆయా అంతరిక్ష విజ యాలపై కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ లోక్‌సభలో చర్చను ప్రారంభించారు. దేశ సరిహద్దు భద్రత, దేశ సరిహద్దుల రక్షణలో సైన్స్ పాత్రను ప్రస్తావించారు. ఈ సందర్భంలో లోక్‌సభలో విపక్ష నేత అధీర్ రంజన్ చౌదరి జోక్యం చేసుకుంటూ చైనాతో సరిహద్దు వివాదాన్ని లేవ నెత్తారు. ఈ అంశంపై పార్లమెంటులో చర్చించాలని డిమాండ్ చేశారు. దీనికి రాజ్‌నాథ్ సింగ్ స్పందిస్తూ నాకు ధైర్యం ఉంది. చర్చించేందుకు నేను సిద్ధంగా ఉన్నాను అని స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా 2020లో గల్వాన్ ఘర్షణ అనంతరం భారత్, చైనాల ఉద్రిక్త పరిస్థితులు తలెత్తిన విషయం తెలిసిందే. ఇరుదేశాల సైనిక అధికారుల మధ్య పలు దఫాల చర్చలతో సరిహద్దుల్లోని కొన్నిచోట్ల వివాద పరిష్కారాలు జరిగాయి. అయితే ఇప్పటికీ అటు దారు ప్రాంతాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నట్లు ఇటీవల విదేశీ వ్యవహారాలమంత్రి జైశంకర్ వెల్లడించారు.

# కొత్త పార్లమెంట్ భవనం వద్ద మెరిసిన తమన్నా

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:** సినీనటి తమన్నా నూతన పార్లమెంట్ భవనాన్ని సందర్శించారు. తనకు అందిన ఆహ్వానం మేరకు పార్లమెంట్ కొత్త భవనానికి విచ్చేసిన ఈ జైలర్ నటి ఎర్రరంగు చీరలో మెరిశారు. ఆమె పార్లమెంట్ భవనం వద్దకు రాగానే అక్కడ ఉన్న మీడియా ప్రతినిధులు ఆమెను పలకరించారు. ఈ సందర్భంగా తమన్నా మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ బిల్లు లోక్‌సభలో ఆమోదం పొందడం శుభపరిణామమన్నారు. ఈ చారిత్రక బిల్లును తీసుకొచ్చిన మోడీ సర్కార్‌పై ప్రశంసలు కురిపించారు. తాజా రిజర్వేషన్ల బిల్లుతో మహిళలకు మరింత సాధికారత లభిస్తుందని ఈ బిల్లు సామాన్యులు సైతం రాజకీయాల్లో చేరేలా స్ఫూర్తి నిస్తుందని వ్యాఖ్యానించారు. తమన్నాతో పాటు మరో నటి దివ్యాదత్తా కూడా ఉన్నారు. మరోవైపు నూతన పార్లమెంట్ భవనంలో సభా కార్యకలాపాలు మొదలైన తర్వాత బాలీవుడ్ నటి కంగనా రనౌత్ ప్రత్యేక సెషన్‌కు హాజరైన విషయం తెలిసిందే. అలాగే సినీతారలు షెహ్‌నాజ్ గిల్, భూమి పెడ్నేకర్ నిన్న పార్లమెంట్ భవనం వదనదకు విచ్చేసి కేంద్రం తీసుకొచ్చిన మహిళా రిజర్వేషన్ బిల్లుపై ప్రశంసలు కురిపించారు. ఈ బిల్లు ఓ కీలక ముందడుగు అని మహిళలకు హక్కులు, సమానత్వం కల్పిస్తే తల్లిదండ్రులు కూడా ఆడపిల్లలకు అండగా ఉంటారన్నారు. తద్వారా దేశంలో చాలా మార్పులు వస్తాయని షెహ్‌నాజ్ గిల్ అన్నారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన మహిళా రిజర్వేషన్ల బిల్లు గురువారం రాజ్యసభ ముందుకొచ్చింది. కేంద్ర



## మహిళా బిల్లుపై వార్షం

న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ఈ బిల్లు ఎగువ సభలో ప్రవేశపెట్టారు. అనంతరం సభ్యులు దీనిపై చర్చ చేపట్టారు. ఇప్పటికే ఈ బిల్లు లోక్‌సభలో ఆమోదం పొందిన విషయం తెలిసిందే. రాజ్యసభలోనూ చర్చ పూర్తయిన అనంతరం ఓటింగ్‌ప్రక్రియ చేపట్టి బిల్లులను ఆమోదించనున్నాయి. అయితే ఉభయ సభల్లో ఈ బిల్లు ఆమోదం పొందినపనపటికీ దీని అమలు మాత్రం 2029 తర్వాతేనని ఇప్పటికే కేంద్రం స్పష్టం చేసింది. 2024 ఎన్నికలు కాగానే జనగణన, డీలిమిటేషన్ ప్రక్రియలు చేపట్టి సాధ్యమైనంత త్వరగా చేపడతామని కేంద్రం చెబుతోంది. అయితే ఈ బిల్లును అమలులో ఆలస్యం చేయడం ద్వారా మహిళల్ని మోడీ సర్కార్ తప్పుదోవ పట్టిస్తోందంటూ పలు విపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి.

# జనవరిలో పాకిస్థాన్ ఎన్నికలు:వెల్లడించిన ఆ దేశం ఎన్నికల సంఘం



**ఇస్లామాబాద్, సెప్టెంబరు 21:** పాకిస్థాన్‌లో సాధారణ ఎన్నికల నిర్వహణపై ఆ దేశ ఎన్నికల సంఘం క్లారిటీ ఇచ్చింది. వచ్చే యేడాది చివరి వారంలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు ప్రకటించింది. తమ దేశంలో నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించిన పనులను సమీక్షించామని, డీలిమిటేషన్ చేసిన నియోజకవర్గాల తొలి జాబితాను సెప్టెంబర్ 27న ప్రచురించనున్నట్లు పిఇసి తెలిపింది. అభ్యంతరాలు, సలహాను స్వీకరించిన అనంతరం నవంబర్ 30న తుది జాబితాను జారీ చేయనున్నట్లు వెల్లడించింది. పాకిస్తాన్‌లో ప్రస్తుతం ఆపద్ధర్మ ప్రభుత్వం కొనసాగుతున్న విషయం తెలిసిందే. పాకిస్థాన్ జాతీయ అసెంబ్లీ ఆగస్టు 9న ముందస్తుగా రద్దు కావడంతో 90 రోజుల్లోగా ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. అయితే గత ప్రభుత్వ పదవీకాలం పూర్తవడానికి కొద్దిరోజులముందే జనాభా లెక్కలు పూర్తి చేసి కొత్త నియోజకవర్గాలను ఏర్పాటు చేశాకే ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించారు.

నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ పూర్తి కావడానికి దాదాపు నాలుగు నెలల సమయం పట్టే అవకాశం ఉన్నందున 90 రోజుల్లోగా జరగాల్సిన ఈ ఎన్నికలు నిర్ణీత గడువు కన్నా మరింత ఆలస్యం కావచ్చునే చర్చ జరిగింది. మార్చి, ఏప్రిల్‌లలో ఇంటింటికీ తిరిగి సేకరించిన జనాభా లెక్కలకు ఇప్పటికే ఆమోదం లభించింది.

# కేంద్ర ప్రభుత్వం నుంచి స్మార్ట్‌ఫోన్లకు 'అలర్ట్ మెసేజ్'

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:** చాలా మంది స్మార్ట్‌ఫోన్ యూజర్లకు ఎమర్జెన్సీ అలర్ట్ పేరుతో ఒక మెసేజ్ వస్తుంది. పెద్ద సౌండ్‌తో ఒక ఫ్లాష్ మెసేజ్ వస్తోంది. ఎమర్జెన్సీ అలర్ట్ సర్వ్ పేరుతో వస్తున్న ఈ మెసేజ్ చూసి చాలా మంది స్మార్ట్‌ఫోన్ యూజర్లు ఆందోళన పడుతున్నారు. జులై 20, ఆగస్టు 17వ తేదీల్లో కొంతమంది స్మార్ట్‌ఫోన్ యూజర్లకు ఈ మెసేజ్ రాగా, ఇప్పుడు మళ్లీ వస్తోంది. ఈ మెసేజ్ ఎవరు పంపారనేది తెలియక స్మార్ట్‌ఫోన్ యూజర్లు గందరగోళానికి గురవుతున్నారు. కానీ ఈ మెసేజ్ గురించి తాజాగా అసలు విషయం బయటపడింది. కేంద్ర ప్రభుత్వమే ఈ మెసేజ్ పంపిస్తుంది. భూకంపాలు, వరదల సమయంలో ప్రజలను అప్రమత్తం చేసేందుకుగాను టెస్టింగ్‌లో భాగంగా ఇలా మెసేజ్‌లు పంపుతున్నారు. జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ ఆధ్వర్యంలో ఎమర్జెన్సీ అలర్ట్‌ను కేంద్ర ప్రభుత్వం ఇటీవల రూపొందించింది. ఇది పనిచేస్తుందా? లేదా అనేది తెలుసుకునేందుకు పరీక్షించేందుకు ఇలా మెసేజ్‌లు పంపిస్తున్నారు. ఎమర్జెన్సీ అలర్ట్ సిస్టమ్‌ను టెస్టింగ్ చేసేందుకు ఈ మెసేజ్ పంపుతున్నామని, దీనిని పట్టించరుకోవద్దని మెసేజ్‌లో ఉంది. వరదలు, భూకంపాల సమయంలో అలర్ట్ చేసేందుకు ఈ వ్యవస్థ ఉపయోగపడుతుందని రాసి ఉంది. జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ దీనిని రూపొందించిందని ఆ మెసేజ్‌లో ఉంది. కొంతమందికి దీని గురించి తెలియక ఎమర్జెన్సీ అలర్ట్ అని రాగానే భయపడుతున్నారు. తమ ఫోన్‌కు ఏదో అయిందని ఆందోళనకు గురవుతున్నారు. కానీ ఆ తర్వాత అసలు విషయం తెలయడంతో ఊపిరిపీల్చుకుంటున్నారు. దేశవ్యాప్తంగా దశలవారీగా కేంద్ర ప్రభుత్వం ఎమర్జెన్సీ అలర్ట్ వ్యవస్థను టెస్టింగ్ చేస్తోంది. అందులో భాగంగా గురువారం ఉదయం కొంతమందికి మెసేజ్‌లు వచ్చాయి.

# హిందువులు కెనడాను వీడండి వేర్పాటువాది బెదిరింపు



**ఒట్టావా,సెప్టెంబరు 21:** కెనడా- భారత్‌ల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేల నిషేధిత సంస్థలకు చెందిన నేతల బెదిరింపు ప్రకటనలు ఆందోళనకు గురి చేస్తున్నాయి. తాజాగా న్యూయార్క్ కేంద్రంగా పనిచేస్తున్న సిక్కు వేర్పాటువాది గుర్‌పత్వంత్ సింగ్ పన్నూ సంచలన వ్యాఖ్యలు చేశాడు. కెనడాలో నివసిస్తున్న హిందువులు దేశం విడిచి వెళ్లిపోవాలని వార్నింగ్ ఇవ్వడం కలకలం రేపుతోంది. 'కెనడా వ్యతిరేక చర్యలకు పాల్పడుతోన్న కొంతమంది ఇండో-హిందువులు కెనడా పట్ల నిబద్ధతను చాటడం లేదు. కెనడా నుంచి ఆర్థిక ప్రయోజనాలు పొందుతున్నప్పటికీ, భారత్‌కు మద్దతు పలుకుతున్నారు. ఏ దేశ ప్రయోజనాలు, రక్షణ కోసం ఆసక్తి చూపుతున్నారో అటువంటి వారు తిరిగి భాతర్‌కు వెళ్లాలి' అని గురుపత్వంతన పన్నూ చెబుతున్నట్లు ఓ విడియో వైరల్‌గా మారింది. హార్‌దీప్‌సింగ్ నిజ్జర్ మృతిని కొందరు వేడుక చేసుకున్నారని ఆరోపించిన అతడు, ఖలిస్థానీ వ్యతిరేక శక్తులకు కెనడాలో చోటు లేదన్నాడు. ఇలా పన్నూ బెదిరింపులపై కెనడాలో హిందూ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. సిఖ్ ఫర్ జస్టిస్ అనే వేర్పాటువాద సంస్థను భారత్ 2019లోనే నిషేధించింది. 2007లో ఈ సంస్థను స్థాపించగా, వ్యవస్థాపకుల్లో గురుపత్వంతన సింగ్ పన్నూ కూడా ఒకడు. చట్టవ్యతిరేక కార్యకలాపాల చట్టం కింద భారత్ ప్రభుత్వం అతడిని 2020లో ఉగ్రవాదిగా ప్రకటించింది. తాజాగా కెనడాలో జరుగుతోన్న పరిణామాలపై పన్నూ సందించాడు., కెనడా ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఇండో-కెనడియన్ హిందువులు వ్యవహరిస్తున్నారని ఆరోపించిన అతడు, అటువంటి వారు తిరిగి భారత్ వెళ్లిపోవాలని బెదిరించాడు. కెనడా ప్రధాని జస్టిన్ ట్రుడో వ్యాఖ్యలతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొన్న వేళ, హిందువులపై బెదిరింపులకు పాల్పడడంపై అధికార పార్టీ సభ్యులే తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భావప్రకటనా స్వేచ్ఛ పేరుతో దేశంలోని హిందువులను లక్ష్యంగా చేసుకోవడంపై అధికారపార్టీ చట్టసభ సభ్యుడు చంద్రఆర్య విస్మయం వ్యక్తంచేశారు.

# సొమ్ముల ప్రలోభాలతోనే చట్టసభల్లోకి కోటీశ్వరులు

## అవినీతి వ్యతిరేక ప్రచారంలో అరుణాచల్ సిఎం పెమా ఖండూ

**ఇటానగర్, సెప్టెంబరు 21:** ఎన్నికల్లో సొమ్ముల సంస్కృతిని వీడాలని అరుణాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి పెమాఖండూ ప్రజలకు విజ్ఞప్తిచేసారు. ఎన్నికల్లో సొమ్ములు ఎరవేసే ఓటుబ్యాంకు రాజకీయాలపై తాను రాష్ట్రంలో విస్తృతప్రచారం నిర్వహిస్తున్నట్లు పెమా ఖండు చెపుతూ ప్రజలు తన ప్రజారంలో కలిసిరావాలని ఆయన కోరారు. రాష్ట్రంలోని దిగువ శుభాన్‌శ్రీ జిల్లాలోని యాచులిలో జరిగిన బహిరంగసభలో ఆయన మాట్లాడుతూ పనితీరు ఆధారంగానే నాయకులను ఎన్నుకోవాలని, డబ్బులతో కాదని, సొమ్ము సంస్కృతిని వీడాలని అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిభకలిగిన పనితీరు మెండుగా ఉన్నవారికే పట్టం కట్టాలని కోరారు. అరుణాచల్‌ప్రదేశ్ ఎన్నికలు వచ్చే ఏడాదిజరగనున్నాయి. అవినీతిపై మనం తరచూ ఫిర్యాదులుచేస్తుంటామని,అ యితే అవినీతి ఎక్కడప్రారంభం అవుతున్నదనేది మాత్రం ఆలోచించడంలేదని, ఓటరు తన ఓటుహక్కును డబ్బుకు అమ్ముడుపోయిన చోటనే అవినీతి ప్రారంభం అవుతున్నదని ఆయన గుర్తుచేసారు. దురదృష్టం కొద్దీ మన రాష్ట్రంలో సొమ్ములు విరజమ్మినవారే ఎన్నికవుతూ వస్తున్నారని అన్నారు. ఈ వ్యవస్థను ఇకపై నిలిపివేయాలని ఆయన కోరారు.

# ఇక మేము ఆయుధాలివ్వం.. ఉక్రెయిన్‌కు షాకిచ్చిన పోలండ్!

**కీవ్, సెప్టెంబరు 21:** ఉక్రెయిన్‌కు పొరుగు దేశం పోలాండ్ దిమ్మతిరిగే షాకిచ్చింది. ధాన్యం వివాదం ముదిరితే, తాము భవిష్యత్తులో ఉక్రెయిన్‌కు ఎటువంటి ఆయుధాలను సరఫరా చేయలేమని తేల్చి చెప్పింది. ఈ విషయాన్ని పోలాండ్ ప్రధాని మతౌజ్ మోరవియోకి సోషల్ మీడియాలో ప్రకటించారు. ఉక్రెయిన్ ఓ పక్క రష్యాపై ఎదురుదాడులను మెల్లగా పెంచుతున్న సమయంలో పోలాండ్ ప్రకటన దానికి భారీ షాక్‌గా మారింది. రష్యా యుద్ధం ప్రకటించిన నాటి నుంచి చాలా దేశాలు భయపడుతున్న సమయంలో కూడా ఉక్రెయిన్‌కు బలమైన మద్దతుదారుగా పోలాండ్ నిలిచింది. ఉక్రెయిన్‌కు ఆయుధాలు సరఫరా చేయడానికి మిగిలున్న అతి తక్కువ మార్గాల్లో పోలాండ్ ఒకటి. నాటో నుంచి ఇక్కడికి తరలించిన ఆయుధాలను రైలు, రోడ్డు మార్గాల్లో ఉక్రెయిన్‌కు చేరుస్తున్నారు. దీంతో పాటు పోలాండ్ కూడా సొంతంగా కొన్ని ఆయుధాలను ఉక్రెయిన్‌కు అందిస్తోంది. ఈ యేడాది ప్రారంభంలో ఉక్రెయిన్ నుంచి ధాన్యం దిగుమతులపై ఐరోపా సమాఖ్య నిషేధాన్ని విధించింది. ఎందుకంటే చౌకగా లభించే ఉక్రెయిన్ ధాన్యం స్థానిక మార్కెట్లలోకి వస్తే స్థానిక రైతుల ఉపాధి దెబ్బతింటుందనే భయాలు ఈయూ దేశాల్లో ఉన్నాయి. కానీ గత వారం ఐరోపా సమాఖ్య ఈ నిషేధాన్ని ఎత్తివేయాలని నిర్ణయించింది. దీనిని పోలాండ్, హంగేరీ, స్లోవేకియా దేశాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. తాము ఎట్టి పరిస్థితుల్లో ఉక్రెయిన్ ధాన్యాన్ని తమ దేశంలోకి రానీయబోమని చెప్పారు. మరోవైపు ఈ మూడు దేశాలపై ఉక్రెయిన్ నుంచి తీవ్ర నిరసన ఎదురైంది. అంతేకాకుండా, ఈ మూడు దేశాలపై దావాలు కూడా దాఖలయ్యాయి. ధాన్యం వివాదంపై ఐక్యరాజ్యసమితిలో జెలెన్‌స్కీ మాట్లాడుతూ ఈ దేశాలను పరుషపదాలతో విమర్శించారు. ఓ దశలో రష్యాకు సాయం చేస్తున్నాయని ఆరోపించారు. 'రాజకీయంగా సాయం చేస్తున్నట్లు కనిపించినా, ధాన్యం నుంచి లబ్ధి పొందాలని చూస్తున్నారు. వారు సొంతంగానే తమ పాత్ర పోషిస్తున్నట్లు కనిపిస్తున్నా, మాస్కోలోని వారి కోసం అసలు వేదికను సిద్ధం చేస్తున్నారు' అని ఎద్దేవా చేశారు. జెలెన్‌స్కీ పరుషంగా మాట్లాడడంపై పోలాండ్ తక్షణమే స్పందించింది. ఆయన వ్యాఖ్యలను ఖండించింది. అంతేకాకుండా ఉక్రెయిన్ దౌత్యవేత్తకు సమన్లు జారీచేసి నిరసన తెలిపింది. మరోవైపు పోలాండ్ ప్రధాని మతౌజ్ మోరవియోకి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, 'ఉక్రెయిన్ ధాన్యం దిగుమతుల కోసం స్థానిక మార్కెట్‌ను అస్థిర పర్చలేను. కానీ మా రవాణా మార్గాలను ఉపయోగించుకొని ఆ దేశం ఎగుమతులు చేసుకోవడానికి అడ్డం చెప్పం. అలాగని ఆ ఖర్చును మేము భరించబోం. అవసరమైతే వాటి ద్వారా ఆదాయం సంపాదిస్తాం. అంతేకాదు మేము ఉక్రెయిన్‌కు ఇక ఆయుధాలు ఇవ్వబోం. మమ్మల్ని మేము అత్యాధునిక ఆయుధాలతో బలోపేతం చేసుకోవడంపై దృష్టిపెడతాము' అని వివరించారు. దీంతో పాటు ఉక్రెయిన్ ఒలిగార్క్‌లు అక్కడి ధాన్యాన్ని పోలిష్ మార్కెట్, స్థానిక రైతుల పరిస్థితులను పట్టించుకోకుండా తమ దేశంలోకి డంప్ చేస్తున్నారని ఆరోపించారు. నల్ల సముద్రం ధాన్యం డీల్‌ను రద్దు చేసుకొని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ విసిరిన



పాచిక పారింది. ఇది ఉక్రెయిన్ మిత్రపక్షాల మధ్య బంధం బీటలు వారేట్లు చేసింది. వాస్తవానికి పుతిన్‌కు ఒకప్పటి సోవియట్‌లోని భాగమైన తూర్పు ఐరోపాప దేశాల మార్కెట్లపై మంచి అవగాహన ఉంది. దీంతో ఉక్రెయిన్ ధాన్యాన్ని నల్లసముద్రం వైపు ఎక్కువగా రానీయకపోతే, అది భూమార్గంలో పోలాండ్ సహా ఇతర దేశాలవైపు వెళ్లాల్సి ఉంటుంది. అప్పుడు ఆయా దేశాల స్థానిక రైతులు గగ్గోలు పెట్టడం మొదలైతే, అక్కడి ప్రభుత్వాలపై ఒత్తిడి పెరుగుతుందన్నది పుతిన్ వ్యూహం. తాజా పరిణామాలు మాస్కోకు కలిసొచ్చే అవకాశం ఉంది.

# కెనడాలో మరో ఖలిస్థానీ సానుభూతిపరుడి హత్య



**టొరంటో, సెప్టెంబరు 21:** ఖలిస్థానీ అంశంలో భారత్, కెనడా మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ మరో ఘటన చోటుచేసుకుంది. కెనడాలో మరో ఖలిస్థానీ సానుభూతిపరుడు హత్యకు గురైనట్లు తెలుస్తోంది. విన్నిపెగ్‌లో బుధవారం ప్రత్యర్థి గ్యాంగ్ జరిపిన దాడిలో గ్యాంగ్‌స్టర్ సుఖ్‌దోల్ సింగ్ అలియాస్ సుఖా దునెకే మరణించినట్లు నిఘా వర్గాల నుంచి సమాచారం. అయితే దీనిపై అధికారిక ప్రకటనేదీ వెలువడలేదు. కాగా ఈ హత్య తమ పనేనని లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ సామాజిక మాధ్యమాల్లో ప్రకటించుకుంది. పంజాబ్‌లోని మోఘా జిల్లాలో దేవిందర్ బంబిహా గ్యాంగ్‌కు చెందిన సుఖా దునెకేపై భారత్‌లో పలు క్రిమినల్ కేసులున్నాయి. 2017లో అతడు నకిలీ ధ్రువ పత్రాలతో కెనడాకు పారిపోయినట్లు సమాచారం. అక్కడకు వెళ్లిన తర్వాత కెనడా కేంద్రంగా పనిచేస్తున్న గ్యాంగ్‌స్టర్ అర్ష్‌దీప్ సింగ్ ముఠాలో చేరినట్లు నిఘా వర్గాల సమాచారం. ఖలిస్థానీ ఉద్యమంలో సుఖా కీలకంగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. పంజాబ్‌కు చెందిన దాదాపు 30 గ్యాంగ్‌స్టర్లు ప్రస్తుతం భారత్‌లో కేసుల నుంచి తప్పించుకునేందుకు వివిధ దేశాలకు పారిపోయినట్లు నిఘా వర్గాల సమాచారం. వీరు తప్పుడు ప్రయాణ పత్రాలతో లేదా దేశ సరిహద్దులు దాటి నేపాల్ మీదుగా ఇతర దేశాలకు వెళ్లి అక్కడ అక్రమంగా ఆశ్రయం పొందుతున్నట్లు తెలుస్తోంది. వీరిలో 8 మంది కెనడాలో ఉన్నట్లు తెలిసింది. అందులో ఒకడైన సుఖా తాజాగా కాల్పుల్లో మరణించినట్లు వార్తలు వస్తున్నాయి. అయితే హార్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్య కేసులో భారత్, కెనడా మధ్య వివాదం రాజుకున్న వేళ ఈ ఘటన చోటు చేసుకోవడం విశేషం. ఖలిస్థాన్ టైగర్ ఫోర్స్ అధినేత అయిన నిజ్జర్ ఈ యేడాది జూన్‌లో కెనడాలో హత్యకు గురయ్యాడు. బ్రిటిష్ కొలంబియాలోని సర్రే ప్రాంతంలో ఓ గురుద్వారా వెలుపల దుండగులు అతడిని కాల్చి చంపారు.

# జి20కోసం వచ్చి ప్రెసిడెన్షియల్ సూట్‌ను తిరస్కరించిన ట్రూడో!

**టొరంటో, సెప్టెంబరు 21:** జి20 సదస్సులో భాగంగా భారత్‌కు వచ్చిన కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రెసిడెన్షియల్ సూట్‌లో ఉండేందుకు నిరాకరించినట్లు తెలుస్తోంది. దీనిపై అప్పట్లో భారత నిఘా వర్గాలు ఆందోళన వ్యక్తం చేసినట్లు సమాచారం. జి20 సదస్సులో పాల్గొనేందుకు ప్రపంచ దేశాలకు చెందిన అధినేతలు భారత్‌కు వచ్చిన విషయం విదితమే. ఈ సందర్భంగా కెనడా ప్రధాని కోసం భారత ప్రభుత్వం ఢిల్లీలోని 'ది లలిత్' హోటల్‌లో ప్రెసిడెన్షియల్ సూట్‌ను బుక్ చేసింది. కానీ ఆయన అందులో ఉండేందుకు నిరాకరించారు. దానికి బదులుగా సాధారణ గదిలో బస చేశారని ప్రెసిడెన్షియల్ సూట్ భద్రతను పర్యవేక్షించిన ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు. జి20 సదస్సు అతిథుల కోసం ఢిల్లీలోని 30 ప్రముఖ హోటళ్లలో గదులను ఏర్పాటు చేసిన విషయం విదితమే. ముఖ్యంగా దేశాధ్యక్షులు, ప్రధానుల కోసం భద్రతా వర్గాల సూచనల మేరకు ప్రెసిడెన్షియల్ సూట్‌లను సిద్ధం చేశారు. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఐటిసి మౌర్య షెరటాన్‌లో, చైనా ప్రధాని లీ చియాంగ్ తాజ్ ప్యాలెస్‌లో బస చేశారు. సదస్సు ముగిని తర్వాత కూడా కెనడా ప్రధాని ఆలస్యంగా స్వదేశానికి బయల్దేరిన విషయం విదితమే. సెప్టెంబరు 10న భారత్ నుంచి బయల్దేరాల్సి ఉండగా, విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో భారత ప్రభుత్వం కెనడా ప్రధాని కోసం ఎయిరిండియా వన్‌ను ఆఫర్ చేసింది. అయితే కెనడా బృందం మాత్రం దీనిని తిరస్కరించి, తమ విమానంలో తిరిగి వెళ్లేందుకు మొగ్గు చూపింది. భారత్-కెనడా మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతల నేపథ్యంలో భారత పౌరులకు కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన హెచ్చరికలను కెనడా తోసిపుచ్చింది. అన్ని దేశాల ప్రజలకు కెనడా సురక్షితమైందని ఆ దేశ ప్రజా భద్రతా వ్యవహారాల మంత్రి డిమినిక్ లెబ్లాంక్ అన్నారు. కెనడాలో పర్యటించే, నివసించే భారతీయులకు కేంద్ర ప్రభుత్వం హెచ్చరికలు జారీచేసింది. కెనడాలో కొన్ని చోట్ల భారత వ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్న దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సూచించింది. అంతకుముందు కెనడా ప్రభుత్వం కూడా భారత్‌లో పర్యటిస్తున్న తమ దేశ పౌరులు జాగ్రత్తగా ఉండాలని సూచించింది.



# రాజ్యసభ, కౌన్సిళ్లలో మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలి

## మహిళా రిజర్వేషన్ బిల్లుపై చర్చలో విజయసాయి రెడ్డి విజ్ఞప్తి

**విశాఖపట్నం, సెప్టెంబర్ 21 , ప్రభాతవార్త ప్రతినిధి** రాజ్యసభ, రాష్ట్రాల శాసన మండళ్లలో కూడా మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించాలని వైఎస్సార్సీపి సభ్యులు వి.విజయసాయి రెడ్డి ప్రభుత్వానికి విజఞప్తి చేశారు. రాజ్యసభలో గురువారం మహిళా రిజర్వేషన్ బిల్లుపై జరిగిన చర్చలో పాల్గొంటూ సీఎం జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వంలోని ఈ బిల్లుకు విస్పష్టంగా మద్దతు తెలుపుతోందన్నారు. లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు ఉద్దేశించిన ఈ బిల్లు రాజ్యసభ, రాష్ట్రాల శాసన మండల్లలో మహిళల రిజర్వేషన్ ను విస్మరించడం తగదని అన్నారు. రాజ్యసభ, శాసన మండలిల్లో సభ్యులు తమ టర్మ్ పూర్తికాగానే రిటైర్‌అవుతుంటారని, అందువల్ల రెండేళ్లకు ఒకసారి ఖాళీలు ఏర్పడుతుంటాయన్నారు. కాబట్టి రాజ్యసభ, శాసన మండలిల్లో కూడా మహిళలకు రిజర్వేషన్లు కల్పించేందుకు రాజ్యాంగంలో ఆర్టికల్ 80,171 లను సవరించాలని నాయ్యశాఖ మంత్రికి విజఞప్తి చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం మాదిరిగానే చరిత్రలో మహిళాల ఔనత్యాన్ని చాటి చెప్పేలా సెప్టెంబర్ మాసాన్ని చారిత్రక మహిళా మాసంగా జరుపుకునేలా ప్రకటించాలని ఆయన విజఞప్తి చేశారు. ఏపీలో మహిళలకు 50శాతానికి మించే రిజరే వ్షన్స్ ఉన్నాయనాన న్రు. రాష్ట్రంలో 13 జిల్లాపరిషత్ చైర్మన్ పదవుల్లో ఏడుంటిని మహిళలకు, 26 వైస్‌చైర్మన్‌పోస్టులకు 15 పోస్టులను మహిళలకు, మున్సిఫల్ కార్పొరేషన్స్‌లో 36మేయర్ , డిప్యూటీ మేయర్ పోస్టులలో 50 శాతం అంటే 18 పోస్టుల్లో మహిళల నియామకం జరిగిందన్నారు. 671 మున్సిపల్ కార్పొరేషన్ , వార్డు సభ్యుల పదవుల్లో 53.8శాతం మహిళలకే చైర్‌పర్సన్‌లుగా ఎన్నికయ్యారన్నారు. గ్రామ సర్పంచుల్లో 57శాతం, ఎపీటీసీలలో 54శాతం,మండల అధ్యక్షుల్లో 53శాతం , జెడ్‌పీటీసీలలో 53శాత ం మహిళ సభ్యులే ఉన్నారని ఆయన వివరించారు. అలాగే, వార్డు, గ్రామ వాలంటీర్లు లలో 53 శాతం, వార్డు, గ్రామ సచివాలయ అధికార్లులో 51శాతం మంది మహిళలే ఉన్నారని ఆయన తెలిపారు.



# రూ.10వేలు లంచంతో పట్టుబడిన టాంగెడ్కో ఇంజనీరు


**కోయంబత్తూరు, సెప్టెంబరు 21:** విజిలెన్స్, అవినీతినిరోధక డైరెక్టరేట్ అధికారులు గురువారం 10వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా టాంగెడ్కో ఇంజనీరును వలపన్ని పట్టుకున్నారు. తన ఇంటికి త్రీఫేస్ కనెక్షన్ ఇచ్చేందుకుగాను జూనియర్ ఇంజనీరు బాలకృష్ణన్ 40 వేల రూపాయలు లంచం డిమాండ్‌చేసారని, అడ్వాన్సుగా పదివేల రూపాయలు ఇవ్వాలని పట్టుబట్టినట్లు ఫిర్యాది ఆర్ కృష్ణకుమార్ తెలిపాడు. భారీ ఎత్తున లంచం సొమ్ము చెల్లించుకునే స్తోమతలేక అవినీతి నిరోధక శాఖను ఆశ్రయించాడు. దీనితో విజిలెన్స్ ఎసిబి అధికారులు చాకచక్యంగా వలపన్ని ఇంజనీరును పట్టుకున్నారు. చెన్నైలోని బీసెంట్‌నగర్ కార్యాలయంలోనే పదివేలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్నట్లు ఎసిబి అధికారులు వెల్లడించారు. అడయార్‌లో కొత్తగా నిర్మించుకున్న ఇంటికి కనెక్షన్‌కోసం వెళితే 40వేల డిమాండ్‌చేసారని, ముందు పదివేల అడ్వాన్సును బలవంతంచేయడంతో విధిలేక ఎసిబి అధికారులను ఆశ్రయించాడు.

# భారతీయ వైద్య విద్యార్థులు ఇకపై విదేశాల్లోనూ ప్రాక్టీస్!



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:** భారతీయ వైద్య విద్యార్థులు ఇకపై విదేశాల్లో కూడా ప్రాక్టీసప్ చేయొచ్చని కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఈ మేరకు వరల్డ్ ఫెడరేషన్ ఫర్ మెడిల్ ఎడ్యుకేషన్ (డబ్ల్యూఎఫ్ఎంఇ) నుంచి జాతీయ వైద్య మండలి (ఎన్ఎంసి) వచ్చే 10 యేళ్ల కాలానికి గుర్తింపు లభించినట్లు ఒక ప్రకటనలో తెలిపింది. దీంతో భారత్‌లో వైద్య విద్య అభ్యసించిన వారు అమెరికా, కెనడా, ఆస్ట్రేలియాతో పాటు న్యూజిలాండ్‌లలో పీజీ కోర్సుల్లో చేరడంతో పాటు ప్రాక్టీస్ చేయొచ్చని వెల్లడించింది. 2024 నుంచి భారతీయ వైద్య విద్యార్థులు విదేశాల్లో విద్య, ప్రాక్టీస్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో ఉన్న రాబోయే పదేళ్లలో ఏర్పాటయ్యే వైద్య కళాశాలలు డబ్ల్యూఎఫ్ఎంఇ గుర్తింపు పొందుతాయని కేంద్ర వైద్య, ఆరోగ్యశాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. ప్రస్తుతం దేశంలో 706 వైద్య కళాశాలలు ఉన్న విషయం విదితమే. 'ఈ వెసులుబాటుతో భారతీయ వైద్య కళాశాలలకు, నిపుణులకు అంతర్జాతీయంగా గుర్తింపు లభిస్తుంది. విదేశాల్లోని వైద్య విద్యాసంస్థలకు భారత్‌లోని కళాశాల మధ్య సంబంధాలు మెరుగుపడతాయి. వైద్య విద్యలో సరికొత్త ఆవిష్కరణలకు ఇది తోడ్పాటునందిస్తుంది. భారత్‌లో అందించే వైద్య విద్య అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉందనేందుకు డబ్ల్యూఎఫ్ఎంఇ గుర్తింపు నిదర్శనం. దీని వల్ల భారతీయ వైద్య విద్యార్థులు ప్రపంచంలో ఎక్కడైనా తమ కెరీర్‌ను కొనసాగించవచ్చు. అంతేకాకుండా విదేశీ విద్యార్థులను భారత వైద్య కళాశాలలు ఆకర్షిస్తాయి' అని ఎన్ఎంసి ప్రతినిధి డాక్టర్ యోగేందర్ మాలిక్ తెలిపారు.

## డిసెంబర్ 31 నాటికి ఫైనల్ ఆర్వోఆర్ పూర్తి చేసేలా చర్యలు చేపట్టండి : సిసిఎల్ఏ సాయిప్రసాద్



ప్రభాతవార్త–ఏలూరు : ఈ ఏడాది డిసెంబర్ 31 నాటికి ఫైనల్ ఆర్వోఆర్ పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని భూ పరిపాలన ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్ అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. గురువారం విజయవాడ సిసిఎల్ఏ కార్యాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్ లు, జాయింట్ కలెక్టర్లతో రీ సర్వే కి సంబంధించిన అంశాల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా భూ పరిపాలన ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి ఏలూరు జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ వె. ప్రసన్నవెంకటేష్, జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూ పరిపాలన ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ డిసెంబర్ 31 నాటికి రీ సర్వే పూర్తి చేసి సరిహద్దు రాళ్లు ఏర్పాటు చేసి భూహక్కు పత్రాలను కూడా పంపిణీ గావించి ఫైనల్ ఆర్వోఆర్ పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని, రాష్ట్ర ప్రభుత్వం భూ హక్కు పత్రాల పంపిణీ కి సంబంధించి ప్రత్యేక దృష్టి సారించిందని అందుకుగాను శనివారం నాటికి ఫేస్– 2 కింద పెండింగ్ లో ఉన్న భూ హక్కు పత్రాలు పంపిణీ చేసే విధంగా చర్యలు చేపట్టాలని భూ పరిపాలన ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్ అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ఫేస్– 2 కింద పెండింగ్ లో ఉన్న భూహక్కు పత్రాలు త్వరితగతిన పంపిణీ పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ భూ పరిపాలన ప్రధాన కార్యదర్శి వారికి వివరించారు.



# పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత : కమిషనర్ వెంకటకృష్ణ పిలుపు



ప్రభాతవార్త–ఏలూరు : పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని భావితరాలకు ఆహ్లాదకరమైన ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని అందించేందుకు కృషి చేయాలని ఏలూరు నగరపాలక సంస్థ కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ హితవు పలికారు. గురువారం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో గురువారం స్వచ్ఛత సేవ కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఇండియన్ స్వచ్ఛత లీగ్ నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా కమిషనర్ వెంకటకృష్ణ మాట్లాడుతూ ప్రజలు పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అప్పుడే సాధ్యమైనంత మేర రోగాల నిర్మూలనకు కృషి చేయవచ్చని చెప్పారు. మనం నివసించే పరిసరాలు అపరిశుభ్ర వాతావరణంలో ఉంటే సీజనల్ వ్యాధులు వేగంగా ప్రభలే అవకాశం ఉందన్నారు. రానున్న రోజుల్లో వీటివల్ల ప్రజలు అనారోగ్యం పాలై ఇబ్బందులు ఎదుర్కొంటారని, అందువల్ల ప్రజలు పర్యావరణ సమతుల్యతకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంగా నగర పరిధిలోని శనివారపుపేట ప్రాంతంలో ఉన్న 7వ రోడ్లో క్లీనింగ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు నగరపాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ మాలతి, డిఇ, ఏఇ శానిటరీ ఇన్స్పెక్టర్లు, వార్డ్ పర్యావరణ కార్యదర్శులు మరియు యువతీ, యువకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధికోసం వలసలు.....

# - అప్పులు చూస్తే కోటానుకోట్లు

- బిల్లులు రాక సర్పంచ్‌లు ఆత్మహత్యలు
- కల్తీమద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటం
- కుంటుపడిన గ్రామీణ వ్యవస్థ
- నరసాపురం సభలో పురందరేశ్వరి









**నరసాపురం – ప్రభాతవార్త :**

నరసాపురం సెంటర్లోని మద్యంషాపుపై రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుపాటి పురందరేశ్వరి ఆకస్మికంగా తనిఖీచేసారు. అమ్మకానికి బిల్లుకు ఏమాత్రం సంబందంలేదని గుర్తించారు. తరువాత మద్యం సీసాలను మహిళా కార్యకర్తలతో కలిసి రోడ్డుపై పగలగొట్టారు. కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలను తీస్తున్నారని ఆవేదన వ్యక్తంచేసారు. లక్ష రూపాయలు సరుకు అమ్మి రూ.700లుకు బిల్లుచేయడంలోనే మద్యం మాఫియా అర్ధమౌతుందన్నారు. గురువారం ఆమె కార్యకర్తల సభలో చెప్పిన విధంగానే మద్యం షాపును మద్యం వల్ల ఆసుపత్రి పాలైన రోగులను పరామర్శించారు. అల్లూరి సాంస్కృతిక కేంద్రంలో జరిగిన బిజెపి విస్తృత సమావేశంలో ఆమె మాట్లాడారు. సభకు జిల్లా అధ్యక్షులు నారిన తాతాజి అధ్యక్షత వహించారు. పురందరేశ్వరి మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ పరిపాలన అత్యంత అధ్వానంగావుందన్నారు. మట్టి, ఇసుక, గంజాయి, మైనింగ్, మద్యం మాఫియాలు కొమ్ములు వచ్చినట్లుగా విర్రవీగుతున్నాయని అందువల్ల రాష్ట్రం అధోగతిపాలైందన్నారు. ఏ రోడ్డు చూసినా దారుణంగావుందన్నారు. గ్రామీణ వ్యవస్థ పూర్తిగా కుంటిపడిందని యువత ఉపాధిలేక వలసలు పోతున్నారని రాష్ట్రం మాత్రం లక్షలాది కోట్లు అప్పులు చేస్తుందన్నారు. మద్యం గురించి చెప్పింది ఒకటి జరుగుతోంది ఒకటి అన్నారు. రూ.10 వేల కోట్లు మద్యం బాండ్‌లపై రుణం తెచ్చుకున్నారని ఆ బాండ్‌లలో ఎటువంటి గ్యారంటీ ఇచ్చారో బహిర్గతమైందన్నారు. మహిళల బ్రతుకులు కుటుంబాలు ఏమైనా పరవాలేదనే ధోరణిలో ప్రభుత్వంవుందన్నారు. టిటిడి బోర్డులో అన్యమతస్థులను డైరెక్టర్లుగా పెట్టుకున్నారన్నారు. బిజెపి గురించి చెబుతూ 1985లో ఇద్దరు ఎంపిలతో మొదలైన ప్రస్థానం 380 ఎంపిలు గెలిచే స్థాయికి పార్టీని నడిపించారన్నారు. ప్రధాని మోడి ఆధ్వర్యంలో ఆయుష్మాన్‌భవ పేదవాడికి ఆరోగ్యాన్ని కల్పించే గొప్ప భీమాపథకమన్నారు. ప్రతి కార్యకర్త ఈ భీమా గురించి ప్రచారం చేయాలన్నారు. రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ ఉన్నా వాటి బిల్లులు చెల్లించకపోవడంతో ఆరోగ్యశ్రీ కుంటిపడిందన్నారు. బిజెపి నాయకత్వం ప్రతి కార్యకర్తను అభివృద్ధిలోకి తీసుకురావడానికి చూస్తుందని టీ అమ్మే వ్యక్తి దేశ ప్రధాని కాగలిగారని ఓ గిరిజన మహిళ ముర్మా రాష్ట్రపతి అయ్యారని అటువంటి ఆలోచనతో పార్టీ నడుస్తుందన్నారు. ఇవాళ ఆంధ్రప్రదేశ్ ఒక్కఛాన్స్ అన్నందుకు అధికారం జగన్ చేతిలోపెట్టిన నేరానికి అనుభవిస్తున్నామన్నారు. రోడ్లను గాలికి వదిలేసారని కేంద్రం వేసిన రూ.6 లక్షల కోట్ల ఖర్చుతో నిర్మించిన రోడ్లు తప్ప ఈ రాష్ట్రంలో రోడ్లు గుప్పెడు మట్టికి నోచుకోలేకపోయాయన్నారు. ఉద్యోగాలు లేవని పరిశ్రమలు శూన్యమని అరాచకత్వం రాష్ట్రంలో పేట్రేగిపోతోందన్నారు. ప్రజావాణి ప్రజా సంక్షేమం బిజెపి నాడి అని చాటిచెప్పారు. ఖర్చుపెట్టిన సొమ్ములు రాక సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు.ఓట్లు దండుకోవడం కోట్లు నింపుకోవడం మాత్రమే రాష్ట్రంలో నడుస్తున్న చరిత్రన్నారు. అంతకుముందు ఆమె వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ప్రధానికి పాలాభిషేకం చేసారు. రాష్ట్ర నాయకులు శ్రీనివాసవర్మ మాలకొండయ్య, షేక్ బాజీ, కె. లక్ష్మీనారాయణ, ఉన్నమట్ల కబర్డీ, కోట రాంబాబు, పులపర్తి వెంకటేశ్వరరావు



(పివిఆర్) మేకల సతీష్, ఎం. వెంకటేశ్వరరావు, నడిపూడి పెద్దిరాజు, కవురు శ్రీనివాస్, న్యాయవాది గునిశెట్టి శ్రీనివాస్, లీలాకృష్ణ, ఇంజేటి వెంకటేశ్వరరావు, పి.వి. రాఘవులు, ఇలపకుర్తి ప్రకాష్, శ్రీదేవి, మోచర్ల శిరీష తదితరులు పాల్గొని మాట్లాడారు. పార్టీ నాయకులతోనూ మండల నాయకులతోనూ సంస్థాగత విషయాలపైవేరక సెషన్‌లో చర్చించారు. అనంతరం మార్కెట్‌లోని మద్యం దుకాణం తనిఖీచేసారు.



## టీడీపీ ఆధ్వర్యాన రిలే నిరాహార దీక్షలు



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులను పెట్టడాన్ని నిరసిస్తూ గురువారం జంగారెడ్డిగూడెం పట్టణ, మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జంగారెడ్డిగూడెంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు 10వ రోజుకు చేరుకున్నాయి. నీరుకొండ రమేష్, దల్లి గురునాథరెడ్డి, నాయుడు శ్రీనివాసరావు, బొమ్మ సత్యనారాయణ, సత్యవాడ సాగర్ తదితరులకు టీడీపీ నాయకులు రావూరి కృష్ణ, తూటికుంట రాము, పరిమి సత్తిపండు, రాజాన సత్యనారాయణ, కొండ్రెడ్డి కిషోర్, చెరుకూరి శ్రీధర్, గుమ్మడి ప్రసాద్, వీర్రాజు, చిట్టిబాబు, చిలంకూరి బాబి, పాకనాటి కాశి, తోట కృపావరం, వెంపల రాజు, కరణం రాంబాబు దీక్షల్లో పాల్గొన్న వారికి పూల మాలలు వేసి దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా దీక్షా శిబిరాన్ని సందర్శించిన టీడీపీ నాయకుల్లో షేక్ ముస్తఫా, చేను ప్రసాద్, షేక్ యాకూబ్, బలుసు కిరణ్, గెడా సుబ్రహ్మణ్యం, దుర్గేష్ తదితరులు సంఘీభావం ప్రకటించారు. కాగా, జనసేన మండల నాయకులు, కార్యకర్తలు దీక్షా శిబిరాన్ని సందర్శించారు.

## చంద్రబాబు అరెస్టు దుర్మార్గం : నరసాపురం నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు



తాడేపల్లిగూడెం,సెప్టెంబర్21,ప్రభాతవార్త : చంద్రబాబు అరెస్టు దుర్మార్గమని నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు అన్నారు. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా తాడేపల్లిగూడెంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి వలవల మల్లిఖార్జునరావు (బాబ్జి) ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. స్థానిక గొర్రెల సూరన్న కాంప్లెక్స్ వద్ద జరుగుతున్న ఈ రిలే దీక్షలలో భాగంగా గురువారం తెలుగు మహిళలు దీక్షలో కూర్చున్నారు. నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పొత్తూరి రామరాజు గురువారం సాయంత్రం ఈ శిబిరాన్ని సందర్శించి దీక్షలో కూర్చున్న తెలుగు మహిళా కార్యకర్తలకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు అరెస్టు దుర్మార్గమని ఖండించారు. జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో అనేక వింతలను చూస్తున్నామన్నారు. చంద్రబాబు ను అరెస్టు చేసిన విధానం, కేసులు పెట్టిన విధానం చూస్తుంటే ప్రజలెంతో బాధతో ఉన్నారన్నారు. గ్రామాల్లో మహిళలు చంద్రబాబు ఎప్పుడు వస్తారని కన్నీరు పెట్టుకుంటున్నారన్నారు. అరెస్టు తర్వాత చంద్రబాబుకు విపరీతమైన మద్దతు పెరిగిందన్నారు. జగన్మోహన్ రెడ్డిది క్రిమినల్ మైండ్ అని, ఆయన తాతగారైన రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని విమర్శించారు. ప్రజలు సమయం కోసం వేచి చూస్తున్నారన్నారు. ఆనాడు సమైక్యాంధ్ర ఉద్యమాన్ని పట్టించుకోని కాంగ్రెస్‌ను ఎన్నికల్లో చిత్తుగా ఓడించారని, నేడు వైకాపాకు అదే గతి పడుతుందని రామరాజు హెచ్చరించారు. చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి వలవల బాబ్జి, తెలుగు మహిళ రాష్ట్ర నాయకురాలు దాసరి కృష్ణవేణి, టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గొర్రెల శ్రీధర్, ముత్యాల సత్యనారాయణ, తెలుగు రైతు జిల్లా అధ్యక్షులు పాతూరి రామ్‌ప్రసాద్ చౌదరి, దాసరి అప్పన్న తదితరులు పాల్గన్నారు.

## తమ్మిలేరు వద్ద తెదేపా నేతల జల దీక్ష



చాట్రాయి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా చాట్రాయి మండల తెలుగుదేశం నాయకులు తమ్మిలేరు జలాశయంలో జల దీక్ష నిర్వహించారు. నీళ్లలో నిలబడి చంద్రబాబు జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మరిడి చిట్టిబాబు మాట్లాడుతూ చంద్రబాబును అక్రమంగా కేసులు బనాయించారని స్కిల్ డెవలప్మెంట్ వల్ల ఎంతమంది ప్రయోజనం జరిగిందో ఆన్లైన్లోనే ఉన్నాయని ఎటువంటి అవకతవకలు దొరకపోయినా కేవలం కక్షపూరితంగానే అరెస్టు చేశారని ఆరోపించారు. ఈ కేసులో చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలో తిరిగి వస్తారనిత్వరగా బెయిల్ రావాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. చంద్రబాబు విడుదలయ్యే వరకు ఉద్యమాలు నిర్వహిస్తూనే ఉంటామని ఏలూరు జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు అన్నారు. అక్రమ కేసులతో కక్ష సాధించడం పైశాచిక ఆనందాన్ని పొందటం జగన్ రెడ్డి కే సాధ్యమైందని మరో ఆరు నెలల్లో తగిన ప్రతిఫలం జగన్ ఎదురుకోక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చీకటి చెన్నారావు,మంచన పూర్ణచంద్రరావుతదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన సబ్ కలెక్టర్



చాట్రాయి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త : చాట్రాయి మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేందర్ గురువారం తనిఖీ చేశారు. మండలంలోని చిత్తపూరు, చనుబండ,కోటపాడు పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. చనుబండలో పోలింగ్ కేంద్రాలు మార్పు చేస్తున్నట్లు దీనికి సంబంధించి ఏర్పాట్లుపూర్తి చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. అదేవిధంగా కోటపాడు లో గతంలో ఆర్ సీఎం స్కూల్లో ఉన్న పోలింగ్ కేంద్రాన్ని మార్చాలని కొందరు పట్టుగా మార్చటానికి వీలులేదని మరికొందరు పట్టు పట్టారు. అయితే మరి కొందరు మాత్రం పోలింగ్ కేంద్రాలను రెండు భాగాలకు విభజించి ఆర్.సి.యం స్కూల్లో రెండు బూతులు, మరో రెండు బూతులు కమటూరులో ఏర్పాటు చేయాలని పలువురు కోరారు. దీనిపై స్పందించిన సబ్ కలెక్టర్ జిల్లా కలెక్టర్ కు నివేదిక సమర్పిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలోతాసిల్దార్ విశ్వనాధరావు, కోటపాడు సర్పంచ్ పర్సా సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ ఆసరా సొమ్ము మహిళలకు పంపిణీ



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మున్సిపాల్టీలోని డ్వాక్రా సభ్యులందరికీ రుణాలు మాఫీ చేయడం జరిగిందని, సీఎంజగన్మోహన్‌రెడ్డి మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో మహిళలంతా వైసీపీకే ఓట్లు వేసి, ఘన విజయం చేకూర్చి తిరిగి ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి రావడానికి అందరూ సహకరించాలని జంగారెడ్డిగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి అన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా తొమ్మిది గ్రూపులకు చెందిన మహిళలకు రూ.30,49,979ల చెక్కులను చైర్‌పర్సన్ నాగలక్ష్మి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు మున్సిపల్‌కమిషనర్ పి.భవానీప్రసాద్ అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ పురపాలక సంఘం పరిధిలోని వైఎస్సార్ ఆసరాకు సంబంధించి 732 గ్రూపలకు గాను ఇప్పటి వరకు 723 గ్రూపులకు మూడు విడతలలో భాగంగా రూ.24,24,75,00లు లబ్ధిదారుల గ్రూపు పొదుపు ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు. మిగిలిన తొమ్మిది గ్రూపులకు ఒకేసారి మూడు విడతలు వైఎస్సార్ ఆసరా విడుదల చేయడం జరిగిందన్నారు. వీరికి రూ.30,49,974లు వారి పొదుపు ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. సమావేశంలో పట్టణ వైసీపీ అధ్యక్షుడు పీపీఎన్?చంద్రరావు, కౌన్సిలర్లు చిటికెల అచ్యుత రామయ్య, ఉగ్గం దుర్గాప్రసాద్, మున్సిపల్ వైస్‌చైర్మన్ మప్పిడి వీరాంజనేయులు (అంజి), మెప్మా టీఎంసీ నాగమణి తదితరులు ప్రసంగించారు. వైసీపీ సీనియర్ నాయకులు బత్తిన చిన్న, మెప్మా రాధ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా నిడదవోలులో కొనసాగుతున్న రిలే దీక్షలు



నిడదవోలు సెప్టెంబర్ 21 (ప్రభాతవార్త) :తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ,మాజీ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కు, ముఖ్యమంత్రి సైకో వైఖరి కి నిరసనగా నిడదవోలు నియోజకవర్గంలోనూ పట్టణంలోనూ పదవరోజు నియోజకవర్గ కన్వీనర్ బూరుగుపల్లి శేషారావు ఆధ్వర్యంలో నిరసన దీక్షలు కొనసాగుతున్నాయి. గురువారం ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నిడదవోలు పట్టణం పంగిడి రోడ్ లారీ ఆఫీస్ ప్రక్కన గల నందిన కళ్యాణమండపం నందు రిలే నిరాహారదీక్ష చేపట్టిన నిడదవోలు తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ శ్రీ బూరుగుపల్లి శేషా రావు ఈ కార్యక్రమం లో జనసేన నాయకులు శ్రీ పోలిరెడ్డి వెంకటరత్నం పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొని తమ సంఘీభావం ఈ సందర్భంగా బూరుగుపల్లి శేషారావు మాట్లాడుతూ చంద్రబాబు అక్రమ అరెస్టును దేశవ్యాప్తంగానే అని రాజకీయ పార్టీలు ప్రజలు వ్యతిరేకిస్తున్నారని ఇది కక్ష సాధింపు చేయగా ప్రతి ఒక్కరూ అభివర్ణిస్తున్నారని అన్నారు ఈ కుతంత్రాలను రానున్న ఎన్నికలలో ప్రజలు తమ ఓటు ద్వారా నిరూపించేందుకు సిద్ధంగా ఉన్నారని ప్రభుత్వం తప్పుడు కేసులు ఉపసంహరించుకొని బే షరతుగా విడుదల చేయాలని లేదంటే తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఈ రిలే దీక్షా శిబిరంలో నియోజకవర్గంలో నుండి పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు కార్యకర్తలు జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొని తమ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పులూరి వాసు నిడదవోలు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ కొమ్మిన వెంకటేశ్వరరావు , మున్సిపల్ కౌన్సిలర్ కారింకి నాగేశ్వరరావు, DCMS మాజీ చైర్మన్ భూపతిరాజు రవివర్మ , సీనియర్ నాయకులు జుజ్జవరపు సూర్య భాస్కరరావు గారు, పెరవలి మండల తెలుగు రైతు అధ్యక్షులు, సలాది కృష్ణమూర్తి , నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ మహిళ అధ్యక్షురాలు నల్లూరి పుష్పవతి , రాజమండ్రి పార్లమెంట్ అధికార ప్రతినిధి బుగ్గే శివ రామకృష్ణ శాస్త్రి , నిడదవోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వెలగన సూర్యారావు ఉండ్రాజవరం మండల అధ్యక్షులు శ్రీ సింహాద్రి రామకృష్ణ , పెరవలి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ అతికాల రామకృష్ణమ్మ (శ్రీను) , మరియు నిడదవోలు నియోజవర్గం లోని క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్ ఛార్జ్ లు, జనసేన నాయకులు, కార్యకర్తలు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో "పంచకర్మ చికిత్స" శిబిరం ప్రారంభం.



నిడదవోలు సెప్టెంబర్ 21 (ప్రభాతవార్త) : రోటరీక్లబ్ ఆఫ్ నిడదవోలు ఆధ్వర్యంలో పంచకర్మ చికిత్స శిబిరాన్ని మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రోటరీ క్లబ్ అధ్యక్షుడు కీర్తి ఆంజనేయులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుధీరప్రాంతాలకు వెళ్ళనక్కర్లేకుండా నిడదవోలులోనే పంచకర్మ చికిత్స ప్రారంభించబడినదని ర తెలియజేసారు. స్థానిక గాంధీనగర్ లోని ఆయుర్వేద చికిత్స కేంద్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఈ చికిత్సకు అవసరమైన పరికరాలను సమకూర్చినట్లు ఆయన తెలిపారు. ,చికిత్స అందిస్తున్న కొవ్వూరు ఆయుష్ శాఖ ప్రభుత్వ వైదురాలు డాక్టర్ కొల్లిపర శ్రీవిద్యను అభినంధించినారు. ఈ కార్యక్రమంలో రోటరీ అసిస్టెంట్ గవర్నర్ పోలదాసు శ్రీనివాసరావు కార్యదర్శి గుంటిపల్లి శివకుమార్, కాళ్ళ రాంబాబు,చిక్కాల రాజా,గొన్నబత్తుల రామారావు,ముంగడి చిట్టిబాబు, పొన్నా సుబ్రహ్మణ్య శర్మ, గోపిరెడ్డి శ్రీనివాస్, మద్దుల సత్యనారాయణ , పలువురు రోటరీ సభ్యులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి




చింతలపూడి ప్రభాతవార్త సెప్టెంబర్ 21.....మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ( ఏఐటియుసి అనుబంధం) జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తొర్లపాటి బాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రాష్ట్ర పిలుపులో భాగంగా మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ కార్మికులు నల్ల రిబ్బన్లు ధరించి నిరసన తెలిపారు ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో పనిచేస్తున్న మున్సిపల్ పర్మినెంట్,ఔట్ సోర్సింగ్ పారిశుధ్య, ఇంజనీరింగ్ కార్మికుల,డ్రైవర్ల,క్లాప్ డ్రైవర్ల, ఆఫీస్ సిబ్బంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగ కార్మికులను పర్మినెంట్ ఉసే లేకుండా మిన్నకున్నది. పర్మినెంట్ కార్మికుల %+జూట% ఖాతాల తెరవింపుపై గానీ, సరెండర్ లీవుల ఎన్క్యాష్మెంట్ 2యేండ్లు దాటినా విడుదలపై ప్రభుత్వంలో చలనమే లేకున్నది. ఒకవైపు పెండింగ్ సమస్యలు ఆంజనేయుని తోక మాదిరి పెరుగుతూనే వున్నా ఉద్యోగ, కార్మికుల సంక్షేమం ప్రభుత్వ బాధ్యత అనే విషయం ఈ వైసీపీ సర్కార్ విస్మరిస్తోంది. ఈనెల 21 నుంచి 27 వరకు రాష్ట్ర అసెంబ్లీ సేసన్స్ జరగనున్నాయి. బహుశా ఇవే చివరి సమావేశాలు కావచ్చు అని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ భావిస్తోంది.కనుక మన సమస్యల పరిష్కారం కోసం దశలవారీగా ఆందోళనలు నిర్వహించాలని భావించి సెప్టెంబర్ 21 నుంచి 27 వరకు కార్మికులు నల్ల బాడ్జీలు ధరించి విధులకు హాజరు కావాలి. సెప్టెంబర్ 22న మున్సిపల్ కార్యాలయాల ఎదుట ధర్నా చేపట్టాలి. సెప్టెంబర్ 24న మున్సిలిటీల వద్ద మానవహారాలు జరపాలి. సెప్టెంబర్ 25న జిల్లా కలెక్టర్లకు వినతిపత్రాలు. సెప్టెంబర్ 26న రీజనల్ డైరెక్టర్ కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు చింతలపూడి స్థానిక సమస్య 19 మంది మున్సిపల్ కార్మికులను ఆప్కాస్ లో చేర్చడం కొరకు ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు ఈ నిరసన కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు వెలగాడ అనురాధ శ్రీరామ్ పార్వతి శ్రీరామ్ కోటయ్య పొదిలి చిన్నయ్య పొదిలి మార్తమ్మ శ్రీరామ్ కోటయ్య నారాయణ దేవానందం తదితరులు పాల్గొన్నారు

## విజ్ఞాన కేంద్రంలో పోషన్ మహా కార్యక్రమం ....




ఉండి . సెప్టెంబర్21. ప్రభాతవార్త : ఆకివీడు ప్రాజెక్టు పరిధిలో ఉండి మండల అంగనవాడి ఉపాధ్యాయులకు స్థానిక కృషి విజ్ఞాన కేంద్రంలో పోషణ్ మహా కార్యక్రమం గురువారం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి కృషి విజ్ఞాన కేంద్రం హెడ్ మల్లికార్జునరావు ,ప్రొఫెసర్ డెబోరా అధ్యక్షత వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రాజెక్టు అధికారి వాణి విజయరత్నం పాల్గొని మాట్లాడారు .వెయ్యి రోజుల సంరక్షణలో భాగంగా గర్భవతులకు ,బాలింతలకు, ఆరు నెలల నుండి రెండు సంవత్సరాలలోపు పిల్లలకు ఎటువంటి ఆహారం తీసుకోవాలని అంశంపై అంగన్వాడీలకుఅవగాహన శిక్షణ కల్పించారు . ఈ సందర్భంగా వాణి విజయరత్నం మాట్లాడుతూ ప్రతి అంగన్వాడి పరిధిలో ఉన్న గర్భవతులకు ,బాలింతలకు ,ఆరు నెలల నుండి రెండు సంవత్సరాల లోపు పిల్లలకు ఇటువంటి ఆహారం తీసుకోవాలో ఇంటింటికి వెళ్లి వివరించాలని అంగన్వాడీలకు పిలుపునిచ్చారు .వేయి రోజుల సంరక్షణ కార్యక్రమం పై అంగనవాడీలు ఎవరు అశ్రద్ధ చేయొద్దని విజ్ఞప్తి చేశారు .పోషక విలువలు గల ఆహారం తీసుకోవడంలో అంగన్వాడీలు గర్భవతులకు బాలింతలకు సూచనలు ,సలహాలు, ఇవ్వాలని ,శిక్షణ కార్యక్రమంలో వివరించిన అంశాలను వారికి కూడా వివరించాలని విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ రత్నకుమారి, మేరి, నాగలక్ష్మి ,అంగన్వాడీలు నిర్మల ,నాగమణి,గడి కుసుమ ,రాజ్యలక్ష్మి ,అనంతలక్ష్మి ,తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న చిన్నారుల కోలాట నృత్య ప్రదర్శనలు



వీరవానరం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 21: మండలంలోనిలచింతలకోటిగర్వు గ్రామంలో శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వార్షికోత్సవాల్లో భాగంగా మండల పిరమిడ్ స్పిరిచ్యువల్ సోసైటీ ఆధ్వర్యంలో ధ్యానశిక్షణ మరియు చిన్నారుల కోలాట నృత్యప్రదర్శన కార్యక్రమాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో జిల్లా కో-ఆర్డినేటర్ కె.వి.డి.ప్రసాద్ జ్ఞాన బోధ చేసిఅందరితో ధ్యానం చేయించారు. ఈ సందర్భంగా కె.వి.డి.ప్రసాద్ మాట్లాడుతూ 2005 సంవత్సరంలో చింతలకోటిగర్వు లో ఇదే వేదిక పై బ్రహ్మర్షి పత్రీజీ ఆదేశంతో శ్రీగణేష్ పిరమిడ్ ధ్యానయజ్ఞంను నిర్వహించి వీరవాసరం మండల పిరమిడ్ స్పిరిచ్యువల్ సోసైటీని స్థాపించడం జరిగిందన్నారు. అప్పటి నుండి మండలంలో ప్రతి గ్రామంలోను ధ్యానాన్ని, శాకాహారం యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడం జరిగుతుందన్నారు . ప్రతిఒక్కరూ బ్రహ్మర్షి పత్రీజీ ప్రభోదించిన శ్వాస మీద ధ్యాస ధ్యానం గురించి తెలుసుకోవాలని అన్నారు. రాయకుదురు గ్రామానికి చెందిన చిన్నారులు చేసిన కోలాటం నృత్య ప్రదర్శనలు అందరినీ మంత్ర ముగ్ధులను చేసాయి. అనంతరం గ్రామ సర్పంచ్ దాసరి మహాలక్ష్మి మాణిక్యాలు చిన్నారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవరసిద్ధి వినాయక స్వామివారి కమిటీ సభ్యులు యిర్రింకి ప్రవీణ్, కానుకొలను రమేష్ ,ఏలూరి శ్రీనివాస్, వాకల చందు, ముద్రగళ్ళ మాణిక్యము, కోలాటం టీచర్ నార్కెడిమిల్లి రేవతి మరియు అధిక సంఖ్యలో గ్రామప్రజలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకంపై 23 న ప్రజావేదిక

అత్తిలి -సెప్టెంబర్ 21( ప్రభాత వార్త ): జాతీయ ఉపాధి హామీ పథకంపై ఈ నెల 23 న ప్రజావేదిక కార్యక్రమం జరుగుతుందని అత్తిలి ఎంపిడిఓ ఎం.డి అమీలు జామా తెలిపారు 2022 ఏప్రిల్ 1 నుండి 2023 మార్చి 31 వరకు మండలంలో జరిగిన ఉపాధి హామీ పథకం పనులపై ఈ నెల 10 నుండి 22 వరకు నిర్వహించే సామజిక తనిఖీ లో గుర్తించిన అంశాలను ప్రజా వేదికలో తెలియజేస్తారని ఎంపిడిఓ తెలిపారు . ఈ వేదికలో ప్రజాప్రతినిధులు , అధికారులు పాల్గొనాలని కోరారు. .

## ఘనంగా గురజా డ అప్పారావు జయంతి వేడుక



చింతలపూడి ప్రభాత వార్త సెప్టెంబర్ 21... ప్రభుత్వ డిగ్రీ కళాశాల చింతలపూడిలో తెలుగు శాఖ ఆధ్వర్యంలో ది.21.9.2023 న గురజాడ అప్పారావు జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.పి శ్రీనివాసరావు మాట్లాడుతూ గురజాడ అప్పారావు తన రచనల ద్వారా సాంఘిక పరివర్తనకు ప్రయత్నించిన మహాకవి. తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన గొప్ప సాహితీకారులలో ఒకరు. హేతువాది. 19వ శతాబ్దంలోను, 20 వ శతాబ్ది మొదటి దశకంలోనూ అతను చేసిన రచనలు ఈనాటికీ ప్రజల మన్ననలను పొందుతున్నాయని పేర్కొన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎం జె కె నరేంద్ర కుమార్ మాట్లాడుతూ వీరి కన్యాశుల్కము నాటకానికి సాహితీ లోకంలో ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది. ఈ నాటకంలో అతను సృష్టించిన గిరీశం, మధురవాణి, రామప్ప పంతులు మొదలైన పాత్రలు ప్రఖ్యాతి పొందాయి. అభ్యుదయ కవితా పితామహుడు అని బిరుదు పొందిన అప్పారావు, తెలుగు సాహిత్యంలో వాడుక భాష ఒరవడికి కృషి చేసిన వారిలో ముఖ్యుడు. అతనుకు కవి శేఖర అనే బిరుదు ఉందనీ వ్యక్తపరిచారు. తెలుగు శాఖధిపతి డా. జి శ్రీనివాస్ మాట్లాడుతూ 20వ శతాబ్ది తొలి నాళ్ళలో జరిగిన వ్యవహారిక భాషోద్యమంలో గురజాడ అప్పారావు తన సహాధ్యాయుడు గిడుగు రామమూర్తి పంతులుతో కలిసి పోరాటం సలిపారు. వారిద్దరూ కలిసి పత్రికల్లో, సభల్లో, మద్రాసు విశ్వవిద్యాలయంలో గ్రాంథిక భాషావాదులతో అలసట ఎరగకుండా తలపడ్డారు. గిడుగు వాదనాబల%శీ%, గురజాడ రచనాశక్తి వ్యావహారిక భాషోద్యమానికి వినియోగపడ్డాయ ని వారి అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. తెలుగు అధ్యాపకురాలు డా.బి సరస్వతి మాట్లాడుతూ గురజాడ సాహిత్యం మొత్తాన్నీ వెదికి చూసినా ఏ ఒక్క స్త్రీ పాత్ర మీద గానీ, పీడిత కులాల పాత్రపై గానీ చిన్నచూపు కనబడదు. స్త్రీల కన్నీటి గాథలకు ఆర్థిక స్వాతంత్ర్యం లేకపోవటం కూడా ఓ ప్రధాన కారణమే" అని గుర్తించిన గురజాడ, పీడిత కులాల జీవితాల్లో కూడా ఆ సమస్యకున్న ప్రాధాన్యాన్ని గమనించారు. ఆర్థిక స్వాలంబనను కల్పించే ఆధునిక విద్యను వారందరికీ అందించాలని ఆశించారు. అందుకు పనికొచ్చే విద్యా ప్రణాళిక గురించి ఆలోచించారు గురజాడ వారు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమంలో విజయవంతం చేయడం జరిగింది.

### అక్రమ అరెస్టును తట్టుకోలేక వీరాభిమానిమృతి



చింతలపూడి ప్రభాతవార్త సెప్టెంబర్ 21.... అక్రమ అరెస్ట్ తట్టుకోలేని మరో వీరాభిమాని చందా మన్మదరావు టీవీ చూస్తూ బ్రెయిన్.స్ట్రోక్ గురై విజయవాడ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి.చి చింతలపూడి మండలం సీతానగరం గ్రామ టిడిపి ఉపాధ్యక్షుడు గా కూడా పనిచేస్తున్నారు

### హెల్మెట్ పై పెనుమంట్ర ఎస్ఐ భాషా ప్రత్యేక డ్రైవ్



పెనుమంట్ర, సెప్టెంబర్-21, ప్రభాతవార్త: మండలంలో మార్టేరులో గూడెం రోడ్ లో వెలగలేరు తలుపులమ్మ గుడి దగ్గర పెనుమంట్ర ఎస్ఐ షేక్ మదీన భాషా హెల్మెట్ పై వాహనదారులు తో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా భాషా మాట్లాడుతూ హెల్మెట్ దరించకపోవటం వలన అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని అన్నారు. డ్రైవ్ చేసేటప్పుడు మన ఫామిలీ గురించి ఆలోచించి ఎక్కువ స్పీడ్ వెళ్లకుండా ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని కోరారు. ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని, లేకపోతే వచ్చే ఇబ్బందులు గురించి తెలియజేసారు.

# అందుబాటులో ఉన్న పోలింగ్ స్టేషన్ల స్థితిగతులపై నివేదికలను అందజేయాలి



మొగల్తూరు సెప్టంబర్ 21 ప్రభాతవార్త : మొగల్తూరు మండలం పేరుపాలెం ( నార్త్ ) నరసాపురం మండలం పసలదీవి, లక్ష్మణేశ్వరం, పురపాలక సంఘ పరిధిలో 7వ వార్డు శివాలయం వీధి పోలింగ్ స్టేషన్లను క్షేత్రస్థాయిలో నియోజకవర్గ ఈఆర్వోలు, తహశీల్దార్లతో కలసి జిల్లా కలెక్టరు పరిశీలించారు. గురువారం పోలింగు స్టేషన్లు గదులు, విద్యుత్, డోర్లు, కిటికీలు, టాయిలెట్స్, ర్యాంపులు , పరిసరాలను జిల్లా కలెక్టరు క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఎన్నికల సంఘం నియమ నిబంధనలను తుచ తప్పకుండా పాటించాలని, నిబంధనలు విరుద్ధంగా పనులు చేపడితే చర్యలు తప్పవని జిల్లా కలెక్టరు అన్నారు. రెండు కిలోమీటర్ల పరిధిలోపుగా పోలింగ్ స్టేషన్ ను ఖచ్చితంగా ఏర్పాటు చేయాలన్నారు. చేర్పులు, మార్పులు, కొత్త పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో చర్చించడంతోపాటు, స్థానిక ప్రజల విజ్ఞాపనలను కూడా పరిగణలోనికి తప్పక తీసుకోవాలన్నారు. పోలింగు స్టేషను పూర్తి మౌలిక సదుపాయాలు కల్పించి, దివ్యాంగుల కొరకు ర్యాంపును ఏర్పాట్లను మరొకమారు క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఓటర్ల జాబితా ప్రకారం 1,500 జనాభా దాటితే అదనపు పోలింగు స్టేషను ఏర్పాటుకు తప్పనిసరిగా ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని ఆమె ఆదేశించారు. ఒకే కుటుంబం, ఒకే అపార్ట్మెంటులో నివసిస్తున్న ఓటర్లు అందరూ ఒకే పోలింగ్ స్టేషన్లో ఓటు హక్కును వినియోగించుకునేలా రేషనలైజేషన్ ప్రక్రియను అత్యంత బాధ్యతగా పూర్తి చెయ్యాలని అధికార్లకు జిల్లా కలెక్టరు శ్రీమతి పి.ప్రశాంతి దిశా నిర్దేశం చేశారు జిల్లా కలెక్టరు వెంట నరసాపురం నియోజకవర్గ ఇర్వో , ఇంఛార్జి ఆర్డీవో, జిల్లా రెవిన్యూ అధికారి శ్రీమతి కె.కృష్ణవేణి, తహాశీల్దార్లు యస్.యం. ఫాజిల్, శ్రీమతి జి.అనితా కుమారి, పురపాలక సంఘం కమిషనరు కె. వెంకటేశ్వరరావు, డిప్యూటీ తహాశీల్దారు కె.పి నాగదేవి, గ్రామ,వార్డు సచివాలయం, రెవిన్యూ , సర్వే సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## ఐద్వా ఆధ్వర్యంలో గురజాడ జయంతి



పెనుమంట్ర, సెప్టెంబర్-21, ప్రభాతవార్త: మండలంలోని పొలమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐద్వా ఆధ్వర్యంలో గురజాడ వెంకట అప్పారావు జయంతి గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కేత పద్మజ మాట్లాడుతూ పుత్తడి బొమ్మ పూర్ణమ్మ, గురజాడ అప్పారావు రచించిన కరుణ రసాత్మక గేయం , ఇతివృత్తం కానీ, దురాచారం నాటి సమాజంలోని కన్యాశుల్కం దురాచారానికి బలవుతున్న బాలికల పట్ల అత్యంత కరుణతో చిన్నారి బాలికలకు ప్రతినిధిగా పూర్ణమ్మ అనే పాత్ర సృష్టించి కళాత్మక కావ్యంగా రూపొందించారని సూచించారు. వాడుక భాష కోసం గిడుగు రామ్మూర్తి ఎంతగా ఉద్యమించారో ప్రయోజనాలు ఉంటాయని చెప్పాడని అన్నారు . యోజనాలను వాడుక భాషలో నాటకం కవిత్వం కథలు రాయటం ద్వారా గురజాడ నిరూపించారని అన్నారు. విద్యా విధానంలో మహిళలను గౌరవించడంలో తోటి మనిషిని ప్రేమించడంలో, శ్రమను గౌరవించడంలో కులమతాలకు దూరంగా మసలటం లో గురజాడ వెలుగు దారి ఇప్పటికీ ఎప్పటికీ ఆదర్శనీయం అని ఆమె అన్నారు. పొలమూరు జడ్పీహెచ్ స్కూల్ హెచ్ ఎం సరస్వతి చిత్రపటాన్ని పూలమాలతో అలంకరించారు. ఐద్వా పశ్చిమగోదావరి అధ్యక్షురాలు కేత పద్మజ, జిల్లా కమిటీ సభ్యురాలు వల్లెం హేమలత , ఉపాధ్యాయ సిబ్బంది, పిల్లలు గురజాడ అప్పారావు విగ్రహానికి పూలతో నివాళులు అర్పించారు.

## ఘనంగా గణపతి నవరాత్రులు


పెనుమంట్ర, సెప్టెంబర్-21, ప్రభాతవార్త: మండలంలోని వెలగలేరు గ్రామంలో గణపతి నవరాత్రులు ఘనంగా జరుగుతున్నాయి. నవరాత్రుల్లో భాగంగా ప్రధాన రహదారి ప్రక్కన గల శివాలయం దగ్గర నెలకొల్పిన శివాలయ గణపతికి జర్నలిస్ట్ గుడిమెట్ల ఆదిత్య మంగ రెడ్డి దంపతులు తెల్ల జిల్లేడు పువ్వులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. విద్యుత్ దీపాలంకరణ ఆహుతులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రహదారిదిగ్బంధం




టి.నర్సాపురం, సెప్టెంబర్-21, ప్రభాతవార్త: ఈ పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ చేపట్టాలనికోరుతూ ఎమ్మార్పీఎస్ మండల నాయకుల ఆధ్వర్యంలో గురువారం టి నర్సాపురంలో రహదారి దిగ్బంధనం చేయటం జరిగినది. ఈ కార్యక్రమం లో పోలవరం నియోజకవర్గం ఇంచార్జ్ లంక జయబాబు మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేసి బీజేపీ మాదిగలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని కోరారు. టి నర్సాపురం మండల ఇంచార్జ్ నందిపాము వెంకటేష్, ఎంపీటీసీ నార్లపాటి వెంకటేష్, నార్లపాటి దుర్గారావు రాయల పేరయ్య, నాయకుడు బర్రె సత్యనారాయణ, ఏలూరు జిల్లా నాయకుడు పింగిలి ప్రసన్నకుమార్ మరియు టి నర్సాపురం బంధంచర్ల జగ్గవరం గండిగూడెం గ్రామాలనుండి అనేకమంది ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా గణేష్ నిమజ్జనం వేడుకలు



కామవరపుకోట, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త : గణేష్ నిమజ్జన వేడుకల్లో భాగంగా గురువారం ద్వారకాతిరుమల మండలం వెంకట కృష్ణాపురం గ్రామంలో గణేష్ నిమజ్జన వేడుకలను ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని ట్రాక్టర్ పై గ్రామ పురవీధుల్లో మేళతాళాలు, టపాసుల పేలుళ్లతో ఘనంగా ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం స్వామి వారి వద్ద పూజలందుకున్న లడ్డూను వేలంపాట నిర్వహించారు. ఈ వేలం పాటలో గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ లడ్డును స్థానిక ఎలమర్తి లక్ష్మణరావు 17వేల రూపాయలకు దక్కించుకున్నారు. స్వామివారిని స్థానిక ఊర చెరువులో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం రాత్రి ఆరు గంటల నుంచి అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించబడునని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎలమర్తి బ్రదర్స్, చిలుకూరి బ్రదర్స్, తుంపాటి వెంకట కృష్ణారావు, పాకలపాటి గంగాధరరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన జిల్లా వైద్య శాఖ అధికారిణి



జీలుగుమిల్లి, సెప్టెంబర్-21, ప్రభాతవార్త: మండల కేంద్రం జీలుగుమిల్లి ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా.ఎస్ శర్మిష్ట గురువారం సాయంత్రం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె సిబ్బంది హాజరును మరియు ఓపి మరియు ఐపి వివరాలు అడిగి తేలి కొన్నారు. తదనంతరం డెలివర్ రూమ్, వార్డ్ పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. ప్రస్తుతం జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే వివరములు మరియు క్యాంప్ ఏర్పాట్లు పరిశీలించడం జరిగినది. ఇంటింటా జరుగుతున్న సర్వేలో ఆరోగ్య సమస్యలు స్టాఫ్ కి తెలియపరచాలని ప్రజలను కోరారు. ఆరోగ్య సిబ్బంది శ్రద్ధగా సర్వే నిర్వహించి ప్రజలను నుండి పూర్తిస్థాయిలో ఆరోగ్య సమాచారాన్ని, తగు పరీక్షలు ద్వారా నమోదు చేసి , గుర్తించిన కేసులను క్యాంప్ వద్దకు వచ్చేలా ప్రతిఒక్కరు భాద్యత తీసుకోవాలి అని ఆదేశించారు.

## నిడదవోలులో వైభవంగా కొనసాగుతున్న గణపతి నవరాత్రుల ఉత్సవాలు - ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు



నిడదవోలు సెప్టెంబర్ 21 (ప్రభాతవార్త) : నిడదవోలు పట్టణంలో గణేష్ చౌక్ సెంటర్లోని శ్రీ పూజా గణపతి కుమారస్వామి ఆలయం వద్ద 101 వ. గణపతి నవరాత్రి ఉత్సవాలు 4 వ రోజు వైభవంగా కొనసాగుతున్నాయి.. దీనిలో భాగంగా స్థానిక ఆర్ఆర్ ఆర్ బిర్యానీ సెంటర్ యాజమాన్యం నాయుడు అండ్ సన్స్ సహకారంతో బుధవారం నిర్వహించిన రాక్ స్టార్ సినీ మ్యూజికల్ నైట్ కార్యక్రమం శ్రోతలను ఎంతగానో ఆకట్టుకుంది.. కళాకారులు ఆలపించిన దైవభక్తి, సినీ గీతాలు యువతను ఆకట్టుకున్నాయి.. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు కారింకి సాయిబాబు మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతి ఏటా కళాకారులకు జీవనోపాధి కల్పించాలని ఉద్దేశంతో తొమ్మిది రోజులు పాటు వివిధ సాంస్కృతి కార్యక్రమాలను ఏర్పాటు చేశామన్నారు.. ఈ కార్యక్రమంలో సరిదే సత్యం తోలేటి కోటేశ్వరరావు కారింకి నాగేశ్వరరావు లక్కంసాని సూర్యారావు ముప్పన బోయిన గంగాధర్ వల్లూరి శ్రీనివాసు దుళ్ళ మురళి తదితరులు పాల్గొన్నారు..

## బాల్య వివాహం చట్టరీత్యా నేరం



ఆగిరిపల్లి సెప్టెంబర్ 20 ప్రభాతవార్త : ఆగిరిపల్లి మండలం వడ్లమానులో చైల్డ్ రైట్స్ అడ్వకేసి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాల్యవివాహాలు అరికట్టాలని కార్యక్రమం నిర్వహించారు. క్రాఫ్ట్ కోఆర్డినేటర్ పి దివ్య మాట్లాడుతూ ఆడపిల్లలకు 18 సంవత్సరాలు నిండకుండా వివాహం చేయటం నేరమని బాలలకు 21 సంవత్సరాలు నిండకుండా వివాహం చేయటం జరిగితే శిక్ష నష్టపరిహారం బృందం తెలిపారు. చిన్న వయసులో వివాహం చేయటం వల్ల శారీరక మానసిక సమస్యలు ఎదుర్కొనవలసి వస్తుందని అన్నారు. మాజీ ఎంపిటిసి జల్సాపురం వంశీ మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల విద్య మంచి మార్గాలు చేరలేక ఇబ్బంది పడుతున్నారని అన్నారు. వడ్లమాను గ్రామాన్ని బాల్య వివాహాలు లేని గ్రామంగా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రాస్ కోఆర్డినేటర్ దివ్య అంగన్వాడీ టీచర్స్ రాజ్యలక్ష్మి రమాదేవి గ్రామ సభ్యులు పలువురు బాలికల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అన్నవరప్పాడు వెంకటేశ్వర స్వామి ఆలయం ఉండి లెక్కింపు

పెరవలి మండలం ప్రభాత వార్త : తూర్పుగోదావరి జిల్లా, పెరవలి మండలం, అన్నవరప్పాడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో 41 రోజులకు హుండీలు గ్రామస్తులు, భక్తులు, శ్రీవారి సేవకులు, దేవాదాయ శాఖ ఉద్యోగుల సమక్షంలో లెక్కించగా 3,04,739/- ఆదాయం సమకూరినది ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ తీపర్రు గ్రూపు దేవాలయముల కార్యనిర్వహణాధికారి శ్రీ ఎవి రామయ్య పర్యవేక్షించినారు ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు .





## ప్రమాదవశాత్తు మృతి చెందిన మల్లి రాజీవ్ కి వైఎస్ఆర్ బీమా అందజేత

పెరవలి మండలం ప్రభాత వార్త : తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం ఖండవల్లి గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన దళిత యువకుడు మల్లి రాజీవ్ కి వైఎస్సార్ బీమా నిమిత్తం ఐదు లక్షలు తమ కుటుంబంలో ఉండే తన భార్య అకౌంట్లో నగదు జమ అవుతుందని ప్రస్తుతానికి తన కుటుంబ ఖర్చు నిమిత్తం 10,000 రూపాయలు ఇవ్వటం జరిగినది అజ్జరం గ్రామ సర్పంచ్ సుధా భూషణం అన్నారు . ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ వెంకటేశ్వరరావు, గంటి మరియమ్మ, వెల్ఫేర్ వాలంటరీ ,వైస్ ప్రెసిడెంట్ సెక్రటరీ, తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాల్లో అభిమాన హీరోలు ఫోటోలు సందడి

పెరవలి ప్రభాత వార్త : తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం ముక్కామల గ్రామంలో దూల వారి వీధిలో గణేష్ ఉత్సవాల్లో ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో భాగంగా సినీ హీరోలు అలాగే మహాత్ములు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వంగవీటి రాధా విగ్రహంతో కూడిన ఫ్లెక్సీ నీ గణేష్ ఉత్సవాల్లో ఉండటంతో గ్రామ యువకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు గణేష్ ఉత్సవాల్లో ఇలాంటి నిర్ణయం పట్ల కులమత భేదాలు లేకుండా గ్రామ ప్రజలు ఉండాలని సామాజిక బాధ్యతతో ప్రతి యువకుడు ఉండాలి అని ఈ ఫోటో యొక్క ఉద్దేశమని మారిశెట్టి దుర్గారావు వివరించారు








చంద్రబాబుకు మద్దతుగా రైతుల దీక్ష .అత్తిలి –సెప్టెంబర్ 21( ప్రభాత వార్త ):

## అన్న కాంటీన్ వద్ద 372వ రోజు అన్నదానం

అత్తిలి –సెప్టెంబర్21( ప్రభాత వార్త ):తణుకు మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో అత్తిలి మండల టిడిపి కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న అన్నకాంటీన్ 372వ రోజు కు చేరుకుంది. స్కిన్నెర పురం కు చెందిన చెన్నం సూర్యమణికంఠ, రామ సీత కుమార్తె సాత్విక పుట్టిన రోజు సందర్భంగా గనిశెట్టి శ్రీనివాసరావు , సూర్యకుమారి సహకారం తో అన్న కాంటీన్ లో పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎఎంసి చైర్మన్ పోలిశెట్టి చంటి, ఆనాల ఆదినారాయణ , కొనకళ్ల విజయనిర్మల ,ఆల్తి సత్యనారాయణ ,పోలిశెట్టి రంగారావు, చేకూరి రవి , పూతినిడి శ్రీనివాస్,దాసరి నాగరాజు , తదితరులు పాల్గొన్నారు.

## విద్యా గణపతి ఆలయంలో విష్ణు పారాయణం

పెనుమంట్ర, సెప్టెంబర్–21, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు కాలవ గట్టు రోడ్డు శ్రీ విద్య గణపతి ఆలయంలో చవితి పూజల్లో బాగంగా 4వ రోజు మహిళలు పూజ అనంతరం విష్ణు పారాయణం చదవటం జరిగింది. అర్చకులు విజయ కుమార్ పంతులు ఆధ్వర్యంలో వినాయకుడు నిత్యం పూజలు అందుకుంటున్నారు. ఈ నెల 26వ తేదీ మంగళవారం సాయంత్రం లడ్డు వేలం పాట జరుగునని కమిటీ తెలిపింది. అలాగే లక్కీ డ్రా లో గెలుపొందిన 56 మంది విజేతలకు ప్రతి ఒక్కరికి కేజీ లడ్డు ఇవ్వబడున ని, అలాగే 31 మంది విజేతలకు ప్రతి ఒక్కరికి ఐదు గ్రాములు వెండి కాయిన్ ఇవ్వబడునని కమిటీ తెలిపింది. ఈ డ్రా టిక్కెట్ ధర రూ.10/– మాత్రమే అని కమిటి తెలిపింది. అలాగే ఈ నెల 28వ తేదీ గురువారం నిమజ్జనం, అక్టోబర్ ఒకటవ తేదీ ఆదివారం భారీ అన్న సమరాధన జరుగును అని కమిటి తెలిపింది.



## మండల అభివృద్ధికి అందరూ సహకరించాలి

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండలం అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి ఎమ్పీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు అందరూ సహకరించాలని ఎంపీపీ కొదమ జ్యోతి అన్నారు. జంగారెడ్డిగూడెం మండల పరిషత్ కార్యాలయంలో గురువారం జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఎంపీపీ కొదమ జ్యోతి అధ్యక్షతవహించారు. ఎంపీడీవో కే.విజయప్రసాద్ మాట్లాడుతూ గ్రామాల్లో ఏ సమస్యలున్నా తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరించడానికి సహకరిస్తానని తెలిపారు. సమావేశంలో పంగిడిగూడెం సర్పంచ్ కోట వెంకటేశ్వరరావు, లక్కవరం సర్పంచ్ గెల్లా వెంకటరమణ, మండల వైసీపీ అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు, మండల కోఆప్షన్‌స భ్యుడు షేక్ లాల్ అహ్మద్, తానిగడప నిర్మలకుమారి, కొయ్య రమారెడ్డి తదితరులు పలు సమస్యలను ప్రస్తావించారు. వివిధ శాఖల అధికారులు కేవీఎన్.పోశారావు, డాక్టర్ మండవ భీమేశ్వరరావు, శ్రీదేవీ, బ్యూలా, బి.రాముడు, రాఘవేంద్రరావు, ఎన్.శ్యామ్‌సుందరం, ఝాన్సీ తదితరులు తమ శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించారు. సమావేశంలో కొన్ని శాఖల అధికారులు గాని, సిబ్బంది గాని వారి శాఖల గురించి



మాట్లాడకపోవడం విశేషం. నిబంధనలకు విరుద్ధంగా ప్రజాప్రతినిధులు కాని వారు కూడా సమావేశంలో పాల్గొని వారి గ్రామాల సమస్యలను సమావేశం దృష్టికి తీసుకురావడం మరో విశేషం. ఇదిలా ఉండగా, జెడ్పీటీసీ పోట్నూటి బాబ్జీతో పాటు ఇరువురు వైస్ ఎంపీపీలు, పలువురు ఎమ్పీటీసీలు, సర్పంచ్‌లు సమావేశంలో పాల్గొనకపోవడం ఇదే ప్రథమం. రెండు గంటలకు ప్రారంభం కావలసిన సమావేశం 3.30 గంటలకు ప్రారంభమై రెండు గంటలకు పైగా జరిగింది. సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ కే.రమేష్ పాల్గొన్నారు. కార్యాలయ సూపరింటెండెంట్ చుక్కా గోపాలకృష్ణ సమావేశ నిర్వహణకు సహకరించారు.

## వరి పంటకు తెగుళ్లు ప్రారంభ దశలో ఉన్నాయి. - ఏవో పి చెన్నారావు

ఆగిరిపల్లి సెప్టెంబర్ 20 ప్రభాతవార్త : మండలంలోని అమ్మవారి గూడెం ఆగిరిపల్లి చెప్పరామెట్ల గ్రామాలలో వరి పొలాలలో కొద్దిగా ఆకు ముడత కాండం తులసి పురుగు అగ్గి తెగులు ఉన్నట్టు గమనించినట్లు ఏవో చెన్నారావు తెలిపి రైతులకు సూచనలు అందజేశారు ఆకు ముడత ఆశించిన వరి పొలంలో గొంగళి పురుగు ఆకు ముడతలు ఉండి పత్ర హరిత అని గోకి తిని వేయడం వల్ల ఆకులు తెల్లబడతాయి అని, కానీ నివారణకు ఎసిఫేట్ 1.5 గ్రాముల లేదా కార్జాన్ హైట్లో క్లోరైడ్ రెండు గ్రాములు లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. కాండం తొలగి పురుగు ఆశించిన వరి మొక్కకు నివారణకు క్లోరెన్ ట్రైన్ రోల్ 0.4 జి గుళికలు ఎకరానికి నాలుగు కేజీలు చొప్పున లేదా కార్ట్ ఆఫ్ హైడ్రోక్లోరైడ్ రెండు గ్రాములు లీటర్ నీటి కలిపి పిచికారీ చేయాలన్నారు. అగ్గి తెగులు ఆకులపై బోదెదరంగు మచ్చలు ఏర్పడతాయి దాని నివారణకు ట్రై సైక్లోజోల్ 0.6 గ్రాములు ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలి అని అన్నారు. రైతులందరూ అప్రమత్తంగా ఉండి వ్యవసాయ శాఖ అధికారి సలహాలు తీసుకోవాలని కోరారు.



## ఓటర్లకు ఇబ్బందులు లేనివిధంగా పోలింగ్ కేంద్రాలు

అత్తిలి –సెప్టెంబర్ 21( ప్రభాత వార్త ):జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ . రామ్ సుందర్ రెడ్డి తణుకు అసెంబ్లీ నియోజకవర్గం ఈ ఆర్ ఓతో కలిసి క్షేత్రస్థాయిలో పోలింగ్ స్టేషన్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టర్ ఎస్ రామ్ సుందర్ రెడ్డి మాట్లాడుతూ ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకొనుటకు ఇబ్బంది లేని విధంగా పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు ఉండాలని ఆదేశించారు. తణుకు మండలం మండపాక పంచాయతీ ఎర్రనీళ్ల గుంట, ఇరగవరం మండలం రేలంగి పంచాయతీ గౌవళ్ళపాలెం ప్రజలు అదే గ్రామాలలో ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా పోలింగ్ స్టేషన్లు ఏర్పాటుకు నియోజకవర్గ ఈఆర్వో ప్రతిపాదించగా, వాటిని జిల్లా జాయింటు కలెక్టర్ పరిశీలించారు. . కొన్ని పోలింగ్ స్టేషన్లు శిధివస్థలో ఉన్న కారణంగా వాటికి అనుబంధంగా ఉన్న ప్రభుత్వ భవనాలను పరిశీలించారు. తణుకు నియోజకవర్గంలో 9 పోలింగ్ స్టేషన్లు మార్పుకు, రెండు కొత్త పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుకు, 64 పోలింగ్ స్టేషన్ల పేరు మార్పుకు ప్రతిపాదించడం జరిగిందని ఆయన అన్నారు. ఓటర్లు సంఖ్యను బట్టి పోలింగ్ స్టేషన్ల సామర్థ్యమును, సదుపాయాలను పెంచాలని ఆయన అన్నారు. వృద్ధులు, గర్భిణీ స్త్రీలు, వికలాంగులు సులువుగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా ర్యాంపును ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నియమనిబంధనలను కచ్చితంగా పాటించాలని ఎటువంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త పడాలని ఈ ఆర్ ఓ లను, ఎన్నికల సిబ్బందిని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు ఆయన వెంట తణుకు అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల అధికారి జెడ్. వెంకటేశ్వరరావు, తణుకు తహసిల్దార్ ఇఎన్ డి ప్రసాద్, అత్తిలి తహసిల్దార్ రామాంజనేయులు, ఇరగవరం తహసిల్దార్ మాలతి, తదితరులు ఉన్నారు.


## చంద్రబాబుకు మద్దతుగా రైతుల దీక్ష

అత్తిలి –సెప్టెంబర్ 21( ప్రభాత వార్త ):స్కిల్ డెవలప్ మెంట్ కేసులో ఎటువంటి ఆధారాలు లేకుండా నంద్యాల బస వద్ద చంద్రబాబు ను అరెస్ట్ చేసి రాజమండ్రి సెంట్రల్ జైల్ కు రిమాండ్ తరలించడాన్ని నిరసిస్తూ తణుకు నియోజకవర్గ తెలుగు రైతు నాయకులు కార్యకర్తలు 9వ రోజు రిలే నిరాహార దీక్ష లు చేశారు. తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ వారికి నల్లకండువాలు కప్పి దీక్షలుప్రారంభించారు. సాయంత్రం మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. ఆరిమిల్లి మాట్లాడుతూ నియోజకవర్గంలో చేపడుతున్న రిలే నిరాహార దీక్షలో చంద్రబాబు నాయుడు కు తోడుగా రైతు సోదరులందరూ భాగస్వాములై చంద్రబాబు నాయుడు కి సంఘీభావం తెలియజేశారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి దుర్మార్గమైన ఆలోచనతో తప్పుడు కేసులు బనాయించి ఆధారాలు లేకుండా జైల్లో పెట్టించి ఆ కేసు కోర్టులో ఓడిపోతే మరొక అక్రమ కేసు బనాయించే విధంగా కక్షపూరితంగా కుట్ర వ్యవహారం చేస్తున్నటువంటి నాయకుడు జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు. ఐఎఎస్ , ఐపీఎస్ అధికారులను తన తొత్తులుగా వాడుకుంటూ వారిని అన్ని విధాలుగా ప్రలోభాలకు గురి చేస్తూ అధికారులకు ఆదేశాలను ఇస్తూ చంద్రబాబునాయుడు ని మరింత ఇబ్బంది పెట్టే విధంగా వ్యవహరించడాన్ని రాష్ట్ర ప్రజలందరూ కూడా గమనిస్తున్నారని అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో 40 సెంటర్లలో నిర్విరామంగా ఎటువంటి అడ్డంకులు లేకుండా కొనసాగుతున్నటువంటి పరిస్థితి రాష్ట్రంలో ఉందని అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ సర్టిఫికెట్లు అందుకున్న యువత భవిష్యత్తును అంధకారంలోకి నెట్టుతున్నటువంటి వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. 44 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఎటువంటి అవినీతికి తావు లేకుండా రాష్ట్రం కోసం, రాష్ట్ర భవిష్యత్తు కోసం, యువత కోసం, భావితరాల భవిష్యత్తు కోసం చంద్రబాబు నాయుడు పని చేసినటువంటి వ్యక్తి అని అన్నారు. 2014 –2019 సంవత్సరాలలో నూతన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని రంగాలలోను ముందు పెట్టినటువంటి నాయకుడు చంద్రబాబు నాయుడు అని అన్నారు. న్యాయం,ధర్మం తప్పనిసరిగా చంద్రబాబు నాయుడు పక్షాన నిలుస్తుందని భవిష్యత్తులో వారికి పుట్టగతులు లేకుండా జగన్మోహన్ రెడ్డిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బంగాళాఖాతంలో కలిపేటటువంటి రోజులు దగ్గరలో ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కలగర హరచంద్రరావు, ముళ్లపూడి మృత్యుంజ్యాయప్రసాద్, సానబోయిన రామకృష్ణ, నల్ల భాస్కరరావు, ఆలపాటి కాశీ, అల్లూరి ధనరాజు, వల్లూరి గంగారావు, భూరుగుపల్లి ఆనంద్ రమేష్, కామన ఏడుకొండులు, చంద్రు వెంకటేసులు, పెండ్యాల ఎల్లపరాజు, పరిమి మల్లికార్జునరావు, వెలగల సత్యనారాయణ రెడ్డి, రాపాక నరేష్, కారుటూరి స్వామి, జుత్తిగా మహేష్, ముళ్ళపూడి వెంకటకృష్ణారావు, తోట యేసు, మెడికొండ నాగయ్య, గుమ్మల్లా హనుమంతు, నందిని బనాగరం, ఆత్మకూరు శివరామకృష్ణ పాల్గొన్నారు.

## మున్సిపల్ వర్కర్ల నూతన కార్యవర్గం ఎన్నిక

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నూతన కార్యవర్గ ఎన్నిక జరిగిందని యూనియన్ ఏలూరు జిల్లా అధ్యక్షుడు కూనపాముల విఘ్నేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సీపీఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వివరించారు. అధ్యక్షుడిగా కొత్తూరి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా ఇంగుర్తి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా బొక్కా శ్రీనివాసరావు, గౌరవాధ్యక్షుడిగా జేవీ.రమణరాజు, సహాయ కార్యదర్శిగా సోమయాజుల వీరప్రసాద్, కోశాధికారిగా కొత్తూరి శ్రీను, కమిటి సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు భజంత్రీ శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కుంచె వసంతరావు తదితరలు పాల్గొన్నారు.

## ఎన్నికల సిబ్బందితో సమావేశం



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం తహసీల్దార్ కార్యాలయంలో ఎన్నికల సిబ్బందితో ఆర్వో సూర్యనారాయణరెడ్డి గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితాలపై మార్పులు చేర్పులు, ప్రజల సౌకర్యార్థం కొత్త పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీనికి అంతా సహకరించాలని కోరారు. ఈసమావేశంలో మున్సిపల్ కమిషనర్ పి.భవానీప్రసాద్, తహసీల్దార్లు స్లీవ జోజి, మురళీకృష్ణ, డిప్యూటీ తహసీల్దార్ శేఖర్, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

## పోలింగ్ స్టేషన్ల రేషలైజేషన్ ప్రక్రియ క్రింద స్కిన్నెర పురం జేసీ రాక

.అత్తిలి –సెప్టెంబర్ 21( ప్రభాత వార్త ): ప్రతీ గ్రామంలో 2 కిలోమీటర్ల లోపు పోలింగ్ స్టేషన్ ఖచ్చితంగా ఉండాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ .రామ్ సుందరరెడ్డి అన్నారు .అత్తిలి మండలం స్కిన్నెర పురం గ్రామ సచివాలయాన్ని జేసీ సందర్శించారు పోలింగ్ కేంద్రాలలో గాలి , వెలుతురు ధారాళంగా వచ్చేలా చూడాలని జేసీ అన్నారు .1500 మంది ఓటర్లు దాటితే అదనపు పోలింగ్ కేంద్రం కోసం ప్రతిపాదనలు చేయాలని ఆదేశించారు .పోలింగ్ కేంద్రాలు చేర్పులు , మార్పులపై సమీక్షించారు .నియోజకవర్గ ప్రత్యేక అధికారి జెడ్



.వెంకటేశ్వరరావు , తాసిల్దార్ ఏవి. రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు .

## దుగ్గిరాల గ్రామ సచివాలయాన్ని ఆకస్మిక తనికీ చేసిన జెడ్పీ చైర్ పర్సన్

ప్రభాతవార్త–ఏలూరు : జిల్లాలోని పెదవేగి మండలం దుగ్గిరాల గ్రామ సచివాలయాన్ని జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. తనిఖీ సందర్భంలో సచివాలయ రిజిస్టర్లు పరిశీలించి వాటిలోని లోపాలను సరిచేసుకొని మరింత సమర్దవంతంగా నిర్వహించాలని మరియు సిబ్బంది అందరూ క్రమశిక్షణ మరియు సమయపాలన పాటిస్తూ ప్రజలకి పారదర్శకంగా సేవలు అందించాలని సూచించారు. అలాగే జగనన్న ఎంతో ప్రతిష్టాత్మక%శీ%గా ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయ వ్యవస్థ మరియు ప్రభుత్వ లక్ష్యాలను ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అందచేయాలని చైర్మన్ పద్మశ్రీ ఆదేశించారు.



## పోస్ట్ కార్డు ద్వారా సంఘీభావం

చాట్రాయి,సెప్టెంబర్21, ప్రభాతవార్త : చంద్రబాబుకు అండగా ఉంటామని తెలియజేస్తూ చాట్రాయి మండలం చనుబండ లో పోస్టుగా కార్డు ద్వారా సంఘీభావాన్ని తెలిపారు. రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉన్న చంద్రబాబుకు మేము అండగా ఉ ంటామంటూ మీరే తిరిగి ముఖ్యమంత్రి అవుతారంటూ చనుబండలో ఏలూరు జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సుమారు వెయ్యి మందికి పైగా పోస్ట్ కార్డులు రాశారు. జగన్ కావాలనే కేసులో ఇరికించారని మీకు మా పూర్తి అండదండలు ఉంటాయని మీరు తిరిగి వెంటనే రావాలంటూ ప్రార్థనలు చేస్తున్నట్లు ఆ కార్డులో పేర్కొన్నారు. మంచివారికి భగవంతుడు అండగా ఉ ంటారని మచ్చలేని మనిషిగా బయటకు వస్తారని ఆశిస్తున్నామనిఆయన అన్నారు. అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్రాన్ని



స్వర్ణాంధ్రప్రదేశ్ దిశగా మార్చిన ఘనత మీకే ఉందని అక్రమ కేసులు పెట్టిన వారికి తగిన మూల్యం చెల్లించక తప్పదని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పర్సా శ్రీనివాసరావు, ఫిరంగి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## డిఆర్డిఏ, వైఎస్ఆర్ కెపి ప్రాజెక్ట్ లో అంశాల్లో లక్ష్యాలు సాధించాలి : డిఆర్డిఏ పిడి

ప్రభాతవార్త–ఏలూరు : జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, వైఎస్ఆర్‌కేపి ప్రాజెక్టులో జరుగుతున్న అన్నీ అంశాలలో వెనుకబడిన మండలాల వారి పనితీరును మెరుగుపరచుకొని లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని డిఆర్డిఏ పిడి డా. ఆర్.విజయరాజు సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. స్థానిక వట్లూరులోని టిటిడిసిలో గురువారం డిఆర్‌డిఏ, వైఎస్ఆర్‌కేపి సిబ్బంది అయిన పియంలు, డిపియంలు, ఎపియంలు, సిసిలు తదితరులతో డిఆర్డిఏ పిడి డా. ఆర్. విజయరాజు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నవరత్నాలలో పేదలందరికి ఇళ్ళు సంబంధించి బిబిఎల్ నుంచి బిఎల్ వరకు ఈ నెలలో 5 వేల మంది లబ్దిదారులతో ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయాన్ని అత్యంత ప్రాధాన్యతాంశముగా తీసుకుని త్వరితగతిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పాల్గొన్న సెర్ప్ ఉద్యోగులు తమకు ప్రభుత్వం ప్రకటించిన 23 శాతం జీతాలు పెంపుదల చేసినందుకు అన్నీ యూనియన్లు ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



## డిప్యూటీ సీఎం కొట్టు రూ.10 వేలు ఆర్థిక సహాయం

తాడేపల్లిగూడెం,సెప్టెంబర్21,ప్రభాతవార్త : ఫొటో,వీడియో జర్నలిస్టు చెట్టే సుదర్శన్ (చిన్న) కుటుంబాన్ని వైకాపా యువ నాయకులు కొట్టు విశాల్ గురువారం పరామర్శించారు. చిన్న ఈ నెల 13వ తేదీన హఠాన్మరణానికి గురయ్యారు. గతంలో సిటీ కేబుల్ లో కెమెరామెన్ గా పని చేసారు. స్థానిక కడకట్లలో నివసిస్తున్న చిన్న కుటుంబాన్ని విశాల్ పరామర్శించారు. స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (దేవదాయ ధర్మాదాయ శాఖ) కొట్టు సత్యనారాయణ కూడా చిన్న మృతి వార్త తెలుసుకుని తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు. మంత్రి కొట్టు అసెంబ్లీ సమావేశాలు ఉండడంతో తండ్రి దిశా నిర్దేశం మేరకు ఆయన తనయుడు కొట్టు విశాల్ కెమెరామెన్ చిన్న కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అతి పిన్న వయసులో చిన్న మృతి చెందడం చాలా బాధాకరమని విచారం వ్యక్తం చేసారు. చిన్న చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చిన్న కుటుంబానికి 10,000 రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేసారు. ప్రభుత్వపరంగా చిన్న కుటుంబానికి అవసరమైన సహాయ,సహకారాలు అందించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని తెలియజేసారు. ఈయన వెంట సీనియర్ జర్నలిస్ట్ కట్రెడ్డి రామకృష్ణ, ఏపీయూడబ్ల్యూజే జిల్లా



కన్వీనర్ గజపతి ప్రసాద్, తాడేపల్లిగూడెం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చిక్కాల రామకృష్ణ, ఉపాధ్యక్షులు శీలి రాజు, ఆర్.కె.న్యూస్ వీడియో జర్నలిస్ట్ ఆలీ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ చిక్కాల రామకృష్ణ మాట్లాడుతూ ఫొటో జర్నలిస్టుగా, వీడియో జర్నలిస్టుగా ఎంతో భవిష్యత్తు ఉన్న చిన్న ఆకస్మిక మరణం చాలా విచారకరమన్నారు. ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ఉదార స్వభావంతో దాతృత్వాన్ని చాటడం పట్ల ప్రెస్ క్లబ్ తరపున కృతజ్ఞతలు తెలియజేసారు. చిన్న కుటుంబాన్ని ప్రభుత్వం తరపున ఆదుకుంటామని ప్రకటించడం పట్ల ఏపీయూడబ్ల్యూజే జిల్లా కన్వీనర్ గజపతి ప్రసాద్ ధన్యవాదాలు తెలియజేసారు.

## మున్సిపల్ కార్మికుల నిరసన

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : మున్సిపల్ కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం జంగారెడ్డిగూడెం మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈస ందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏలూరు జిల్లా అధ్యక్షుడు కూనపాముల విఘ్నేష్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలపై దశల వారీగా ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు కొత్తూరి





నాగేశ్వరరావు, కార్యదర్శి బొక్కా శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు ఇంగుర్తి నాగేశ్వరరావు, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## జంగారెడ్డిగూడెంలో ప్రపంచ శాంతి దినోత్సవం

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం జంగారెడ్డిగూడెంలో ప్రపంచ శాంతి దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏలూరు రోడ్డులో మామిడి మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కొవ్వూరు రోడ్డులో ఎలిమెంటరీ విద్యార్థులకు విద్యాసామాగ్రిని అందజేశారు. అలాగే, అమ్మనాన్న అనాథ శరణాలయానికి బీరువా, నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి.భవానీప్రసాద్, సిఐ రాజేష్, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గట్టిం మాణిక్యాలరావు, లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు పంతగాని వెంకన్న, అట్లూరి సురేష్,మద్దిపాటి నాగేశ్వరరావు, శేషు, భవిరిశెట్టి మురళీ, ఆర్‌సీ ఎర్రం రాజు, రాజాన పండు, కొండపల్లి పండు, వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.





# మతసామరస్యానికి ప్రతీకగా..

**నేడు ఊరూరా గణపయ్య విగ్రహాలు కొలువుదీరతాయి. వాటి తయారీలో మహిళలూ పాలు పంచుకోవడం చూస్తున్నాం అయితే కర్ణాటకలో ఓ ముస్లిం మహిళ వినాయకులను తీర్చిదిద్దుతూ మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తోంది.**

సుమన్ హావేరిది పేదకుటుంబం. పెరిగిందేమో కర్ణాటకలోని హంగల్. పెళ్లయ్యాక బతుకుదెరువు కోసం వీళ్ల కుటుంబం హుబ్బళ్లికి మారింది. భర్తకు సాయంగా ఉండటం కోసం ఏదైనా పనిలో కుదురుకోవాలి. అనుకుంటున్న తనకు గణపతి విగ్రహాలు తయారుచేసే చోట అవకాశమొచ్చింది. మొదట నేను చేయనన్నా. హిందూ దేవుళ్లను తయారు చేయడానికి సంకోచించి కాదు. నాకు దానిపై పూర్తి అవగాహన లేదన్న భయం. శిక్షణ ఇస్తామన్నాక సరేనన్నా. తొలిరోజుల్లో అందరూ విచిత్రంగా చూసినా నేను పట్టించుకునే దాన్ని కాదు. ఎంత సేపూ నా దృష్టి అందమైన దేవుని ప్రతిమను తీర్చిదిద్దడంపైనే ! రోజుకు 1-2 బొమ్మలను స్వయంగా చేస్తా. ఇతరుల వాటికీ రంగులను అద్ది, అందంగా ఎలా మలచాలా అని ఆలోచిస్తా. అందరూ బాగుందని ప్రశంసిస్తోంటే ఆనందమేస్తుంది. మతాలు వేరైనా మనమంతా ఒకటే అని చాటడమే నా ఉద్దేశమనే సుమన్ నాలుగేళ్లుగా వినాయక విగ్రహాలను తయారు చేస్తోంది. అన్నట్టూ ఈమె బృందం రూపొందించేది మట్టి విగ్రహాలు. వాటిని తీర్చిదిద్దడానికి సహజ రంగులనే వాడతారట. దీనికోసం పోరుబందర్ నుంచి మట్టి తెప్పించుకుంటారు. 'గణపతి పూజంటేనే ప్రకృతి హితం, స్థాయి, లింగ భేదాల్లేకుండా అందరూ కలిసి చేసుకునేదని అర్థం. ఆ రెంటినీ మేం పాటిస్తున్నా'మని గర్వంగా చెబుతోందీమె. వీళ్ల తయారు చేసే విగ్రహాలు దేశం మొత్తానికీ పంపిణీ అవుతున్నాయి. ❑

# చట్టసభల్లో మగువ పాగా!





సృష్టికి మూలం ఆమె. కానీ రాజకీయ యవనికపై చరిత్ర సృష్టించడానికి ఆమెకు మూడు దశాబ్దాలు పట్టింది. అవనిని అమ్మగా భావించే ఈ దేశంలో ఇంతి పాత్ర కొంతే. ఎలాగైతేనేం ఎట్టకేలకు ప్రజా సేవలో ఆమెకు మరింత ప్రాతినిధ్యం కట్టబెట్టే చట్టానికి ముందడుగు పడింది. అమ్మగా ఇంటిని చక్కబెట్టిన ఆమెకు పాలనలోనూ విస్తృతావకాశాలు కల్పిస్తే దేశమూ బాగుపడుతుంది. పాశ్చాత్య దేశాల చట్టసభల్లో ఏనాడో పాగా వేసిన మగువ అక్కడి రాజకీయాల్లో తెగువ చూపించిన సందర్భాలు అనేకం.

దేశంలోని మెజారిటీ పార్టీల మద్దతున్నప్పటికీ, చట్టసభల్లో మహిళలకు 33 శాతం సీట్లు ఇవ్వడానికి ఉద్దేశించిన ఈ బిల్లు 27 ఏళ్లుగా ఎదురు చూస్తూనే ఉంది. ఇది అమలయితే ప్రపంచ వ్యాప్తంగా చట్టసభల్లో స్త్రీలకు రిజర్వేషన్ కల్పిస్తోన్న 64 దేశాల్లో భారత ఒకటిగా నిలబడనుంది.

1951-2009 మధ్య లోకసభలో మహిళా సభ్యుల సంఖ్య రెండంకెల శాతాన్ని దాటలేదు. ఆ తర్వాతే ఇది 10 శాతానికి చేరుకుంది ఆపైనా.. మందకొడిగానే ఉంది.

గతేడాది వరల్డ్ ఎకనామిక్ ఫోరంవిడుదల చేసిన గ్లోబల్ జెండర్ గ్యాప్ రిపోర్ట్ జాబితాలో మొత్తం 146 దేశాలకుగానూ భారత్ 135వ స్థానంలో ఉండటం లింగ అసమానతకు నిదర్శనం.

దేశ రాజకీయ చరిత్రలో మహిళల్లో ఒక ప్రధాని (ఇందిరాగాంధీ), ఇద్దరు రాష్ట్రపతులు (ప్రతిభాపాటిల్, ద్రౌపది ముర్ము) మాత్రమే ఉన్నారు. 15మంది మహిళలు ముఖ్యమంత్రులయ్యారు. మమతాబెనర్జీ (పశ్చిబంగ), షీలాదీక్షిత్ (ఢిల్లీ), జయలలిత (తమిళనాడు) అత్యధిక కాలం పాలించిన ముఖ్యమంత్రులు. 17 రాష్ట్రాల్లో ఇంతవరకూ సారథ్యం వహించలేదు.

సామాజికంగా వెనుకబడిన వారికి స్వాతంత్ర్యానంతరం రిజర్వేషన్ల రూపంలో కొత్త అవకాశాలు వస్తే భారతీయ మహిళలు మాత్రం ఉన్న రిజర్వేషన్లను కోల్పోయారు. అదెలాగంటే, 1935-భారత ప్రభుత్వ చట్టం రాష్ట్రాల చట్టసభల్లో 41 సీట్లు, సెంట్రల్ లెజిస్లేచర్‌లో పరిమిత సీట్లను మతాల వారీగా వివాహిత మహిళలకు కేటాయించింది. అయితే, ఈ అవకాశం స్త్రీలను స్వాతంత్రోద్యమం నుంచి దూరం చేయడానికి బ్రిటిషర్లు చేసిన కుట్రగా భావించిన మహిళాసంఘాలు దీన్ని వ్యతిరేకించాయి. అప్పటి పెద్దల సభ లక్ష్యం 'భారత మహిళలకు కావాల్సింది సమానత్వమే తప్ప రిజర్వేషన్లు కాదంటూ పూర్తిణ బెనర్జీ, సరోజిని నాయకుడు, రేణుకా రేలు వాదించారు. అందుకే స్వాతంత్ర్యానంతరం జరిగిన రాజ్యాంగ నిర్మాణంలో దీన్ని పరిగణనలోకి తీసుకోలేదు.

**మన దేశంలో ఇలా...** ప్రస్తుతం లోక్‌సభ 543 మంది సభ్యులుంటే మహిళాఎంపీల సంఖ్య 82 మాత్రమే! త్రిపుర అసెంబ్లీలో అత్యధికంగా 15% మంది ఉంటే మిజోరంలో ఒక్క మహిళా ఎమ్మెల్యే కూడా లేరు. ఇక, ఈ మహిళా రిజర్వేషన్ బిల్లుతో అన్ని రాష్ట్రాల్లోనూ సమీకరణాలు మారనున్నాయి. లోక్‌సభలో 181 సీట్లు స్త్రీలకే దక్కుతాయి. తెలుగు రాష్ట్రాల్లో.. తెలంగాణ అసెంబ్లీలో 119 సీట్లకు 40, ఏపిలో 175 సీట్లకు 58 అతివలకే కేటాయించాల్సి వస్తుంది.



యూఎన్‌విమెన్ రిపోర్టు ప్రకారం ప్రస్తుతం ప్రపంచ రాజకీయ వేదికపై మహిళల శాతం 24.3గా ఉంటే, అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో ఇది 15 శాతమే. సౌదీ అరేబియా వంటి ఇస్లామిక్ దేశాల్లో మాత్రం ఈ పర్సెంటేజ్ మెరుగ్గా ఉండటం విశేషం. మన పొరుగునున్న బంగ్లాదేశ్, పాకిస్థాన్ సహా 30 దేశాలు అతివలకు గరిష్ఠ పాలనావకాశాలు కల్పించడానికి ప్రత్యేక చట్టాలను రూపొం దించుకున్నాయి. ఫ్రాన్స్, ఇటలీ, అర్జెంటీనా వంటి 70 దేశాలు ప్రత్యేక కోటా అమలు చేస్తున్నాయి. ❑



# ఇంగువతో అందం..

**ఇంగువ వంటల్లో వాడే మంచి సుగంధ ద్రవ్యం ఇది. ఆసఫోటిడా అని కూడా దీన్ని పిలుస్తారు.** మన దేశీ వంటకాల్లో ఇంగువని చాలా విరివిగా వాడుతుంటాం. దీనిలోని సహజ లక్షణాలు అనేక వ్యాధులను నయం చేయడానికి శక్తివంతంగా పనిచేస్తాయి. ఇంగువను పూరాతన కాలం నుంచి అజీర్తికి ఇంటివైద్యంగా ఉపయోగిస్తున్నారన్న విషయం తెలిసిందే. అయితే ఇంగువను చర్మ సంరక్షణలోనూ ఉపయోగిస్తారన్న విషయం మీకు తెలుసా? మృతకణాలు తొలగించి ముఖం కాంతివంతంగా మారడానికి ఇంగువ ఉపయోగిస్తారు.

◆ రెండు స్పూన్ల ముల్తానీ మట్టిలో స్పూను తేనె, చిటికెడు ఇంగువ, స్పూను రోజ్‌వాటర్ వేసి చక్కగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి పూతలా వేసి ఇరవై నిమిషాలపాటు ఆరబెట్టాలి. తరువాత చల్లని నీటితో కడిగేయాలి. ఈప్యాక్‌ను వారంలో రెండుసార్లు వేయడం వల్ల మొటిమలు, నల్లమచ్చలు, ముడతలు పోతాయి. చర్మం పొడిబారడం తగ్గ ముఖం పట్టి కాంతిమంతమవుతుంది.

◆. తేనె ఇంగువ సూపర్ కాంబినేషన్. ఈ రెండింటిలోనూ యాంటీబాక్టీరియల్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. దీన్ని క్లెన్సర్‌గా ఉపయోగించడం వల్ల ముఖంపై ఉన్న ఆక్టీరియాను తొలగించవచ్చు. ఈ ఫేస్‌ప్యాక్ వల్ల చర్మంపై ముడతలు, మచ్చలు తగ్గి యవ్వనంగా కనిపిస్తారు. ❑

# పరిష్కరించుకునే నేర్పు కావాలి !



భార్యాభర్తల బంధం బాగుండాలంటే ఒకరిపై మరొకరికి ప్రేమ ఉంటేనే సరిపోదు. సర్దుబాట్లు కావాలి. సమస్యల్ని అర్థం చేసుకునే ఓర్పు, వాటిని చాకచక్యంగా పరిష్కరించుకోగలిగే నేర్పు ఉండాలి. అప్పుడే కలకాలం సంతోషంగా ఉండొచ్చు.

◗ ఉద్యోగాలు, పిల్లల చదువులు, ఇంటి పనులు.. చక్కపెట్టుకోవడంతోనే ఏళ్లు గడిచిపోతుంటాయి. ఈ క్రమంలో కొన్నాళ్లు జీవితం యాంత్రికంగానే సాగుతుంది. ఇలాంటప్పుడు అభద్రతతో పాటు, అలకలూ, గొడవలూ ఏర్పడుతుంటాయి. మరి ఈ పరిస్థితిని అధిగమించి సంతోషంగా ఉండాలంటే బాధలకీ, బాధ్యతలకీ దూరంగా కాసేపైనా ఏకాంతంగా గడపడానికి ప్రయత్నించండి. అప్పుడు కేవలం మీకోసం మీరే మాట్లాడుకోండి. ఇది మీ మధ్య ఉన్న అసంతృప్తులను దూరం చేస్తుంది.

◗ భార్యాభర్తలు అయినంత మాత్రాన ప్రతీది డిమాండ్ చేస్తూ మాట్లాడటం సరికాదు. అలాగని ప్రతిసారీ ఒకే విషయాన్ని ఎత్తిచూపడమూ సరికాదు. ఇద్దరి మధ్యా చోటు చేసుకున్న వాదన ఏదయినా సరే. అది నిజాయతీగా సాగాలి. స్పష్టత ఉండాలి. అయినప్పటికీ వాదన పెరుగుతోందనుకుంటే దానికి కొంత విరామ ఇవ్వండి. అప్పుడు మీకు ఆలోచనా శక్తి పెరుగుతందని. ఈ గొడవల్ని ఇతరులతో చర్చించడం కంటే ఏకాంతంగా కూర్చుని ఆలోచించడం వల్లే సులువుగా పరిష్కారమవుతాయి.

◗ సమస్య చిన్నదైనా.. భాగస్వామి చెబుతుంటే వినండి. పరిష్కారానికి సాయం చేయండి. పట్టించుకోకపోతే అది అహంగా మారొచ్చు. ఎదుటివారి బాధ మరింత పెరిగే ప్రమాదం ఉంది. అందుకే అవతలివారు చెప్పేది పూర్తిగా వినడం మంచిది. ❑

# గోళ్లు పొడవుగా పెరగాలంటే..

గోళ్లు.. పొడవుగా అందంగా ఉండాలని ప్రతి అమ్మాయి కోరుకుంటుంది. కానీ కొందరిలో కొద్దిగా పెరగగానే విరిగిపోతుంటాయి. కొంతమందికి అసలు పెరగవు. దీంతో నెయిల్ పెయింట్ వేసుకోవలంటే ఇబ్బంది, గోళ్లను చక్కగా పెంచే ఈ ఐదు చిట్కాలు పాటించి చూడడి. గోళ్ల పెరుగుదలను ప్రోత్సహించడంలో ఆలివ్ ఆయిల్ ముందుంటుంది. దీనిలోని విటమిన్ 4 గోళ్లకు పోషణ అందించి చక్కగా పెరిగేలా చేస్తుంది. రాత్రి పడుకోబోయే ముందు కొద్దిగా ఆలివ్ ఆయిల్‌ను గోళ్లమీద రాసి



మర్దన చేయాలి. రోజూ ఇలా చేయడం వల్ల గోళ్లకు రక్తప్రసరణ చక్కగా జరిగి గోళ్లలో పెరుగుదల కనిపిస్తుంది.

టీస్పూను యాపిల్ సైడర్ వెనిగర్‌లో టీస్పూను వెల్లుల్లి తరుగు వేసి చక్కగా కలపాలి. ఈ మిశ్రమాన్ని గోళ్లపై రాసి పదినిమిషాల తరువాత కడిగేయాలి. క్రమం తప్పకుండా ఇలా చేస్తే గోళ్లు విరగకుండా చక్కగా పెరుగుతాయి.

వెల్లుల్లి రెబ్బను రెండు ముక్కలు చేసి గోళ్లపై పదినిమిషాలపాటు రుద్దాలి. కొద్ది రోజుల్లోనే గోళ్ల పెరుగుదల కనిపిస్తుంది. ఆరెంజ్ జ్యూస్‌ను గోళ్లకు పూతలా అప్లైచేసి పదినిమిషాలపాటు రుద్దాలి. తరువాత గోరువెచ్చని నీటితో కడిగేయాలి. ఇది గోళ్లను అందంగా పెరిగేలా చేస్తుంది. ఇవన్నీ చేయలేకపోతే కొబ్బరినూనెను గోళ్లపై రాసి రోజూ మర్దన చేయాలి. కొబ్బరినూనెలోని ఫ్యాటీ ఆమ్లాలు, ఇతర పోషకాలు గోళ్ల పెరుగుదలకు దోహద పడతాయి. ❑



# దోమల బెడదా !

**ఈ కాలంలో దోమలు బాగా పెరుగుతాయి. అవి కుట్టాయంటే డెంగీ, మలేరియా వంటివి వస్తాయని భయం. తరిమికంట్టే చిట్కాలివిగో..**

❖ నిమ్మకాయను కట్‌చేసి కొన్ని లవంగాలను అందులో గుచ్చాలి. వాటిని గదిలో లేదా హాల్‌లో పెట్టాలి. ఆ వాసనకు దోమలు ఇంట్లోకి రాకుండా ఉంటాయి.

❖ వెల్లుల్లి రెబ్బలను నీటిలో కొద్దిసేపు నానబెట్టాలి. మెత్తగా పేస్ట్‌చేసి, దాని రసాన్ని బాటిల్‌లో పోసి గదిలో స్ప్రే చేస్తే సరి. వెల్లుల్లిలో ఉండే సల్ఫర్ దోమలనే కాదు ఈగలు, కీటకాలను లోపలికి రానివ్వకుండా చేస్తుంది.

❖ కొన్ని కర్పూరం ముక్కలను వెడల్పాటి గిన్నెలో నీరు పోసి అందులో వేయండి. ఆ వాసనకు దోమలు బయట నుంచి ఇంటిలోనికి వచ్చే అవకాశం ఉండదు.

❖ పుదీనా మొక్కలను గదిలో కానీ, హాల్‌లోగానీ ఉంచండి. కూరలకు గూభాళింపు తెచ్చే దీని సువాసన దోమలకు గిట్టదు. మింట్ ఆయిల్‌ను తెచ్చుకొని కొబ్బరినూనెలో కలిపి ఒంటికి రాసుకున్నా మంచిదే. ❑




# పెసరపప్పుతో కాంతిమంతంగా..

పొట్టు ఉన్న పెసర పప్పుని నాలుగు టీస్పూన్లు తీసుకుని రెండు గంటలు నానబెట్టి పేస్టు చేయాలి. ఈ పేస్టులో టీస్పూను ఆరెంజ్ పీల్ పొడి, టీస్పూను గంధం పొడి వేసి చక్కగా కలపాలి. ఈ పేస్టుని ముఖానికి పూతలా వేసి పదినిమిషాలు ఆరనివ్వాలి. తరువాత కొద్దిగా నీటితో తడిచేసి మర్దన చేసి కడిగేయాలి. వారానికి మూడు సార్లు ఈ ప్యాక్ వేసుకుంటే ముఖం కాంతిమంతంగా అదంగా కనిపిస్తుంది. ❑

# కళ్లు ఉబ్బినట్లుగా కనిపిస్తుంటే..

**కొంత మందికి ఉదయం** నిద్రలేవగానే కళ్ల ఉబ్బినట్లుగా కనిపిస్తాయి. అయితే చల్లటి నీటితో ముఖం శుభ్రం చేసుకోగానే ఉబ్బిన కళ్ల మళ్లీ మామూలుగా అయిపోతాయి.



అయితే ఇలా చేసిన తర్వాత కూడా కళ్లు ఉబ్బినట్లుగానే ఉంటే ఏదో సమస్య ఉందని భావించాలంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో కొన్ని చిట్కాలు పాటించడం ద్వారా ఈ సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చని వారు సూచిస్తున్నారు.

**. ఈ చిట్కాలతో...**

◗ నీటి శాతం అధికంగా ఉండేకూరగాయలు, పండ్లను ఆహారంలో భాగం చేసుకోవాలి.

◗ టీ, కాఫీ, కార్బొనేటెడ్ ఎనర్జీ డ్రింకులు, ఆల్కహాల్.. తదితర పానీయాలను తరచుగా తీసుకోవడం వల్ల కళ్లు ఉబ్బిపోయి అందవిహీనంగా తయారవుతాయి. కాబట్టి వాటికి సాధ్యమైనంత దూరంగా ఉండడం మంచిది.

◗ కొత్తిమీరను డైట్‌లో చేర్చుకోవడం వల్ల వేగంగా ఈ సమస్య నుంచి బయటపడచ్చు. ఎందుకంటే కొత్తిమీర మూత్ర పిండాల ద్వారా వ్యర్థ పదార్థాలు. మలినాలను వడపోసి బయటకు పంపించేస్తుంది. సూప్స్, సలాడ్లలో కొత్తిమీరను కలిపి తీసుకుంటే మరికొన్ని ఆరోగ్య ప్రయోజనాలు కూడా సొంతం చేసుకోవచ్చు. ఈ క్రమంలో దోసకాయ, కొత్తిమీర, టొమాటో.. తదితర పదార్థాలతో తయారుచేసిన జ్యూస్ తీసుకోవడం వల్ల ఉబ్బిన కళ్లనుంచి వేగంగా ఉపశమనం పొందవచ్చు. మరి ఆ జ్యూస్ తయారీ గురించి తెలుసుకుందాం.

**జ్యూస్‌కు కావాల్సిన పదార్థాలు :** దోసకాయ, వాము ఆకులు, టొమాటో, కొత్తమీర-కొంచెం, నిమ్మరసం-టీస్పూన్

**తయారీ :** పైన పేర్కొన్న కూరగాయలన్నింటినీ ముందుగా శుభ్రంగా కడిగి చిన్న చిన్న ముక్కలుగా చేసుకోవాలి. అనంతరం మిక్సీలో వేసి జ్యూస్ లాగా తయారుచేసుకోవాలి. దీనికి నిమ్మరసాన్ని కలిపి వెంటనే తాగాలి.

ఇలా కొద్ది రోజుల పాటు క్రమం తప్పకుండా తాగితే ఉబ్బిన కళ్లు తిరిగి సాధారణ స్థితికి చేరుకుంటాయి. ఈ చిట్కాలు పాటించినా సమస్య తగ్గకపోగా. దురద, మంట, ఎరుపెక్కడం.. లాంటి సమస్యలు ఎదురవుతుంటే మాత్రం ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలి. ❑



# ఇద్దరు భార్యలు ఎందుకంటే..

వినాయకుని వివాహం గురించి చక్కటి పౌరాణిక గాథ.. ప్రళయవేళ శ్రీ మహావిష్ణువు నాభినుండి వచ్చి తామరపువ్వుపై బ్రహ్మా అవతరించాడు. ప్రళయానంతరం విష్ణువు మేల్కొని జీవనసృష్టి కార్యకలాపాన్ని ప్రారంభించమని తన కొడుకైన బ్రహ్మను ఆదేశించాడు. బ్రహ్మా సృష్టి ఆరంభిచాడు. కానీ అంతా వక్రంగా వుంది. అప్పటికి ఎన్నో కల్పాలలో సృష్టి చేస్తూ వస్తున్న బ్రహ్మకు ఈ పరిణామం ఆశ్చర్యం కలిగించింది. ఆలోచనలో పడ్డాడు. అప్పుడు నారదుడు కార్యారంభానికి ముందు వినాయక పూజ చేయనందువల్లే ఈ వైకల్పికము వచ్చిందని గణేశ అర్చనం చేయమని బ్రహ్మకు బోధించాడు. బ్రహ్మా వినాయకునికై కఠోర తపస్సు చేశాడు. ప్రత్యేకమైన వినాయకుడు బ్రహ్మా అంతర్యాన్ని గ్రహించి జ్ఞానం, క్రియలనే శక్తులను ఉపాసించమని బోధించాడు. బ్రహ్మా ఆ ఉపాసన చేశాడు. అప్పుడు ఆ రెండు శక్తులు సిద్ధి, బుద్ధి అనే రూపాలతో ప్రత్యక్షమయ్యాయి. బ్రహమ్మ కోరిక మేరకు వారిరువురూ ఆయన కుమార్తెలుగా జన్మించారు. ఆ తరువాత బ్రహ్మా చేసిన సృష్టి సక్రమముగా కొనసాగింది. సిద్ధి బుద్ధులు యౌమనవతుల య్యారు. వారి వివాహం చేయాలని బ్రహ్మా సంకల్పించాడు. ఈఓగా నారదుడు కథ నడిపి సిద్ధిబుద్ధులు గణేవుని కోరుతున్నారని ఆయనకు చెప్పాడు. వినాయకుడు అంగీకరించాడు. తరువాత గణేశుడు మిమ్మల్ని కోరుతున్నాడని వారిద్దరికీ చెప్పాడు. బ్రహమ్మ సమక్షంలో వినాయకుడికి పెళ్లి జరిగింది. నూతన వధూవరులను ఆశీర్వదించి నారదుడు వినాయకునివైపు ఆశ్చర్యంగా చూశాడు. అతని అంతర్యాన్నిగ్రహించిన వినాకుడు నారదా! మా మధ్య కలహం వస్తుదని నీవు భావించావు. ఈ సిద్ధిబుద్ధి ఎవరోకాదు, నా అంతరంగిక శక్తులైన జ్ఞానం, క్రియ, అందుకే మేము మళ్ళీ ఒకటయ్యాం. నీ కలహ చింతన లోకోపకారమైంది. భవిష్యత్ మానవుడు సిద్ధిబుద్ధి సమేతుడనైన నన్ను ఆరాధిస్తే వారికి సమస్త విఘ్నాలు తొలగి సఖశాంతులు కలుగుతాయని చెప్పాడు. ఇది వినాయకుడి పెళ్ళికథ అంతర్యం.

ఆధ్యాత్మికం



# హైదరాబాద్ చేరిన వన్డే వరల్డ్‌కప్‌ట్రోఫీ



**హైదరాబాద్:** ప్రపంచదేశాలను చుట్టివచ్చిన వన్డే వరల్డ్‌కప్‌ట్రోఫీ హైదరాబాద్‌కు చేరుకుంది. కొన్ని రోజులక్రితమే భారత్‌లోకి వచ్చిన ట్రోఫీ ముందుగాచెన్నై వెళ్లింది. అక్కడ ట్రోఫీని తమిళనాడు సీఎం స్టాలిన్ ఆవిష్కరించారు. అక్కడినుంచి ఈట్రోఫీ హైదరాబాద్ వచ్చింది. ఇక్కడిప్రముఖ కట్టడం చార్మినార్‌ద్ద ట్రోఫీని ప్రదర్శించారు. చార్మినార్‌ముందుట్రోఫీ ఉన్న ఫోటోలు సోషల్‌మీడియాలో మరింత వైరల్ అయ్యాయి. పూర్తి భారత్ వేదికగా ఈ మెగా టోర్నీ జరుగుతోంది.

ఈ టోర్నీపై ఫ్యాన్స్‌కూడా భారీ అంచనాలుపెట్టుకున్నారు. భారత్‌లో జరుగుతున్న ప్రపంచకప్‌లో టీమిండియా చెలరేగాలని, ట్రోఫీముద్దాడాలని ముచ్చటపడుతున్నారు. ఈక్రమంలోనే వరల్డ్‌కప్‌కోసం టీమిండియా కొత్తజెర్సీని కూడా తాజాగా ఆవిష్కరించారు. ఇక ట్రోఫీపరంగా హైదరాబాద్ వచ్చిన ట్రోఫీని వరల్డ్‌కప్ మ్యాచ్‌లుజరిగే వేదికలన్నింటిలోను తిప్పుతున్నారు. మొత్తం పదినగరాల్లో ప్రపంచకప్ మ్యాచ్‌లు జరుగుతున్న సంగతి తెలిసిందే. వచ్చేనెల ఐదునుంచి ప్రపంచకప్‌మ్యాచ్‌లు ప్రారంభం అవుతున్నాయి. తొలిమ్యాచ్‌లో గత కప్ ఫైనలిస్టులు న్యూజిలాండ్, ఇంగ్లండ్‌జట్లు తలపడతాయి. ఆస్ట్రేలియాతో చెన్నై వేదికగాజరిగే మ్యాచ్‌తోభారత్‌జట్టు తమ ప్రపంచకప్ జర్నీ ప్రారంభిస్తుంది. 14వతేదీ పాకిస్థాన్‌తో భారత్ తలపడుతుంది.

# బాబర్ ర్యాంకుపై కన్నేసిన శుభ్‌మన్‌గిల్





**న్యూఢిల్లీ:** టీమిండియా యువటైగర్ శుభ్‌మన్‌గిల్‌మంచి ఫామ్‌లో ఉన్నాడు. భారత్ తరపున ఈ ఏడాది ఎక్కువసెంచరీలుచేసిన ప్లేయర్‌గా నిలిచాడు. బంగ్లాదేశ్‌పై చేసిన సెంచరీ ఈ ఏడాది ఆతనికి ఆరోశతకం. ఆసియాకప్‌లో చెలరేగిన గిల్ ఈటోర్నీ టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఈ టోర్నీలో 75.50 సగటుతో 302 పరుగులుచేసిన గిల్ ఐసిసి వన్డే బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో కెరీర్ అత్యుత్తమంగా రెండోర్యాంకు చేరుకున్నాడు. భారత జట్టు ఆసియాకప్ విజయంలో గిల్ రాణింపుకూడా కీలకమే. ఇపుడు గిల్‌వన్డే ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో ఉన్న పాక్ కెప్టెన్ బాబర్ ఆజమ్ రికార్డుపై కన్నేసాడు. ప్రస్తుతం గిల్‌వద్ద 814 రేటింగ్ పాయింట్లున్నాయి. బాబర్ 857 రేటింగ్‌తో టాప్ బ్యాటర్‌గా ఉన్నాడు. ప్రపంచకప్‌కు ముందు ఆసీస్‌తో భారత జట్టు మూడు వన్డేలు ఆడుతుంది. కానీ పాకిస్థాన్ ఎలాంటి సిరీస్ ఆడటంలేదు. దీనితో బాబర్‌ను పక్కకునెట్టి వన్డే బ్యాటర్లలో ఫస్ట్‌ప్లేస్‌కు రావడం ఖాయం అన్న అంచనాలుపెరిగాయి. మూడు వన్డేల్లో గిల్ తనస్తాఆమేరకు రాణించి కనీసం 200 పరుగులుచేయాలి. అప్పుడే బాబర్‌ను వెనుక్కునెట్టి వన్డేబ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో టాప్ స్పాట్ అందుకుంటాడు. శుక్రవారంనాడు భారత్ ఆసీస్ తొలి వన్డే జరుగుతుంది. ఈ సిరీస్‌లో తొలతి రెండు వన్డేలకు సీనియర్లు లేరు. భవిష్యత్తు కెప్టెన్‌గా భావిస్తున్న గిల్ ఆసీస్ మూడు వన్డేల్లో చెలరగాలని ఫ్యాన్స్ మద్దతిస్తున్నారు.



## మూడు వన్డేల సిరీస్‌కు ఈ ఇద్దరు ఆసీస్ బ్యాటర్లు దూరం

**మొహాలి:** మూడు వన్డేల సిరీస్‌లోభాగంగా భారత్‌తో జరగనున్న తొలి వన్డేకు ముందు ఆస్ట్రేలియాకు బిగ్‌షాక్ తగిలింది. ఆ జట్టు స్టార్ ఆల్‌రౌండర్ గ్లెన్ మ్యాకర్స్‌వెల్, మిచెల్‌స్టార్క్ తొలివన్డేకు దూరం అయ్యారు. ఈ విషయాన్ని జట్టు కెప్టెన్ ప్యాట్‌కమిన్స్ స్వయంగా వెల్లడించాడు. ఫిట్‌నెస్ సమస్యల నేపథ్యంలో ఇద్దరూ తొలివన్డేకు రావడంలేదని కమిన్స్ చెప్పాడు. వన్డే ప్రపంచకప్‌కుముందు మూడు వన్డేల సిరీస్ రెండుజట్లకు సన్నాహకంగా ఉపకరిస్తోంది. ఈసిరీస్‌లోభాగంగా తొలిమ్యాచ్ మొహాలి వేదికగా శుక్రవారం జరుగుతుంది. ఈ ఏడాదిజులైలో ఇంగ్లండ్‌తోజరిగిన యాషెస్ సిరీస్ సందర్భంగా మిచెల్ స్టార్క్ భుజానికి గాయం అయింది. 23 వికెట్లతో ప్లేయర్ ఆఫ్‌ది సిరీస్ అవార్డు అందుకున్న ఆతను భుజగాయంతో జట్టుకు దూరం అయ్యాడు. దక్షిణాఫ్రికా పర్యటనకు కూడా దూరంగానే ఉన్నాడు. ప్రపంచకప్ నేపథ్యంలో భారత్‌తో సిరీస్‌కు ఆతడిని ఎంపికచేయగా తొలి మ్యాచ్ ఆడటంలేదని ప్యాట్‌కమిన్స్ స్పష్టంచేసాడు. తొలతి వన్డేనేపథ్యంలో మాట్లాడిన కమిన్స్ ముందస్తు చర్యల్లోభాగంగానే స్టార్క్, మ్యాక్స్‌వెల్‌లను ఆడించడంలేదన్నాడు. తర్వాత మ్యాచ్‌ల్లో మాత్రమే ఆడించాలనుకుంటున్నట్లు చెప్పాడు. మ్యాచ్‌వెల్‌ది కూడా ఇదేపరిస్థితి అన్నాడు. ఇక స్టార్క్ నెట్‌లో కూడా బౌలింగ్‌చేస్తున్నాడని తెలిపాడు. భారత్ వేదికగాజరిగిన వన్డేసిరీస్‌లో స్టార్క్ అత్యంత ఎక్కువ వికెట్లుతీసిన కీపర్‌గా నిలిచాడు.

## డచ్‌జట్టు నెట్‌బౌలర్‌గా స్విగ్గీ డెలివరీబాయ్




**బెంగళూరు:** క్రికెటర్‌గా సత్తా చాటుకోవాలన్న కల సాకారంచేసుకునేందుకు స్విగ్గీడలో ఫుడ్ డెలివరీ ఏజెంట్‌గా పనిచేస్తున్న యువకుడి కల సాకారమైంది. 29 ఏళ్ల లోకేష్‌కుమార్ భారత గడ్డపై వరల్డ్‌కప్ ఆడనున్న నెదర్లాండ్స్ జట్టుకునెట్‌బౌలర్‌గా ఎంపికయ్యాడు. బెంగళూరు శివార్లలోని ఆలూరులో ప్రపంచకప్‌కోసం సన్నద్ధం అవుతున్న డచ్ జట్టుకు లోకేశ్ తనవంతు సాయం చేస్తున్నాడు. ప్రపంచకప్‌కోసం ప్రాక్టీస్ చేసేందుకు తమకు నెట్‌బౌలర్లు కావాలని డచ్‌జట్టుప్రకటన ఇచ్చింద.ఇ గంటకు 120 కిలోమీటర్లకుపైగా వేగంతో బంతులేసే పేసర్లు, మిస్టరీ స్పిన్నర్లు కావాలని నెదర్లాండ్స్ బోర్డు ఇచ్చినన రపకటనకుమంచి స్పందన వచ్చింది. భారత్‌నుంచి పదివేలమంది తమ బౌలింగ్ వీడియోలను డచ్‌టీమ్‌కోరినట్లుగా దరఖాస్తులతోపాటు పంపించారు. నెదర్లాండ్స్ మేనేజ్‌మెంట్ వాటన్నింటినీపరిశీలించి నలుగురిని నెట్‌బౌలర్లుగా ఎంపికచేసింది.చ వారిలో హేమంత్‌కుమార్, రాజమణిప్రసాద్ లెఫ్ట్ ఆర్మ్ పేసర్లు కాగా హర్షశర్మ లెఫ్ట్ ఆర్మ్‌ఆర్థోడాక్స్ బౌలర్. చెన్నైకి చెందిన లోకేష్ కుమార్ మిస్టరీ స్పిన్నర్. ఎనిమిదేళ్లక్రితం పేసర్‌గా కెరీర్‌ప్రారంభించిన లోకేష్ అనంతరం మిస్టరీ స్పిన్నర్‌గా మారాడు. ఐపిఎల్‌లో ఆడాలనే పట్టుదలతో తమిళనాడు క్రికెట్ అసోసియేషన్ తరపున నాలుగేళ్లుగా ఐదో డివిజన్‌కు ఆడుతున్నాడు. ఫోర్త్ డివిజన్‌లో ఆడేందుకు ఇటీవలే రిజిస్టరుచేసుకున్నాడు. నెదర్లాండ్స్ బోర్డు తనను నెట్‌బౌలర్‌గా ఎంపికచేయడంపై లోకేష్ సంతోషం వ్యక్తంచేసాడు. తన ప్రతిభకు గుర్తింపు లభించిందని, డచ్‌జట్టులోచేరిన తనను నెదర్లాండ్స్ సభ్యులు సాదరంగా ఆహ్వానించారన్నాడు. నెట్స్‌లో బౌలింగ్ సెషన్ ప్రారంభానికి ముందు ఇండక్షన్ సెషన్ జరిగిందన్నాఆడు. ఇది నీజట్టు స్వేచ్ఛగా ఉండమని డచ్‌క్రికెటర్లు తనకు సూచించారన్నారు.

## ఆసియా క్రీడల్లో సెమీస్‌కు చేరిన మహిళా క్రికెట్ జట్టు



**హ్యాంగ్జౌ:** ఆసియాగేమ్స్‌లోభారత మహిళా క్రికెట్‌జట్టు సెమిఫైనల్‌కు చేరింది. మలేసియాలో గురువారం జరగాల్సిన క్వార్టర్‌ఫైనల్‌మ్యాచ్ వర్షం కారణంగా రద్దవడంతో ఇరుజట్లకు చెరోపాయింట్ లభించింది. మలేసియాకంటే భారత జట్టు ర్యాంక్‌మెరుగ్గా ఉండటంతో సెమీఫైనల్ బెర్త్ దక్కింది. ఆదివారం పాకిస్థాన్ జట్టుతో భారత్ సెమీఫైనల్‌వన్ ఆడే ఛాన్స్ ఉంది. ఇండోనేసియా వమిళలతోజరిగే మ్యాచ్‌లో పాకిస్థాన్ మహిళల టీమ్ విజయం సాధిస్తే సెమిఫైనల్‌చేరుతుంది. ఓడితేమాత్రం ఇండోనేసియా సెమీఫైనల్‌కు వస్తుంది. వర్షం కారణంగా భారత్‌మలేసియా జట్లమ్యాచ్‌ను 15 ఓవర్లకు కుదించారు. మ్యాచ్‌లో టాస్‌గెలతిచినమలేసియా టీమ్ ఫీల్డింగ్ ఎంచుకోగా భారత్‌ముందుగా బ్యాటింగ్‌చేసింది. షెఫాలీవర్మ 39 బంతుల్లో నాలుగుఫోర్లు ఐదు సిక్స్‌లతో 67 పరుగులుచేసింది. అర్థసెంచరీతో సత్తా చాటడంతో భారత్ నిర్ణీత 15 ఓవర్లలో రెండు వికెట్లకు 173 పరుగులుచేసింది. షెఫాలీకి తోడుగా జెమీమా రోడ్రిగ్స్ 29 బంతుల్లో ఆరుఫోర్లతో 47 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచింద.ఇ రిచాఘోష్ ఏడు బంతుల్లో మూడుఫోర్లు సిక్స్‌తో 21 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచింది. స్మృతి మంధాన 16 బంతుల్లో ఐదు ఫోర్లతో 27 పరుగులుచేసి పర్వాలేదనిపించింది. మలేసియా బౌలర్లలో మహిరా ఇజ్జాతీ, ఇస్మాయిల్‌మాస్ ఎలీసా తలో వికెట్‌తీసారు. అనంతరం బ్యాటింగ్‌చేపట్టిన మలేసియా జట్టుకు వర్షం అడ్డంకిగా మారింది. ఎంతకు తగ్గకపోవడంతో అంపైర్లు ఆటను రద్దుచేసి చెరొకపాయింట్‌కేటాయించారు.

## ఆర్సీబీ మహిళా జట్టుకోచ్‌గా ల్యూక్ విలియమ్స్



**బెంగళూరు:** రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వుమన్స్‌ప్రీమియర్ లీగ్ 2024 సీజన్‌కుముందు తమ మహిళాజట్టుకోచ్‌గా ఆసీస్ మాజీ ఫస్ట్‌క్లాస్‌క్రికెటర్ ల్యూక్ విలియమ్స్‌ను నియమించుకుంది. అంతర్జాతీయ క్రికెట్ అనుభవం లేకపోయినాల్యూక్ విలియమ్స్‌కు కోఎచ్‌గా మంచి రికార్డుఉంది. ప్రపంచ వ్యాప్తంగా అనేక ఫ్రాంచైజీలకు కోచ్‌గా సేవలందించాడు. ఆసీస్ వేదికగా జరిగే మహిలల బిగ్‌బాష్ లీగ్ అడిలైడ్‌స్ట్రైకర్స్‌కు నాలుగుసీజన్లపాటు విలియమ్స్ కోచ్‌గా వ్యవహరించాడు. ఇంగ్లండ్ వేదికగాజరిగే ది హండ్రెడ్ లీగ్‌లోనూ సదరన్‌బ్రేవ్ జట్టుకు అసిస్టెంట్‌కోచ్‌గాపనిచేసాడు. ఆసీస్ జాతీయ మహిళల క్రికెట్‌లీగ్‌లో సౌత్ ఆస్ట్రేలియాన్ స్కార్పియన్స్ జట్టుకోచ్‌గాపనిచేసాడు.డబ్ల్యుపిఎల్ అరంగేట్రసీజన్‌లో స్మృతి మంధాన సారథ్యంలోని ఆర్సీబీ దారుణంగా విఫలం అయింది. 8 మ్యాచ్‌ల్లో రెండు మాత్రమే గెలిచింది. చెత్తప్రదర్శనవల్ల తొలిసీజన్‌లో టీమ్ హెడ్‌కోచ్‌గా ఉన్న బెన్ సాయర్‌పై ఆర్సీబీ వేటువేసింది. ఆతనిస్థానాన్ని ల్యూక్ విలియమ్స్‌తో భర్తీచేసింది. తొలి టైటిల్‌ను ముంబయి ఇండియన్స్ మహిళా టీమ్ గెలిచింది. హర్మన్‌ప్రీత్ కెప్టెన్సీలోనిముంబయి ఇండియన్స్ టీమ్ అసాధారణప్రదర్శనతో ట్రోఫీనిముద్దాడింది. తొలిసీజన్‌పరాజయం నేపథ్యంలో టీమ్‌ప్రక్షాళనకు దిగిన ఆర్సీబీ ముందుగా హెడ్‌కోచ్‌పైవేటువేసింది.

## ఇఎంఎస్ లిస్టింగ్ భేష్

**ముంబై, సెప్టెంబరు 21:** ఇఎంఎస్ లిమిటెడ్ గురువారం మార్కెట్లోకి అడుగుపెట్టింది. దాదాపు 33శాతం ప్రీమియం ధరకు దూకుడు లిస్టింగ్ నమోదైంది. ఇన్వెస్టరులన తొలిరోజు మంచి సంపదను పొందారు. ఎన్ఎస్ఇలో కంపెనీ షేర్లు రూ.282.05 ధరకు లిస్ట్ అయ్యాయి. కంపెనీ ఐపిఒలో షేర్లను రూ.211 రేటుకు కేటాయించింది. 33.7శాతం ప్రీమియంధరకు లిస్టింగ్ కావడంతో ఇన్వెస్టర్లు ఒక్కో షేరుపై రూ.71.05 భారీ లాభాన్ని పొందారు. కంపెనీ నీటి సరఫరా, వ్యర్థ జలాల సేకరణ, శుద్ధి వ్యాపారంలో నిమగ్నమై ఉంది. ఇఎంఎస్ ఐపిఒ సెప్టెంబరు 8-12 వరకు సబ్‌స్క్రిప్షన్ కోసం తెరిచి ఉంది. ఇన్వెస్టర్ల నుంచి విశేష స్పందన రావడంతో ఐపిఒ 76.21 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. ఇఎంఎస్ లిమిటెడ్ ఐపిఒ రిటైల్ కోటా 30.55 సార్లు, క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ కొనుగోలుదారుల కోటా 149.98 రెట్లు, నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల కోటా 84.39 రెట్లు సబ్‌స్క్రిప్షన్‌ను పొందింది. ఇఎంఎస్ లిమిటెడ్ పబ్లిక్ ఇష్యూ మొత్తం పరిమాణం రూ.321.24 కోట్లుగా ఉంది. రిటైల్ ఇన్వెస్టర్లు ఇఎంఎస్ లిమిటెడ్ ఐపిఒలో కనీసం ఒకలాట్, గరిష్టంగా 13 లాట్‌ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ఒక్కో లాట్‌లో కంపెనీ 70 షేర్లను విక్రయించింది. అంటే ఎవరైనా కంపెనీ ఐపిఒలో పాల్గొనాలంటే కనీసం రూ.14,770 ఇన్వెస్ట్ చేయాల్సి ఉంది. 33.43శాతం లాభం లెక్కన చూస్తే ఈ పెట్టుబడి రూ.19,708కి చేరింది. దీంతో ఒక్కో లాట్‌పై తొలి ట్రేడింగ్‌లోనే రూ.4,938 లాభాన్ని ఆర్జించారు. ఈ ఐపిఒ ద్వారా సమీకరించిన నిధులను నిర్వహణ మూలధనం సహా సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగించనున్నట్లు ఇఎంఎస్ లిమిటెడ్ వెల్లడించింది. మురుగు, నీటి శుద్ధి ప్లాంట్‌ల నెట్‌వర్క్‌ను నిర్మించడం సహా ఇతర సంబంధిత ప్రాజెక్టులను ఈ కంపెనీ చేపడుతుంటుంది. ఉత్తరప్రదేశ్, బీహార్, ఉత్తరాఖండ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో ఈ కంపెనీ ప్రాజెక్టులుచేపట్టింది. గత 13యేళ్లలో ఈ కంపెనీ 67 ప్రాజెక్టులను పూర్తిచేసింది. ప్రస్తుతం 18 ప్రాజెక్టులు నిర్మాణ దశలో ఉన్నాయి. వీటి విలువ రూ.1,775 కోట్లు, మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఆస్తుల విలువ రూ.638 కోట్లు, ఆదాయం రూ.543 కోట్లు, పన్నుల తర్వాత లాభం రూ.108 కోట్లుగా నమోదైంది.

## సెన్సెక్స్, నిఫ్టీలకు కెనడా ఎఫెక్ట్

**ముంబై, సెప్టెంబరు 21:** వరుసగా దేశీయ స్టాక్ మార్కెట్లు మూడో సెషన్ అయిన గురువారం కూడా భారీ నష్టాలను చవిచూశాయి. ఈ క్రమంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ మార్కెట్ విలువ రూ.68వేల కోట్లు కరిగి పోయింది. మార్కెట్లు ముగిసే సమయంలో బెంచ్ మార్క్ సూచి సెన్సెక్స్ 571 పాయింట్లు క్షీణించి 66,230 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ కూడా 159 పాయింట్లు నష్టపోయి 19,742.35 పాయింట్ల వద్ద నిలిచింది. ఇదే క్రమంలో అత్యధికంగా నిఫ్టీ బ్యాంకు సూచి 761 పాయింట్లు, నిఫ్టీ మిడ్ క్యాప్ సూచి 359 పాయింట్లను కోల్పోయాయి. ప్రసుతం రేట్లు పెంచనప్పటికీ, యేడాది చివరి నాటికి పెంపులు ఉంటాయని ఫెడ్ పంపిన సంకేతాలు ప్రపంచవ్యాప్తంగా మార్కెట్లను అతలాకుతలం చేశాయి.



ఆ ప్రభావం దేశీయ మార్కెట్లలోనూ కనిపించింది. ఎన్ఎస్ఇలో అదానీ పోర్ట్స్, టెక్ మహీంద్రా, డాక్టర్ రెడ్డీస్, ఏసియన్ పెయింట్స్, ఎయిర్‌టెల్, బిపిసిఎల్, ఇన్ఫోసిస్, బ్రిటానియా, యుపిఎల్, అదానీ ఎంటర్ ప్రైజెస్, ఎల్అండ్‌టి, అపోలో హాస్పిటల్స్, హిండాల్కో, టైటాన్ కంపెనీ, టాటా కన్జూమర్ కంపెనీల షేర్లు లాభాల్లో ముగిసాయి. ఆటో, బ్యాంకింగ్, ఫార్మా రంగాల సూచీలు 1-2శాతం మేర నష్టాలను నమోదు చేశాయి. ఈ క్రమంలో మహీంద్రా అండ్ మహీంద్రా, ఐసిఐసిఐ బ్యాంకు, సిప్లా, ఎస్‌బిఐ, ఇండస్ ఇండ్ బ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్స్, హీరో మోటో కార్ప్స్, కోటాక్ మహీంద్రా, బజాజ్ ఆటో, గ్రాసిమ్ ఇండియా, బజాజ్ ఫిన్ సర్వ్, టాటా మోటార్స్, కోల్ ఇండియా, ఎల్‌టిఐఎం, యాక్సిస్ బ్యాంకు, పవర్ గ్రిడ్‌కార్పొరేషన్, జెఎస్‌డబ్ల్యు స్టీల్, ఐటిసి, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఎన్‌టిపిసి వంటి కంపెనీల షేర్లు నష్టాలను చవిచూశాయి. కెనడాలో భారత్ వీసా సర్వీసులను నిలిపివేసింది. దీంతో కెనడాలో ఈ సేవలను అందిస్తున్న బిఎల్ఎస్ ఇంటర్నేషనల్ తాత్కాలికంగా తమ సేవలను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ఫలితంగా కంపెనీ షేర్లు గురువారం 2.43 శాతం క్షీణించి రూ.263.40 వద్ద నిలిచింది. ఎల్‌టిఐమైండ్‌ట్రీకి చెందిన అమెరికా అనుబంధ సంస్థ క్యాలాజిక్ టెక్ తమ కార్యకలాపాలను నిలిపివేసింది. దీంతో కంపెనీ షేరు 1.43 శాతం క్షీణించి రూ.5,395 వద్ద నిలిచింది. భవిష్యత్‌లో బలమైన వృద్ధి అంచనాల నేపథ్యంలో కెఎస్‌బి లిమిటెడ్ షేరు 13.45 శాతం పెరిగి రూ.3,120 వద్ద నిలిచింది.

## గూగుల్‌పై కోర్టుకెక్కిన మహిళ..

**వాషింగ్టన్, సెప్టెంబరు 21:** టెక్ దిగ్గజం గూగుల్‌కు ఈ యేడాది అంతగా బాగున్నట్లు లేదు. ఎన్నో రకాల కేసులతో ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఇప్పటి వరకు ప్రభుత్వాలు, ప్రత్యర్థి కంపెనీలు గూగుల్‌పై దావాలు వేశాయి. కాగా ఇప్పుడు ఓ వ్యక్తి మరణానికి ఆ సంస్థే కారణమంటూ మృతుడి కుటుంబం కోర్టు మెట్లెక్కింది. భారతీయులతో పాటు ప్రపంచవ్యాప్తంగా నావిగేషన్ సేవల కోసం గూగుల్ మ్యాప్స్ వినియోగిస్తూ ఉంటాం. ఒక్కోసారి గూగుల్ చూపించే దారులు చూసి పిచ్చెక్కుతుంది. అయితే అమెరికాలోని నార్త్ కరోలినాకు చెందిన ఓ వ్యక్తి, గూగుల్ మ్యాప్స్ ఫాలో అవుతూ కారు నడిపాడు. అదికాస్తా కూడిపోయిన వంతెనపైకి తీసుకెళ్లడంతో ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన ఆధారంగా మృతుడి కుటుంబం గూగుల్‌పై వేక్ కౌంటీ సుపీరియర్ కోర్టులో దావా వేసింది. సాంకేతిక దిగ్గజం నిర్లక్ష్యం కారణంగానే ఈ మరణం సంభవించిందని వాదిస్తోంది. వంతెన కూడిపోవడం గురించి గూగుల్‌కు సమాచారం అందినా, తన నావిగేషన్ సిస్టమ్‌ను అప్‌డేట్ చేయడంలో విఫలమైందని ఆరోపించింది. తొమ్మిదేళ్ల క్రితం కుప్పకూలి, మరమ్మతుకు నోచుకోని వంతెనను దాటమని గూగుల్ మ్యాప్స్‌సూచించడంపై మృతుడి భార్య ఆవేదన వ్యక్తం చేసింది. ఈ రూట్‌కు సవరణ చేయాల్సిందిగా 2020లో మరో యూజర్ ఇ-మెయిల్ సైతం పంపించినట్లు దావాలో పేర్కొంది. దానిని స్వీకరించి, సమీక్షిస్తున్నట్లు గూగుల్ రిప్లై కూడా ఇచ్చినట్లు వెల్లడించింది. ప్రస్తుతం ఈ వ్యాజ్యాన్ని రివ్యూ చేస్తున్నట్లు గూగుల్ ప్రతినిధి తెలిపారు.

## ఇన్ఫోసిస్‌లో కొత్త వింగ్ టెక్ ఆర్మీ..

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:** ఇప్పటి వరకు లేఆఫ్స్‌తో ఉద్యోగులను హడలెత్తించిన టెక్ కంపెనీలు, ఇప్పుడు సిబ్బంది స్కిల్ అప్‌గ్రేడేషన్‌పై దృష్టిసారించాయి. దేశీయ ఐటి దిగ్గజం ఇన్ఫోసిస్ తన ఉద్యోగులకు గుడ్ న్యూస్ అందించింది. లేటెస్ట్ టెక్నాలజీపై ట్రైనింగ్ ఇచ్చేందుకు రెడీ అయింది. ప్రస్తుతం ఎక్కడ చూసినా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రాజ్యమేలుతోంది. వివిధ కంపెనీలు ఏఐ వైపు అడుగులేస్తున్న తరుణంలో, ఇన్ఫోసిస్ కీలక నిర్ణయం తీసుకుంది. తన 50వేల మంది సిబ్బందికి ఏఐ సాంకేతికతపై శిక్షణతో పాటు సర్టిఫికేషన్ ఇవ్వనుంది. ఇందుకోసం ఎన్‌విఐడిఐఎతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. 'ప్రపంచవ్యాప్తంగా ఉన్న మా క్లయింట్ల అవసరాలకు తగిన విధంగా ఇన్ఫోసిస్ రూపాంతరం చెందుతోంది.



సంక్లిష్టమైన ఏఐ యూజ్ కేసెస్ ద్వారా వారి వ్యాపార విలువను పెంచేందుకు ఉత్పాదక ఏఐ నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలని భావిస్తున్నాం' అని ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకులు నందన్ నీలేకని తెలిపారు. ఇందుకోసం ఎన్‌విఐడిఐఎ ఉత్పాదక ఏఐపై ఉద్యోగులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఎన్‌విఐడిఐఎకు చెందిన ఏఐ సాంకేతికతతో మా టెక్నాలజీని కలపడం ద్వారా 50వేల మంది ఎండ్ టు ఎండ్ ఇండస్ట్రీ లీడింగ్ ఏఐ ఆర్మీని రూపొందించాలని భావిస్తున్నట్లు ఇన్ఫోసిస్ ఛైర్మన్ చెప్పారు. ఇది కాస్తా భవిష్యత్తులో ఇన్ఫోసిస్ లాభాలను పెంచడంతో పాటు తమ ఎంటర్‌ప్రైజెస్ వేగమైన అభివృద్ధికి తోడ్పడుతుందని ఎన్‌విఐడిఐఎ వ్యవస్థాపకులు జెన్సన్ హౌవాంగ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## అమెరికాతో ఇండియా భారీ ఆటోమోటివ్ డీల్..

**వాషింగ్టన్, సెప్టెంబరు 21:** సంప్రదాయ పెట్రోల్, డీజిల్ వాహనాల వినియోగం నుంచి ఎలక్ట్రిక్, హైడ్రోజన్ ఆధారిత వెహికల్స్‌వైపుభారత్ శరవేగంగా దూసుకెళ్తోంది. ఇందులో భాగంగా అగ్ర రాజ్యం అమెరికాలో ఓ భారీ ఒప్పందం చేసుకుంది. ఇండియన్ ఆటోమోటివ్ ఇండస్ట్రీలో ఇదో పెద్ద ముందడుగుగా నిపుణులు భావిస్తున్నారు. మేడ్ ఇన్ ఇండియా ఎలక్ట్రిక్ బస్సులు, భారతీయ రోడ్లపై త్వరలోనే విరివిగా చక్కర్లు కొట్టనున్నాయి.



ఆటోమోటివ్ పరిశ్రమకు ఊతమివ్వడంలో భాగంగా తమతో కలిసి 10వేల ఇ-బస్సులను తయారు చేయనున్నట్లు యుఎస్ ఎంబసీ ఓ ప్రకటనలో తెలిపింది. తద్వారా ప్రజా రవాణా వ్యవస్థ మెరుగుపడడంతో పాటు కర్బన ఉద్గారాలు, పలురకాల కాలుష్యాలకూ చెక్‌పెట్టవచ్చని పేర్కొంది. గత నెలలో ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన మంత్రి వర్గ సమావేశంలో ఈ ఎలక్ట్రిక్ బస్సుల గురించి చర్చ జరిగింది. 'పిఎం-ఇబస్' పేరిట పబ్లిక్ పార్టనర్‌షిప్ (పిపిపి) విధానంలో 10వేలఇ-బస్సులను సిటీల్లో తిప్పేందుకు నిర్ణయించారు. ఈ పథకం వ్యయం 57,613 కోట్లు కాగా, అందులో 20వేల కోట్లను కేంద్రం అందించనుంది. 10యేళ్ల పాటు ఈ సర్వీసులకు మద్దతు ఇవ్వడానికి కూడా మోడీ సర్కారు అంగీకరించింది. 3లక్షలు అంతకంటే ఎక్కువజనాభా ఉన్న నగరాలు, కేంద్రపాలిత ప్రాంతాలతో పాటు ఈశాన్య, కొండ ప్రాంత రాష్ట్రాల్లోని రాజధాని నగరాలను ఈ పథకం కవర్ చేస్తుంది. ఇందులో వ్యవస్థీకృత బస్సు సేవలులేని నగరాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ఇక దీని ద్వారా సుమారు 55వేల మందికి ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు లభిస్తాయని అంచనా.

## ఎయిరిండియా సెక్యూరిటీ చీఫ్‌పై వేటు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:** ప్రయాణికుల భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తేలేదని తేల్చి చెబుతూ, ఎయిరిండియాకు డిజిసిఎ కఠిన సందేశం పంపింది. ఈ విషయంలో కొన్ని లోపాలను గుర్తించి ఎయిరిండియా భద్రతా విభాగాధిపతిపై నెలరోజుల పాటు సస్పెన్షన్ వేటు వేసింది. జులై 25-26 మధ్య ఎయిరిండియాలో తనిఖీలు నిర్వహించినట్లు డిజిసిఎ తెలిపింది. అంతర్గత ఆడిట్, ప్రమాద నివారణ, తగినంత మంది సాంకేతిక నిపుణులు వంటి అంశాల్లో ఎయిరిండియా ఏ మేరకు నిబంధనలు పాటిస్తుందో పరిశీలించినట్లు పేర్కొంది. ప్రమాదాల నివారణ విషయంలో కొన్ని లోపాలను గుర్తించింది. అలాగే సాంకేతిక నిపుణుల సంఖ్య కూడా నిబంధనలకు అనుగుణంగా లేదని వెల్లడించింది. మరోవైపు అంతర్గతంగా కంపెనీ చేపట్టాల్సిన కొన్ని తనిఖీల్లో కూడా బాధ్యతారాహిత్యంగా వ్యవహరించినట్లు గమనించింది. దీనిపై కంపెనీకి షోకాజ్ నోటీసులు జారీచేసినట్లు తెలిపింది. నోటీసులపై ఎయిరిండియాలోని ఆయా విభాగాధిపతులు స్పందించి నట్లు డిజిసిఎ వెల్లడించింది. వాటిని సమీక్షించిన తర్వాత ఎయిరిండియా సేఫ్టీ చీఫ్‌పై నెలరోజుల పాటు సస్పెన్షన్ వేటు వేసినట్లు పేర్కొంది.



ప్రయాణికుల భద్రతకు డిజిసిఎ అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పౌరవిమానయాన శాఖ మంత్రి జ్యోతిరాధిత్య సింధియా గత యేడాది ఈ సందర్భంలో తెలిపారు. ఈ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.

# వాణిజ్యం


## కియా సెల్టోస్, కారెన్స్ ధరల పెంపు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:** ప్రముఖ వాహన తయారీ సంస్థ కియా ఇండియా కొన్ని కార్ల మోడళ్ల ధరలను పెంచనుంది. కొత్త ధరలు అక్టోబరు 1 నుంచి అమల్లోకి రానున్నాయి. సెల్టోస్, కారెన్స్ ధరలను రెండుశాతం మేర పెంచుతున్నట్లు కంపెనీ ఓ ప్రకటనలో పేర్కొంది. ఎంట్రీ లెవెల్ మోడల్ అయిన సోనెట్ ధరను మాత్రం సవరించలేదు. కియా ఇండియా చివరిసారి ఈ యేడాది ఏప్రిల్‌లో ధరలను పెంచింది. కొత్త కర్బన ఉద్గారాలకు అనుగుణంగా కార్లను అప్‌గ్రేడ్ చేసిన నేపథ్యంలో అప్పుడు ధరలను సవరించింది. ముడి సరుకుల ధరలు పెరగడంతో పాటు కొత్త సెల్టోస్‌లో అదనపు



ఫీచర్ల కారణంగానే తాజాగా ధరలను పెంచాల్సి వస్తోందని కియా ఇండియా సేల్స్, మార్కెటింగ్ విభాగాధిపతి హర్దీప్ ఎస్ బ్రార్ తెలిపారు.

## భారీగా పెరిగిన కందిపప్పు ధరలు..



**ముంబై, సెప్టెంబరు 21:** పెరుగుతున్న నిత్యావసరాల ధరలు సామాన్య ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నాయి. మొన్నటి వరకు టమాట ధరలు పెరిగి చుక్కలు చూపించగా, తాజాగా కంది పప్పు ధరలు అమాంతం ఆకాశానికి పెరిగాయి. కేజీ కందిపప్పు 150 రూపాయలుగా ఉండగా, ఇప్పుడు ఏకంగా రూ.50 పెరిగి 200 రూపాయలకు చేరింది. దీంతో సామాన్య, పేద ప్రజలకు కందిపప్పు అందని ద్రాక్షలా మారిపోయింది. ఇప్పటికే కరెంట్ ఛార్జీలు, పెట్రోల్, నిత్యావసర సరుకుల ధరలు పెరుగుదలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు కందిపప్పు ధర పెరిగి షాక్ ఇచ్చిందనే చెప్పుకోవాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పెరుగుదలను ఎలా నియంత్రిస్తాయో వేచిచూడాలి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat No.22, G Block, Industrial park Auto Nagar, Gajuwaka, Visakhapatnam-530 012, Phones : 2706784, 2706785, 2706786, 2706787 2706622, Fax:2706522. RNI No. APTEL/2004/13724 Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act.